ప్రకటనల కోసం సంప్రదించండి
98483 28698

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
Estd : 2002
జనంసాక్షి
www.janamsakshi.org
బుధవారం 11.12.2024 | సంపుటి : 11 సంచిక : 148 | పేజీలు : 12 వెల: రూ. 4/-
RNI NO.TELTEL / 2013 /50370

సామాన్యుని స్వరం
జనంసాక్షి tv
JANAMSAKSHI
JANAMSAKSHI TV


Simultaneously Published from Hyderabad & Karimnagar
ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్

# మళ్లీ ఢిల్లీకి రేవంత్

## ఏడాది ప్రగతినివేదిక అధిష్టానానికి..

- పలువురు కేంద్ర మంత్రులను కలిసే అవకాశం
- రాష్ట్రానికి రావాల్సిన నిధుల గురించి చర్చించనున్న సీఎం
- గ్రాంట్ల విడుదల చేయాలనీ కోరనున్న ముఖ్యమంత్రి



**హైదరాబాద్(జనంసాక్షి):** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మరోసారి ఢిల్లీ పర్యటనకు వెళ్తున్నారు. ఈసారి ఒంటరిగా కాకుండా.. కుటుంబ సమేతంగా హస్తినకు వెళ్తున్నారు రేవంత్ రెడ్డి. మొదట ఢిల్లీకి వెళ్లి.. అటు నుంచి రాజస్థాన్‌లోని జైపూర్‌కు వెళ్లనున్నారు. ఈ నెల 11, 12, 13 తేదీల్లో సీఎం రేవంత్ రెడ్డి.. అక్కడే ఉండనున్నట్టు అధికారిక వర్గాలు తెలిపారు. కాగా.. మంగళవారం సాయంత్రమే శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి ఢిల్లీకి పయనం కానున్నారు. అక్కడి నుంచి జైపూర్‌కు వెళ్లనున్నారు. జైపూర్‌లో తమ బంధువుల వివాహ వేడుక ఉండగా.. దానికి రేవంత్ రెడ్డి కుటుంబ సమేతంగా హాజరుకానున్నారు. జైపూర్‌లో వివాహ కార్యక్రమానంతరం.. రేవంత్ రెడ్డి మళ్లీ ఢిల్లీకి చేరుకోనున్నట్టు తెలుస్తోంది. ఓవైపు.. బంధువుల పెళ్లికి హాజరవటమే కాకుండా.. మరోవైపు రాజకీయ వ్యవహారాల్లో కూడా రేవంత్ రెడ్డి పాల్గొననున్నట్టు తెలుస్తోంది. ప్రస్తుతం పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో.. పలువురు కేంద్ర మంత్రులను కలిసేందుకు ఇప్పటికే రేవంత్ రెడ్డి అపాయింట్మెంట్లు కూడా తీసుకున్నట్టు సమాచారం. వివిధ పథకాల కింద రాష్ట్రానికి రావాల్సిన నిధులు, ఆయా శాఖల నుంచి గ్రాంట్లను విడుదల చేయాలని కేంద్ర మంత్రులను కోరే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. మరోవైపు.. ఈ మూడు రోజుల పర్యటనలో భాగంగానే.. సీఎం రేవంత్ రెడ్డి ఏఐసీసీ నేతలతో కూడా భేటీ అయ్యే అవకాశం ఉందని పార్టీ వర్గాలు చెప్తున్నాయి. పీసీసీ కార్యవర్గం ఏర్పాటుపై చర్చించే అవకాశం ఉండటంతో.. టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జ్ దీపా దాస్‌మున్షీ కూడా ఢిల్లీలో అందుబాటులో ఉండన్నట్టు సమాచారం. వీటితో పాటు.. రేవంత్ రెడ్డి ఎప్పుడు ఢిల్లీకి వెళ్లినా వినిపించే.. ఇప్పుడో అప్పుడో అంటూ ఊరించే.. మంత్రివర్గ విస్తరణ అంశం కూడా అధిష్ఠానం దగ్గర ప్రస్తావనకు వచ్చే అవకాశం ఉండొచ్చన్న చర్చ కూడా జరుగుతోంది. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకున్న నేపథ్యంలో.. ఈ నెలాఖరులోగా మంత్రివర్గ విస్తరణపై ఈసారైనా ఓ నిర్ణయం వెలువడుతుందని పార్టీ వర్గాలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నాయి. అటు ఫ్యామిలీ టూర్.. ఇటు పొలిటికల్ టూర్ రెండూ కలిపి మూడు రోజుల పాటు రేవంత్ రెడ్డి బిజీబిజీగా గడపనున్న నేపథ్యంలో ఈ పర్యటనకు సర్వత్రా ప్రాధాన్యత సంతరించుకుంది.



సామాజిక మాధ్యమాల్లో తప్పుడు సమాచారం వ్యాప్తితో

# కొత్తముప్పు

**డిజిటల్ యుగంలో సవాళ్లు ఉన్నాయి: రాష్ట్రపతి ముర్ము**

**న్యూఢిల్లీ (జనంసాక్షి):** ప్రస్తుత డిజిటల్ యుగంలో సవాళ్లు పొంచిఉన్నాయని భారత రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము అన్నారు. సామాజిక మాధ్యమాల్లో తప్పుడు సమాచారం విస్తృతంగా వ్యాప్తి చెందుతోందని ఆందోళన వ్యక్తంచేశారు. సైబర్ నేరాలు, డీప్ ఫేక్, ప్రజల గోప్యతకు భంగం వంటి విషయాలు మానవులకు కొత్త ముప్పుగా పరిణమిస్తు న్నాయన్నారు. వీటిని నివారించాలంటే ప్రజల హక్కులను, గౌరవాన్ని

మిగతా 2లో..

విద్యాసంస్థల్లో ఉపాధ్యాయుల ఫోటోలు

# ప్రదర్శించాలి

**రాష్ట్ర సర్కార్ కీలక ప్రకటన**

**హైదరాబాద్(జనంసాక్షి):** రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలలు, కేజీబీవీలు, మోడల్, తెలంగాణ గురుకుల విద్యాసంస్థలకు రాష్ట్ర సర్కార్ కీలక ప్రకటన జారీ చేసింది. ఆయా పాఠశాలల్లో

మిగతా 2లో..

# త్వరలో చేనేత రుణమాఫీ

**మంత్రి తుమ్మల కీలక ప్రకటన**



**హైదరాబాద్(జనంసాక్షి):** తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తోందని వ్యవసాయ, చేనేత, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఇప్పటికే రూ.2 లక్షల రైతు రుణమాఫీ అమలు చేసినట్లు చెప్పారు. మొత్తం 4 విడతల్లో దాదాపు 25 లక్షల రైతుల అకౌంట్లలో రూ.22 వేల కోట్ల నగదు జమ చేసినట్లు చెప్పారు. తాజాగా... తెలంగాణలోని నేతన్నలకు సైతం మంత్రి శుభవార్త చెప్పారు. రాష్ట్రంలో చేనేత రంగం సమగ్రాభివృద్ధికి రూ.238 కోట్లతో చేనేత అభయహస్తం పథకాన్ని చేపడుతున్నట్లు చెప్పారు. అన్నదాతల మాదిరిగానే చేనేత కార్మికులకూ రుణమాఫీకి ప్రభుత్వానికి ప్రతిపాదనలు సమర్పించామన్నారు. ఆర్థిక శాఖ నుంచి ఆమోదం రాగానే చేనేత రుణమాఫీ అమలుచేస్తామన్నారు. ' చేనేత కార్మికులకు నిరంతర ఉపాధి కల్పనకు మా ప్రభుత్వం కట్టుబడి ఉంది. అన్ని ప్రభుత్వశాఖలు తమ అవసరాల కోసం చేనేత వస్త్రాలను టెస్కో ద్వారానే కొనుగోలు చేయాలి. ప్రైవేటుసంస్థల వద్ద కొనుగోలు చేస్తే కఠినచర్యలు

మిగతా 2లో..

# ప్రజావాణిని ఆపేదిలేదు

- ఎన్ని ఇబ్బందులొచ్చినా కార్యక్రమాన్ని కొనసాగిస్తాం : డిప్యూటీ సీఎం భట్టి
- కేసీఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రం 70 ఏళ్లు వెనక్కి వెళ్లిందని విమర్శ



**హైదరాబాద్(జనంసాక్షి):** ప్రజావాణి కార్యక్రమాన్ని భవిష్యత్తులో మరింత మెరుగుపరుస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. ప్రజావాణి కార్యక్రమం ఏర్పాటు చేసిన ఏడాది పూర్తయిన సందర్భంగా లబ్ధిదారులతో సమావేశం నిర్వహించారు. వారి నుంచి పలు సూచనలు స్వీకరించారు. కేసీఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రం 70 ఏళ్లు వెనక్కి పోయిందని.. భట్టి విమర్శించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించే దిశగా కృషి చేస్తున్నామని భట్టి వివరించారు. అధికారంలో వచ్చిన వెంటనే ప్రజావాణి ఏర్పాటు చేశామని.. నిరంతర పర్యవేక్షణతో ప్రజల సమస్యలకు పరిష్కారం చూపుతుందని భట్టి అన్నారు. అదిలాబాద్‌లో పోడు భూముల పట్టాలకు పరిష్కారం తమ ప్రభుత్వం చూపిందన్నారు. అటవీ ప్రాంతాల్లో నివసించే వారికి సోలార్ పవర్ ఇస్తాం అని భట్టి పేర్కొన్నారు. ప్రజల కోసం నిరంతరం తమ ప్రభుత్వం పని చేస్తుందని హామీ ఇచ్చారు. ప్రజావాణి

మిగతా 2లో..

పాదచారులపైకి

# దూసుకెళ్లిన బస్సు..

- ఘటనలో ఏడుగురి దుర్మరణం
- 48 మందికి గాయాలు
- ముంబైలో ఘోరరోడ్డు ప్రమాదం



**ముంబై(జనంసాక్షి):** మహారాష్ట్ర రాజధాని ముంబైలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ముంబైలోని కుర్లాలో మున్సిపల్ కార్పొరేషన్‌కు చెందిన బెస్ట్ బస్సు అదుపుతప్పి పాదచారులపైకి దూసుకెళ్లింది. దీంతో ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు. మరో 49 మంది గాయపడ్డారు. సోమవారం రాత్రి కుర్లా నుంచి అంధేరికి వెళ్తున్న బెస్ట్ బస్సు బుద్ధ కాలనీ వద్ద బ్రేకులు ఫెయిల్ అయ్యాయి. దీంతో అది పాదచారులు, కొన్ని వాహనాలపైకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో ముగ్గురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా, మరో ముగ్గురు హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ మరణించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగ్రాతులను దవాఖానకు తరలించారు. అనంతరం డ్రైవర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకోని విచారణ చేపట్టామని.. బ్రేక్ ఫెయిల్ కావడంతోనే బస్సుపై అతడు నియంత్రణ కోల్పోయాడని చెప్పారు. కాగా, బస్సును అతివేగంతో నడిపినట్లు స్థానికులు తెలిపారు. 49 మంది క్షతగాత్రుల్లో కొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు వెల్లడించారు. ప్రమాదానికి కారణమైన బస్సు కొత్తదేనని, మూడు నెలల క్రితమే రిజిస్ట్రేషన్ అయిందని ప్రాంతీయ రవాణా అధికారి పేర్కొన్నారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

**అనుభవం లేకపోవడంతోనే ప్రమాదం!**

మహారాష్ట్రలో సోమవారం రాత్రి జరిగిన బస్సు

మిగతా 2లో..



# ఆ తల్లి మాకొద్దు

- స్వార్థ రాజకీయాల కోసం విగ్రహాలు మార్చడం బాధాకరం
- నిరసన వ్యక్తం చేసిన భారాస

**హైదరాబాద్(జనంసాక్షి):** స్వార్థ రాజకీయాల కోసం తెలంగాణ ఉద్యమసమయం నుంచి ఏర్పాటు చేసుకున్న తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చడం ఎంతో బాధాకరమని, దీనిని తెలంగాణ ప్రజలు హర్షించరని ఎమ్మెల్సీ కవిత

# ఆ తల్లి కోట్లాది ప్రజల ఆకాంక్ష

**బీఆర్ఎస్ నేతలపై విరుచుకుపడ్డ కాంగ్రెస్**

**హైదరాబాద్(జనంసాక్షి):** తెలంగాణ తల్లి విగ్రహంపై అధికార-విపక్షాల మధ్య మాటల యుద్ధం కంటిన్యూ అవుతోంది. బీఆర్ఎస్ నేతలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు కాంగ్రెస్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి. మీరు అధికారంలోకి వస్తామని కళలు కంటున్నారని, మీ పనైపోయింది బిడ్డా తనదైన శైలిలో వ్యాఖ్యానించారు. రాజకీయం కోసం బీఆర్ఎస్ దిగజారి మాట్లాడుతోందని ఆరోపించారు యెన్నం శ్రీనివాస్ రెడ్డి. ముఖ్యంగా కవిత,

మిగతా 2లో..

# రోడ్డుపైపడ్డ 'మంచు'కుటుంబం

- మోహన్‌బాబు నివాసం వద్ద ఉద్రిక్తత..
- గేట్లు నెట్టుకొని లోపలికి వెళ్లిన మనోజ్
- మీడియా ప్రతినిధులపై చేయిచేసుకున్న మోహన్‌బాబు

**హైదరాబాద్(జనంసాక్షి):** టాలీవుడ్ యాక్టర్ మంచు మోహన్ బాబు ఫ్యామిలీ వార్ కొన్ని రోజులుగా సర్వత్రా చర్చనీయాంశమైంది. ఇప్పటికే మోహన్‌బాబు, కుమారుడు మంచు మనోజ్ మధ్య వాగ్వాదం

మిగతా 2లో..

# తీరుమారని గురుకులాలు

- తాజాగా తాండూరు గిరిజన సంక్షేమ బాలికల హాస్టల్‌లో మళ్లీ ఫుడ్‌పాయిజన్
- 15 మంది విద్యార్థినిలకు అస్వస్థత
- పదిమందిని తాండూర్ ఆస్పత్రికి తరలింపు



**వికారాబాద్ జిల్లా బ్యూరో (జనంసాక్షి):** రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న జిల్లాలో ఫుడ్ పాయిజన్ జరిగింది. వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలోని గిరిజన సంక్షేమ బాలికల హాస్టల్ లో మంగళవారం జరిగింది. వివరాల్లోకి వెళితే. సాయిపూర్ గిరిజన సంక్షేమ బాలికల హాస్టల్లో ఫుడ్ పాయిజన్ కారణంగా 15 మంది విద్యార్థులు అస్వస్థకు గురి అయ్యారు. వారిలో పది మందిని విద్యార్థినీలను ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించి ప్రాథమిక చికిత్స చేయిస్తున్నారు. వారి పరిస్థితి ప్రస్తుతం నిలకడగా ఉంది. కానీ తీవ్ర కడుపు నొప్పితో బాధపడుతున్నారు .గత మూడు రోజులుగా గిరిజన సంక్షేమ బాలికల హాస్టల్లో విద్యార్థులు కడుపునొప్పి వాంతులతో బాధపడుతున్నారు. హాస్టల్లో స్థానికంగా ఉన్న ఏఎన్ఎం వారికి మాత్రలు ఇచ్చి ప్రాథమిక చికిత్స అందించారు. కానీ విద్యార్థులకు కడుపులో తిప్పడం నొప్పి రావడం వాంతి వచ్చినట్లు వికారంగా ఉండడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మంగళవారం కడుపు నొప్పితో బాధపడుతున్న విద్యార్థుల సంఖ్య పెరగడంతో వారికి చికిత్స అందించడానికి తాండూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గత వారం రోజులుగా విద్యార్థులు తీవ్ర అస్వస్థకు గురైన హాస్టల్


మిగతా 2లో..

# 46 జీవోపై మీ వైఖరి ఏంటి?

**సరైన కౌంటర్ దాఖలు చేయండి**
**తెలంగాణ ప్రభుత్వాన్ని సుప్రీం కోర్టు ఆదేశం**
**తదుపరి విచారణను జనవరి 27కు వాయిదా**

**హైదరాబాద్(జనంసాక్షి):** రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి సర్వోన్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు నోటీసులు జారీ చేసింది. తెలంగాణలో 5010 పోలీసు కానిస్టేబుల్ ఉద్యోగాల భర్తీ కోసం రేవంత్ రెడ్డి సర్కార్ జీవో నెంబర్ 46ను సవాలు చేస్తూ.. సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు కాగా.. ప్రతివాది అయిన తెలంగాణ ప్రభుత్వానికి ధర్మాసనం నోటీసులు జారీ చేసింది. ప్రభుత్వం జారీ చేసిన 46 జీవోను సవాలు చేస్తూ.. కొందరు అభ్యర్థులు మొదట హైకోర్టును ఆశ్రయించగా.. వారి వాదనలను రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం తోసిపుచ్చింది. ఈ మేరకు ఆగస్టు 28వ తేదీన ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పు వెలువరించింది. దీంతో.. హైకోర్టు తీర్పును సవాలు చేస్తున్న మాటూరి శ్రీకాంత్ సహా.. 74 మంది

మిగతా 2లో..





# హైడ్రా.. జర నజర్ వేయండి

**5 కంపెనీలపై కామారెడ్డి బీజేపీ ఎమ్మెల్యే ఫిర్యాదు**

**హైదరాబాద్(జనంసాక్షి):** చెరువులను కబ్జా చేసి అక్రమ నిర్మాణాలు చేపడుతోన్న పలు కంపెనీలపై కామారెడ్డి భాజపా ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి.. హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు హైదరాబాదలోని బుద్ధ భవన్‌లో రంగనాథ్‌ను కలిసిన ఎమ్మెల్యే.. పలు కంపెనీల పేర్లను ప్రస్తావిస్తూ ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ అంశంపై ప్రభుత్వం స్పందించకుంటే న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని తెలిపారు. రెండు నెలల క్రితమే చెరువుల

మిగతా 2లో..

# యుద్ధాన్ని ఆపేదిలేదు

**ఒకవేళ నిలిపివేస్తే హమాస్ మళ్లీ బలపడే ప్రమాదముంది : నెతన్యాహు**



**టెల్అవీవ్(జనంసాక్షి):** హమాస్, హెజ్‌బొల్లా – ఇజ్రాయెల్ మధ్య భీకర దాడులతో పశ్చిమాసియా రగులుతూనే ఉంది. ఈ యుద్ధానికి ముగింపు పలికే దిశగా కాల్పుల విరమణ చర్చలు జరుగుతున్నా అవి పెద్దగా ఫలితాన్ని ఇవ్వట్లేదు. ఈ క్రమంలోనే ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో తాము యుద్ధాన్ని ఆపే ప్రసక్తే లేదని తేల్చిచెప్పారు. అలా చేస్తే హమాస్ మళ్లీ పుట్టుకొస్తుందని అన్నారు. హమాస్ వినాశనమే లక్ష్యంగా గాజాపై ఇజ్రాయెల్ ప్రారంభించిన యుద్ధానికి 14 నెలలు పూర్తయిన సందర్భంగా జెరూసెలంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నెతన్యాహు మాట్లాడారు. "ఇప్పుడు మేం యుద్ధాన్ని ఆపితే హమాస్ మళ్లీ కోలుకుంటుంది. తిరిగొస్తుంది. తనను తాను పునర్ నిర్మించుకుని మళ్లీ మాపై దాడి చేస్తుంది. అందుకే మేం వెనక్కి వెళ్లదల్చుకోవడం లేదు" అని నెతన్యాహు వెల్లడించారు. భవిష్యత్ దాడులను నిరోధించడానికి హమాస్‌ను సమూలంగా నాశనం చేయడమే తమ అంతిమ లక్ష్యమని ఇజ్రాయెల్ ప్రధాని ఈ సందర్భంగా తెలిపారు. దాని సైనిక, పరిపాలనా సామర్థ్యాలను

మిగతా 2లో..

అవినీతి ఆరోపణలు..


## తొలిసారిగా కోర్టు బోనెక్కిన నెతన్యాహు

**టెల్ అవీవ్(జనంసాక్షి):** మోసం, నమ్మకద్రోహం, అవినీతి ఆరోపణల కేసులో దశాబ్దాల రాజకీయ జీవితంలో నెతన్యాహు తొలిసిరిగా కోర్టు బోనెక్కారు. విచారణ కొనసాగుతోంది. అంతే కాకుండా నేరారోపణలు ఎదుర్కొంటున్న తొలి ఇజ్రాయెల్ ప్రధానిగా నిలిచారు. మోసం,

# ఉపరాష్ట్రపతిపై అవిశ్వాసం

**పక్షపాతిగా వ్యవహరిస్తున్నారు • ఇండియా కూటమి ఆరోపణ**

**కొనసాగుతున్న ప్రతిష్ఠంభన • ఉభయసభలు నేటికి వాయిదా**



**న్యూఢిల్లీ(జనంసాక్షి):** పార్లమెంటులో మంగళవారం కీలక పరిణామం చోటుచేసుకుంది. రాజ్యసభకు ఛైర్మన్‌గా ఉన్న ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్‌పై కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమి అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టింది. ఈక్రమంలో ఆయన పక్షపాతిగా వ్యవహరిస్తున్నారంటూ ఆక్షేపించింది. ఈ అవిశ్వాస తీర్మాణానికి తృణమూల్ కాంగ్రెస్, ఆప్‌తో సహా ఇండియా కూటమి నేతలు మద్దతిచ్చినట్లు అధికార వర్గాలు తెలిపాయి. ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టేందుకు 50 మంది ఎంపీల మద్దతు కావాల్సి ఉంటుంది. అయితే, 70 మంది ఎంపీలు తమకు మద్దతుగా సంతకాలు చేశారని కాంగ్రెస్ నాయకురాలు రణజీత్ రంజన్ ఓ

మిగతా 2లో..

# ఉమ్మడి ప్రవేశపరీక్ష విధానంలో కీలక మార్పులు

**వచ్చే ఏడాది నుంచి కంప్యూటర్ ఆధారిత విధానంలోనే నిర్వహణ: యూజీసీ**

**న్యూఢిల్లీ(జనంసాక్షి):** దేశవ్యాప్తంగా కేంద్రీయ విశ్వవిద్యాలయాలు, ఇతర విద్యాసంస్థల్లో యూజీ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే ఉమ్మడి ప్రవేశ పరీక్షలో యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ కీలక మార్పులు చేపట్టింది. వచ్చే ఏడాది నుంచి కేవలం కంప్యూటర్ ఆధారిత విధానంలోనే పరీక్షలు నిర్వహించనున్నట్లు వెల్లడించింది. 12వ తరగతిలో అభ్యసించిన సబ్జెక్టులతో సంబంధం లేకుండా విద్యార్థులు ఈ పరీక్ష రాసేందుకు 2025 నుంచి ఏ సబ్జెక్టునైనా ఎంపిక చేసుకోవచ్చని తెలిపింది. సీయూఈటీ – యూజీలో ప్రతిపాదిత మార్పులపై తాము ఏర్పాటు చేసిన

మిగతా 2లో..

# త్వరలో చేనేత రుణమాఫీ

తీసుకుంటాం. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేనేత, జౌళి శాఖకు సంబంధించిన బకాయిలను చెల్లించలేదు. దాంతో ఆ భారం మా ప్రభుత్వంపై పడింది. రాష్ట్రంలోని కార్మికుల సంక్షేమం కోసం బతుకమ్మ చీరలు, ఇతర పథకం కింద రూ.428 కోట్లు విడుదల చేశాం. నేతన్నకు చేయూత పథకం కింద మరో రూ.290.09 కోట్ల బకాయిలు విడుదల చేశాం. మరమగ్గాల పథకం కింద చేనేతలను ఆదుకునేందు రూ.5.45 కోట్లు, 10 శాతం నూలు సబ్సిడీ కింద మరో రూ.37.49 కోట్లు, పావలావడ్డీ కింద రూ.1.09 కోట్లు చేనేతల సంక్షేమానికి విడుదల చేశాం.' అని మంత్రి తుమ్మల వెల్లడించారు. చేనేత కార్మికుల ఉపాధి కోసం.. ప్రతి ఏడాది 64.70 లక్షల మంది స్వయంసహాయక సంఘాల మహిళలకు రెండు చొప్పున ఏకరూప చీరల పంపిణీ పథకాన్ని చేపట్టనున్నట్లు చెప్పారు. జాతీయ చేనేత సాంకేతిక సంస్థ కి త్వరలోనే శాశ్వత క్యాంపస్ నిర్మాణాన్ని ప్రారంభిస్తామని స్పష్టం చేసారు. చేనేతలను ఆదుకుంటామని.. వారిని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తుందని మంత్రి తుమ్మల వెల్లడించారు.

### పాదచారులపైకి
## దూసుకెళ్లిన బస్సు..

ప్రమాదానికి డ్రైవర్‌కు బస్సు నడిపిన అనుభవం లేకపోవడమే కారణమని తెలుస్తోంది. ప్రమాదానికి గురైన బస్సు నడిపిన డ్రైవర్ 'బ్రుహన్‌ముంబై ఎలక్ట్రిక్ సప్లయ్ అండ్ ట్రాన్స్‌పోర్ట్‌లో ఎనిమిది రోజుల క్రితమే కాంట్రాక్ట్ ఉద్యోగిగా చేరినట్లు సమాచారం. అంతకుముందు అతనికి కేవలం కారు నడిపిన అనుభవం మాత్రమే ఉన్నట్లు విశ్వసనీయ వర్గాలు చెబుతున్నాయి. బస్సు నడపడం రాని వ్యక్తిని ప్రజా రవాణా బస్సుకు డ్రైవర్‌గా నియమించి ఏడుగురి ప్రాణాలు పోవడానికి కారణమైన 'బెస్ట్' పై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సోమవారం రాత్రి బస్సు అదుపు తప్పి పలు వాహనాలను ఢీకొట్టిన ఘటనలో ఏడుగురు మరణించారు. మరో 49 మంది తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వారిలో నలుగురు పోలీస్ అధికారులు కూడా ఉన్నారు.

## సామాజిక మాధ్యమాల్లో తప్పుడు సమాచారం వ్యాప్తితో కొత్తముప్పు

కాపాడే డిజిటల్ వాతావరణాన్ని కల్పించడం చాలా ముఖ్యమని 'మానవ హక్కుల దినోత్సవం' సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్రపతి పేర్కొన్నారు. భారత్ అభివృద్ధి చెందిన దేశాల సరసన నిలిచేందుకు తీవ్రంగా కృషి చేస్తున్న నేపథ్యంలో సైబర్ నేరాలతో పాటు వాతావరణంలో వచ్చే వివిధ రకాల మార్పులను ఎదుర్కొంటోందని ముర్ము అన్నారు. ప్రస్తుత ప్రజల జీవితాల్లో ఏఐ ప్రభావం గురించి ఆమె మాట్లాడుతూ "కృత్రిమ మేధ ఇప్పుడు మన రోజూవారీ జీవితంలోకి ప్రవేశించింది. మన సమస్యలను పరిష్కరిస్తోంది. కానీ మనకు తెలియకుండానే పలు కొత్త సమస్యలను సృష్టిస్తోంది. దీనికి ప్రాణం లేకపోయినా సృష్టించింది మానవులే కాబట్టి.. ఈ సవాళ్లకు మనమే తగిన పరిష్కారం కనుగొనాల్సిన అవసరం ఉంది" అని తెలిపారు. సార్వత్రిక మానవ హక్కుల పరిరక్షణ ప్రకటనను ఐక్యరాజ్య సమితి సాధారణ సభ 1948లో ఆమోదించింది. ఆ తీర్మానంలో రూపొందించిన హక్కులు, స్వేచ్ఛపై అందరిలోను అవగాహన పెంచి, వాటి అమలుకు రాజకీయ దృఢ సంకల్పాన్ని పెంపొందించడానికి ఏటా డిసెంబరు 10న అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం జరుపుకొంటున్నాం. ప్రజల్లో మానవ హక్కులపై అవగాహన పెంచడానికి, ప్రభుత్వాలు మరింత బలంగా వాటి పరిరక్షణకు పూనుకోవడానికి ఈ కార్యక్రమాలు ప్రేరణగా నిలిచే అవకాశం ఉందని ఐరాస పేర్కొంది. ఇందులోభాగంగా రూపొందించిన సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను 2030 నాటికి సాకారం చేయాలని పిలుపునిచ్చింది.

## విద్యాసంస్థల్లో ఉపాధ్యాయుల ఫోటోలు ప్రదర్శించాలి

పనిచేసే ఉపాధ్యాయుల ఫొటోలను అందరికీ కనిపించే విధంగా బడుల్లో ప్రదర్శించాలని పాఠశాల విద్యాశాఖ సంచాలకుడు సమగ్ర శిక్ష రాష్ట్ర ప్రాజెక్టు డైరెక్టర్ ఈవీ నరసింహారెడ్డి తెలిపారు. ఈ మేరకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అలాగే కొన్ని పాఠశాలల్లో ప్రభుత్వం నియమించిన టీచర్ల స్థానంలో ఇతర ప్రైవేట్ వ్యక్తులు పనిచేస్తున్నారని విద్యాశాఖకు ఫిర్యాదులు అందాయని. ఇలా ఒకరికి బదులు మరొకరు పనిచేస్తున్నట్లు తేలితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇప్పటికే అన్ని రాష్ట్రాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులు తమ ఫొటోలను ఆయా పాఠశాలల్లో ప్రదర్శించాలని కేంద్ర విద్యాశాఖ పలుమార్లు ఆదేశించింది. ఈ నేపథ్యంలో రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ కూడా పాఠశాలల్లో టీచర్ల ఫొటోలు ప్రదర్శించాలని తాజాగా ఆదేశాలు జారీ చేసింది. ఖమ్మం జిల్లాలోని కొన్ని మారుమూల ప్రాంతాల్లో కొందరు సీనియర్ టీచర్లు ఆయా గ్రామాలకు చెందిన యువతీ యువకులకు రూ.10 వేల వరకు ఇచ్చి, వారిని బోధకులుగా నియమించినట్లు తమ దృష్టికి వచ్చిందని.. ఇదే తరహాలో హైదరాబాద్‌తోపాటు మరికొన్ని జిల్లాల్లో ఉపాధ్యాయులకు ఇతర డ్యూటీ (ఓడీ) సౌకర్యం లేకున్నా పాఠశాలలకు నెలల తరబడి హాజరు కావడం లేదన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. హైదరాబాద్ పాతబస్తీ ప్రాంతంలో ఇదే మాదిరి ప్రైవేట్ వ్యక్తులు టీచర్లుగా పనిచేస్తున్నట్లు ఫిర్యాదులు అందినట్లు తెలిపారు. ఈ విధమైన తప్పిదాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని, తప్పనిసరిగా అన్ని పాఠశాలలు తమ ప్రాంగణాల్లో అక్కడ పనిచేసే టీచర్ల ఫొటోలను ప్రదర్శించాలని పాఠశాల విద్యాశాఖ అదేశించింది. ఆచార్య నాగార్జున యూనివర్సిటీలోని ఎమ్మెస్సీ యోగా ప్రవేశాల గడువును పెంపొందిస్తూ ప్రకటన జారీ అయ్యింది. ఎమ్మెస్సీ యోగా మొదటి ఏడాది, డిప్లొమా ఇన్ యోగాలో చేరేందుకు డిసెంబరు 16 వరకు గడువు పెంచినట్లు వ్యాయామ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జాన్సన్ ఓ ప్రకటనలో తెలిపారు. ఎమ్మెస్సీ రెండో ఏడాదిలో చేరేందుకు పీజీ డిప్లొమా పూర్తి చేయాలన్నారు. ఇతర వివరాలను ఏఎన్‌యూ అధికారిక వెబ్‌సైట్ లో ఉంచామని జాన్సన్ వెల్లడించారు.

## శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే చర్యలు తప్పవు

**మంత్రి దామోదర రాజనర్సింహా**

**హైదరాబాద్(జనంసాక్షి):**ఆశా వర్కర్లను అడ్డం పెట్టుకొని ప్రతిపక్ష పార్టీ రాజకీయం చేస్తోందని వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా ఆరోపించారు. తెలంగాణ అస్తిత్వాన్ని చాటేలా విజయోత్సవాలు నిర్వహిస్తుంటే ప్రతిపక్ష పార్టీ నేతలు తట్టుకోలేకపోతున్నారని మండిపడ్డారు. ప్రజలను తప్పుదోవ పట్టించేందుకే ఆశా వర్కర్లను రెచ్చగొట్టారని విమర్శించారు. గత పదేళ్ల పాలనలో ఆశా వర్కర్ల వేతనాల పెంపుపై ఎన్నిసార్లు నిరసనలు, ధర్నాలు చేసినా పట్టించుకోని భారాస.. ఇప్పుడెందుకు మొసలి కన్నీరు కారుస్తోందని నిలదీశారు. భారాస ద్వంద్వ వైఖరికి ఆశా వర్కర్ల నిరసనలే నిదర్శనమన్నారు."2015లో వేతనాలు పెంచాలంటూ 106 రోజులు ఆశా వర్కర్లు ధర్నాలు చెసినా పట్టించుకునే వారు లేకపోయారు. ఆ తర్వాత కూడా ఆశా వర్కర్లు అనేక సార్లు సమ్మెలు, ధర్నా లు చేశారు. భారాస అధికారంలో ఉన్నప్పుడు వారి సమస్యలను పరిష్కరించలేదు. అలాంటి వారు ఇప్పుడు ఎందుకు మాట్లాడుతున్నారు? ఆశా వర్కర్లు సంయమనం పాటించాలి. రాజకీయంగా ప్రేరేపించే వారి ఉచ్చులో పడొద్దు. ప్రజా ప్రభుత్వం ఆశా వర్కర్ల స్వేచ్ఛను గౌరవిస్తుంది. శాంతి భద్రతలకు భంగం కలిగించే విధంగా ప్రవర్తిస్తే మాత్రం ప్రభుత్వం చూస్తూ ఊరుకోదు" అని హెచ్చరించారు.

## ప్రశ్నిస్తే దాడులా..!

**ఆశావర్కర్లపై చేయి చేసుకున్న పోలీసులను డిస్మిస్ చేయాలి**
**ఇది ప్రజాపాలన కాదు.. ప్రజాపీడిత పాలన**
**కాంగ్రెస్ ఒక్క హామీని కూడా నిలబెట్టుకోలేదు : కేటీఆర్**

**హైదరాబాద్(జనంసాక్షి):**హమీల అమలుకు ఆశా వర్కర్లు ఆందోళన చేస్తున్నారని.. నిరసన తెలుపుతున్న వారిపై పోలీసులు దాడులు చేయడం హేయమైన చర్య అని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. పోలీసుల దాడిలో గాయపడిన ఆశావర్కర్లను ఉస్మానియా ఆస్పత్రిలో పరామర్శించిన అనంతరం ఆయన మాట్లాడారు."కరోనా సమయంలో ప్రాణాలు సైతం లెక్కచేయకుండా ఆశావర్కర్లు సేవలందించారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను గుర్తు చేసేందుకు ఆందోళన చేపట్టారు. ఈ ఘటనపై మానవ హక్కుల సంఘం, మహిళా కమిషన్‌లో ఫిర్యాదు చేస్తాం. ఆడబిడ్డలపై చేయి చేసుకున్న పోలీసులను డిస్మిస్ చేయాలి. ఆశా వర్కర్ల తరఫున ప్రభుత్వాన్ని అసెంబ్లీలో నిలదీస్తాం. వారికి పూర్తిస్థాయిలో న్యాయం జరిగే వరకూ అండగా ఉంటాం" అని కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు ఆశ వర్కర్లకు స్థిర వేతనం రూ.18 వేలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ గ్రామీణ ఆరోగ్య కార్యకర్తల సంఘం (బీఆర్‌టీయూ అనుబంధం) ఆధ్వర్యంలో సోమవారం జరిగిన ఆందోళనలు ఉద్రిక్తతకు దారితీసిన విషయం తెలిసిందే.

## ఉమ్మడి ప్రవేశపరీక్షలో విధానంలో కీలక మార్పులు

నిపుణుల ప్యానెల్ సమీక్షించిందని యూజీసీ ఛైర్మన్ ఎం.జగదీశ్ కుమార్ వెల్లడించారు. 'గతేడాది సీయూఈటీ పరీక్ష హైబ్రిడ్ మోడ్‌లో నిర్వహించాం. కానీ, 2025 నుంచి సీబీటీ విధానంలోనే జరుగుతాయి. ఈ పరీక్షలో సబ్జెక్టుల్ని 63 నుంచి 37కు తగ్గిస్తున్నాం. గతంలో అభ్యర్థులు గరిష్ఠంగా ఆరు సబ్జెక్టులకు పరీక్ష రాసే అవకాశం ఉండేది.. ఇప్పుడు దాన్ని ఐదు సబ్జెక్టులకు కుదిస్తున్నాం. అలాగే, ఆయా సబ్జెక్టులను బట్టి గతంలో పరీక్ష వ్యవధి 45 నిమిషాల నుంచి 60 నిమిషాలుగా ఉండేది.

### 46 జీవోపై మీ వైఖరి ఏంటి?

అభ్యర్థులు సుప్రీం కోర్టును ఆశ్రయించారు. అభ్యర్థులు దాఖలు చేసిన పిటిషన్‌పై.. జస్టిస్ అభయ్ ఎస్ ఓక, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మసీహ్‌లతో కూడిన ధర్మాసనం సోమవారం విచారణ జరిపింది. ఈ క్రమంలోనే.. ప్రతివాదులైన తెలంగాణ ప్రభుత్వానికి సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. 46 జీవోపై తమ వైఖరి, పోస్టుల భర్తీ విషయంలో అవలంబించిన విధానంపై కౌంటర్ దాఖలు చేయాలని తెలంగాణ ప్రభుత్వాన్ని సుప్రీం కోర్టు ఆదేశించింది. తదుపరి విచారణను జనవరి 27వ తేదీకి వాయిదా వేసింది. ఈ నేపథ్యంలో.. బాధితుల తరపు న్యాయవాది ఆధిత్య సోంది.. కేసు పరిష్కారమయ్యే వరకు ఖాళీగా ఉన్న 900 పోస్టుల భర్తీని నిలిపేయాలని వాదించారు. స్పందించిన సుప్రీం కోర్టు.. తదుపరి విచారణ వరకు వేచిచూడాలని స్పష్టం చేసింది. బాధితుల పక్షాన విచారణకు బీఆర్‌ఎస్ నాయకులు దాసోజు శ్రవణ్, ఏనుగుల రాకేష్ రెడ్డి కూడా హాజరయ్యారు. అయితే.. పోలీస్ ఉద్యోగాల భర్తీ కోసం జీవో నెంబర్ 46ను తెలంగాణ ప్రభుత్వం జారీ చేయగా.. దాన్ని డిమాండ్ చేస్తూ.. ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థులు నిరసనకు దిగిన విషయం తెలిసిందే.

## ఉపరాష్ట్రపతిపై అవిశ్వాసం

మీడియా సంస్థతో పేర్కొన్నారు. పార్లమెంటులో విపక్షాల నిరసనలపై లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా అసహనం వ్యక్తంచేశారు. 'మనది ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యం. ప్రజల ఆశలు, ఆకాంక్షలను మనం నెరవేర్చాలి. మనమందరం సభా గౌరవాన్ని కాపాడుకోవాలి. కానీ, గత కొన్ని రోజులుగా జరుగుతున్న సంఘటనలు బాగుండటం లేదు' అని ఆయన పేర్కొన్నారు. కాగా అదానీ ముడుపుల వ్యవహారంపై పార్లమెంటు దద్దరిల్లుతోంది. గత కొన్నిరోజులుగా జరుగుతున్న పార్లమెంటు సమావేశాల్లో అదానీ ముడుపుల విషయం, మణిపూర్ సంక్షోభంపై చర్చ జరగాలని ప్రతిపక్ష ఎంపీలు ఉభయ సభల్లో పట్టుబడుతున్నారు. అయితే ఈ విషయాలపై చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధపడడం లేదు. దీంతో ఉభయసభలూ ప్రారంభమైన కొద్దిసేపటికే వాయిదా పడుతున్నాయి. మంగళవారం ఉదయం 11 గంటలకు ప్రారంభమైన కొద్దిసేపటికే ఉభయసభలు వాయిదాపడ్డాయి. లోక్‌సభ ప్రారంభమైన 6 నిమిషాలకే వాయిదాపడింది. సభలో గందరగోళం నెలకొనడంతో స్పీకర్ ఓం బిర్లా సభను మధ్యాహ్నం 12 గంటలకు వాయిదా వేశారు. ఈ సందర్భంగా స్పీకర్ పార్లమెంటు గౌరవాన్ని కాపాడాలని అధికార, ప్రతిపక్ష ఎంపీలను కోరారు. సభలో ఎంపీలు పార్లమెంటు గౌరవాన్ని కాపాడేలా ప్రవర్తిస్తే.. ప్రజల్లోకి మంచి సందేశం వెళుతుంది అని ఆయన అన్నారు. పార్లమెంటులో విపక్షాల నిరసనలపై లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా అసహనం వ్యక్తంచేశారు. 'మనది ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యం. ప్రజల ఆశలు, ఆకాంక్షలను మనం నెరవేర్చాలి. మనమందరం సభా గౌరవాన్ని కాపాడుకోవాలి. కానీ, గత కొన్ని రోజులుగా జరుగుతున్న సంఘటనలు బాగుండటం లేదు' అని ఆయన పేర్కొన్నారు. ఈక్రమంలోనే ఇరు సభలు రేపటికి వాయిదా పడ్డాయి. మరోవైపు సభ వాయిదా అనంతరం అదానీ వ్యవహారంపై కేంద్రప్రభుత్వం సమాధానం ఇవ్వాలని పార్లమెంటు వెలుపల ప్రతిపక్ష ఎంపీలు డిమాండ్ చేస్తూ నిరసన చేశారు. సభలు వాయిదాల పర్వం నేపథ్యంలో పార్లమెంటు సజావుగా నడపకూడదని ప్రభుత్వం నిర్ణయించుకుందని కాంగ్రెస్ సీనియర్ నేత కెసి వేణుగోపాల్ విమర్శించారు. కాగా, మరోవైపు రాజ్యసభలో కూడా ఇదే పరిస్థితి కొనసాగింది. సభలో గందరగోళం నెలకొనడంతో రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధన్‌కర్ మధ్యాహ్నం 12 గంటలకు సభను వాయిదా వేశారు. తిరిగి సభ పారంభమైనా మధ్యాహ్నం 1 గంటకు మరోసారి వాయిదాపడింది.

## వ్యవసాయ యాంత్రీకరణ, డ్రీప్ ఇరిగేషన్ పథకాల అమలును వేగవంతం చేస్తాం

**– మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

**హైదరాబాద్(జనంసాక్షి):**వ్యవసాయ యాంత్రీకరణ, డ్రీప్ ఇరిగేషన్ పథకాల అమలును వేగవంతం చేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో అధిక మొత్తంలో రైతులకు లబ్ధి చేకూర్చాలన్నారు. వ్యవసాయ, ఉద్యాన, మార్కెటింగ్ రాష్ట్రస్థాయి అధికారులతో మంత్రి తుమ్మల సమీక్ష నిర్వహించారు. వివిధ పథకాల పురోగతిపై అధికారులతో మంత్రి విస్తృతంగా చర్చించారు. ప్రాథమిక సహకార సంఘాల బలోపేతంపైనా మంత్రి దిశానిర్దేశం చేశారు.

## ప్రజావాణిని ఆపేదిలేదు

మొదలై నేటికీ ఏడాది పూర్త యింది. ఏడాది కాలంలో అనేక సమస్యలకు పరిష్కారం చూపిన ప్రజావాణి.. ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్లో సమస్యలకు పరిష్కారం చూపింది. ఏ శాఖలో సమస్య ఉన్న ప్రజావాణి పరిష్కారం చూపుతుందన్నారు. ఆరోగ్య సమస్యలకు కూడా ప్రజావాణి ద్వారా సంబధిత హాస్పటలకి పంపి చికిత్స చేసుకోవచ్చున్నారు. స్కాలర్‌షిప్ సమస్యలను ప్రజావాణి తీర్చిందని భట్టి తెలిపారు. గల్ఫ్ కార్మిక బాధితులకు ప్రజావాణి ద్వారా సహాయం అందిందన్నారు.

### హైడ్రా.. జర నజర్ వేయండి

కబ్జాపై తాను మాట్లాడినట్ల చెప్పారు. అయితే, తాను మాట్లాడిన 10 రోజుల తర్వాత.. అనుమతులు ఇచ్చిన నిర్మాణాల జోలికి వెళ్లబోమని సీఎం రేవంత్ రెడ్డి చెప్పినట్లు తెలిపారు. "చెరువులు కబ్జా చేశారు. అక్రమంగా నిర్మాణాలు జరుగుతున్నాయి. 5 కంపెనీలకు అనుమతి ఇచ్చిన వారిపై చర్యలు తీసుకోవాలి. ఈ ప్రభుత్వం గత ప్రభుత్వంపై విమర్శలు చేస్తూ కొత్త నాటకానికి తెర లేపింది. ఈ 5 సంస్థల విషయంలో అక్రమంగా అనుమతులిచ్చిన అధికారులు, వాటికి అండగా ఉన్న ప్రభుత్వ పెద్దలపై చర్యలు తీసుకోవాలి. భూ ఆక్రమణలను అరికట్టేందుకు ప్రభుత్వం నూతనంగా చట్టాన్ని రూపొందించాల్సిన అవసరం ఉంది" అని ఎమ్మెల్యే అన్నారు

## యుద్ధాన్ని ఆపేదిలేదు

పూర్తిగా తొలగించడమే తమ ప్రాధాన్యమని పునరుద్ఘాటించారు. అయితే, ప్రస్తుతం తమ లక్ష్యం ఇంకా నెరవేరలేదని నెతన్యాహు తెలిపారు. గతేడాది అక్టోబరు 7 హమాస్ మిలిటెంట్లు ఇజ్రాయెల్‌లోకి చొరబడి మారణహోమం సృష్టించిన సంగతి తెలిసిందే. ఆ దాడుల్లో 1200 మందికి పైగా పౌరులు మరణించగా.. మరో 250 మందిని హమాస్ బందీలుగా చేసుకుంది. దీంతో ప్రతీకార చర్యకు దిగిన నెతన్యాహు సర్కారు.. గాజాగాపై భీకరంగా విరుచుకుపడుతోంది. ఈ క్రమంలో మధ్యలో పలుమార్లు ఇరువర్గాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదరడంతో పలువురు బందీలను హమాస్ విడిచిపెట్టింది.

### తొలిసారిగా కోర్టు బోనెక్కిన నెతన్యాహు

నమ్మకద్రోహం, అవినీతి ఆరోపణలు.. మూడు వేర్వేరు వ్యవహారాలకు సంబంధించి మంగళవారం న్యాయస్థానంలో విచారణ మొదలయ్యింది. అయితే, గతంలో వచ్చిన ఆరోపణలను నెతన్యాహు ఖండిస్తున్నప్పటికీ విచారణకు హాజరయ్యారు. అయితే, ప్రస్తుతం గాజా యుద్ధం కొనసాగుతున్న సమయంలో భద్రతా కారణాల దృష్ట్యా టెల్ అవీవ్ కోర్టులోని భూగర్భ ఛాంబర్‌లో విచారణ జరుపుతున్నట్లు సమాచారం. కాగా కీలక దస్త్రాలు, రహస్య సమాచారం లీక్‌కు సంబంధించిన వివిధ కేసుల్లో ప్రధాని సలహాదారులు ఆరోపణలు ఉండటంతో వారిపై కూడా కేసులు నమోదయ్యే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఇదిలాఉంటే, తనకు అనుకూలంగా కవరేజీ ఇచ్చేందుకు గాను కొన్ని మీడియా సంస్థలకు సాయం చేయడంతోపాటు ఓ హాలీవుడ్ ప్రొడ్యూసర్ నుంచి ఖరీదైన బహుమతులు తీసుకొని అతడికి ప్రయోజనం చేకూర్చారని నెతన్యాహుపై ఆరోపణలు వచ్చాయి.

## ఆ తల్లి మాకొద్దు

అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి కేసీఆర్ చేసిన ఉద్యమాన్ని పూర్తిగా మర్చిపోవటానికి తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారని, కానీ కేసీఆర్ తెలంగాణ ప్రజల్లో గుండెల్లో ఎప్పటికీ ఉంటాయని ఆమె ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం తెలంగాణ తల్లి విగ్రహం మార్పునకు నిరసనగా హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో తెలంగాణ తల్లికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ మహిళలు ఎప్పటికీ పేదగానే ఉండాలా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ తల్లిని తాము తిరస్కరిస్తున్నామని చెప్పారు. ఉద్యమ తల్లే తమ తల్లి అని, హస్తం గుర్తు తల్లిని ఆమోదించేది లేదన్నారు. రేవంత్ పిట్ట బెదిరింపులకు భయపడేవారు ఎవరూలేరన్నారు. అనంతరం మాట్లాడుతూ.. ఉద్యమకారులంతా కలిసి ఏర్పాటు చేసుకున్న తెలంగాణ తల్లి విగ్రహాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం మార్చింది. జొన్నలు, మక్కలు ఇతర రాష్ట్రాల్లో కూడా పండుతాయి. పూలనే పూజించే గొప్ప సంస్కృతి తెలంగాణది. తెలంగాణ తల్లి చేతి నుంచి బతుకమ్మను తొలగించారు. తెలంగాణ ప్రత్యేకతే బతుకమ్మ. మహిళలకేమో విగ్రహాలు.. మగవాళ్లకేమో వరాలా అని ప్రశ్నించారు. తెలంగాణ తల్లిని మార్చి కాంగ్రెస్ తల్లిని ఏర్పాటు చేసుకున్నారని చెప్పారు. 9 మంది తెలంగాణ కవులు, కళాకారులకు స్థలాలు, డబ్బులిస్తామన్నరు. గుర్తింపునకు మల్లు స్వరాజ్యం, విమలక్క, సంధ్య పనికిరారా అని ప్రశ్నించారు. గ్రాండ్‌గా ఉండే తల్లిని తీసేసి.. బీద తల్లిని పెట్టినమని రేవంత్ గొప్పలు చెప్తుండు. తెలంగాణ మహిళలు ఎప్పటికీ పేదగానే ఉండాలా అన్ని ప్రశ్నించారు. మీ నోటి నుంచి ఎరుకల నాంచారమ్మ, బీడీ కార్మికుల మహిళల పేరు రాలేదన్నారు. ఉద్యమ కాలంలో ఏర్పాటు చేసుకున్న తెలంగాణ తల్లిని మార్చారని విమర్శించారు. విగ్రహం పెట్టామని చెప్పి సామన్య మహిళలకు ఇచ్చిన హామీలు ఎగ్గొడతారా అని నిలదీశారు. కాంగ్రెస్ తల్లిని తాము తిరస్కరిస్తున్నామని చెప్పారు. ఉద్యమ తల్లే మా తల్లి.. హస్తం గుర్తు తల్లిని ఆమోదించేది లేదన్నారు. రేవంత్ పిట్ట బెదిరింపులకు ఎవరూ భయపడరని తెలిపారు.

### ఆ తల్లి కోట్లాదిప్రజల ఆకాంక్ష

కేటీఆర్ మరింత దిగజారి మాట్లాడుతున్నారని విమర్శలు గుప్పించారు. చట్టసభల ద్వారా తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేశామని, విగ్రహం టచ్ చేసి చూడండంటూ కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావుకు ఛాలెంజ్ విసిరారు. తెలంగాణ తల్లి విగ్రహం ఇప్పుడు తెలంగాణ ప్రజల సొంతమన్నారు. తెలంగాణ తల్లి ఆవిష్కరణ జరిగి ప్రజలు సంతోషంగా ఉన్నారని, తెలంగాణ తల్లికి మట్టి గాజులే ఉంటాయి, ఆభరణాలు ఉండవన్నారు. కవిత మాటలు మరోలా ఉన్నాయన్నారు. అందుకే తెలంగాణ తల్లిలో బీదరికం కనిపిస్తోందన్నారు. కేసీఆర్ ఆనాడు ఏర్పాటు చేసిన విగ్రహం కేవలం శ్రామికవర్గానికి సంబంధం లేకుండా ఉందంటూ అభ్యంతరాలు వచ్చాయన్నారు. తెలంగాణ తల్లి విగ్రహం విషయంలో కేసీఆర్ అధికారికంగా జీవోలు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. బీఆర్‌ఎస్ పదేళ్లలో అసెంబ్లీ అంటే ఫామ్‌హౌజ్, సెక్రటేరియేట్ అంటే ప్రగతి భవన్‌గా భావించిందన్నారు. బీఆర్‌ఎస్ అధికారంలోకి వస్తే తెలంగాణ తల్లి విగ్రహాన్ని గాంధీభవన్ తరలిస్తామని నేతలు చెప్పడంపై మండిపడ్డారు

## తీరుమారని గురుకులాలు





యాజమాన్యం పట్టించుకున్న పాపానికి పోలేదు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హాస్టల్ విద్యార్థుల కోసం సన్న బియ్యం సరఫరా చేసింది. అందులో తెల్ల లక్క సన్న పురుగులు రావడం వల్ల విద్యార్థులు ఆ భోజనం చేసి తీవ్ర అస్వస్థకు గురి అవుతున్నారు. సన్న బియ్యం లో సన్న తెల్లని సన్న లక్క పురుగులు అధికంగా ఉండడంతో హాస్టల్ వర్కర్లు జల్లెడ పట్టిన ప్రయోజనం లేకుండా పోతుంది. అవే బియ్యాన్ని ఉడకబెట్టి విద్యార్థులకు ఆహారంగా ఇవ్వడంతో సన్న తెల్లని లక్క పురుగులు అన్నములో కలిసిపోయి అవి విద్యార్థులు తినడం వలన అస్వస్థకు గురవుతున్నట్లు తెలుస్తుంది. విద్యార్థుల అస్వస్థత విషయమై వారితో మాట్లాడగా గత వారం రోజులుగా అన్న మాడిపోతుందని . ఉడికి ఉడకని అన్నం పెడుతున్నారని. వాటిలో సన్నపురుగులు వస్తున్నాయని అదే ఆహారాన్ని తీసుకోవడం వలన తమంత అనారోగ్యానికి గురైనట్లు విద్యార్థులు తెలియజేశారు. అంతేకాకుండా తమకు అనేక సమస్యలు ఉన్నాయని అన్నారు. గిరిజన సంక్షేమ బాలికల హాస్టల్లో ఒకే ఒక కామాటి ఉంది. మిగతా ముగ్గురు డైలీ వేజ్ వర్కర్లుగా పని చేస్తున్నారు. దాదాపు 180 మంది ఉన్న ఈ హాస్టల్లో నలుగురు వర్కర్లు ఉన్నారు. వారు విద్యార్థులకు వంట చేయడంతోనే సరిపోతుంది. రోజు ఉదయాన్నే విద్యార్థులు లేచి బాత్రూంలో శుభ్రం చేసుకోవడం తరగతి గదులు తుడుచుకోవడం డైనింగ్ హాల్ శుభ్రం చేయడం కిచెన్ తుడవడం వంటి పనులు చేసి తర్వాత వాళ్ళ స్నానాలు ముగించుకుని తరగతి గదిలోకి వెళ్లే ప్రయత్నం చేస్తున్నట్లు విద్యార్థులు తెలియజేశారు. ఈ పూర్తి చేయకపోతే వర్కర్లు తమను బూతులు తిడుతూ వేధిస్తున్నారని వారు ఆరోపించారు. ఇంటి దగ్గర పని చేయరా ఇక్కడ పని చేస్తే నష్టమేమిటి అని బూతులతో తిడుతున్నారని వాపోయారు. బాలికల హాస్టల్ లో విద్యార్థినిలకు అనేక సమస్యలు ఉంటాయి బాత్రూంలోని శుభ్రం చేయడానికి ప్రభుత్వపరంగా వర్కర్ లేదు. డైలీ వేజ్ వర్కర్ తో పనిచేస్తున్నారు. ఒక్కరే 180 మంది ఉన్న బాలికల బాత్రూంలను శుభ్రం చేయడం సాధ్యం కాకపోవడంతో విద్యార్థినిల సహాయాన్ని తీసుకుంటున్నట్లు వర్కర్ తెలియజేస్తుంది. ఉదయం సాయంత్రం విద్యార్థులు ఇచ్చే స్నాక్స్ మెనూ ప్రకారం అందడం లేదని వాళ్ళు తెలియజేశారు. తమకోసం టీచర్లు స్నాక్స్ సరఫరా చేస్తే వర్కర్లు వాటిలో కొన్ని దాచుకొని కొన్నిటిని విద్యార్థినిలకు అందజేస్తున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. పౌష్టికరమైన ఆహారం చిరుధాన్యాలను బిస్కెట్లను సరిగా ఇవ్వడం లేదని వాపోయారు. ప్రతిరోజు హాస్టల్లో ఎంతో కొంత మంది అనారోగ్యానికి గురై సిక్కు రూములో విశ్రాంతి తీసుకుంటున్నారని తెలియజేశారు. హాస్టల్ విద్యార్థుల అస్వస్థపై హాస్టల్ వర్కర్లను ప్రశ్నించగా సన్న బియ్యం లో సన్నని తెల్లని లక్క పురుగులు వస్తున్న మాట వాస్తవమని అన్నారు. ప్రభుత్వం సరఫరా చేస్తున్న బియ్యంతో తాము భోజనాలు విద్యార్థులకు అందజేస్తున్నట్లు తెలియజేశారు. లక్క పురుగులను తీయడానికి జల్లెడ పట్టిన ప్రయోజనం లేకపోతున్నాయని అవి చాలా సన్నగా చిన్నగా ఉన్నాయని అవి బియ్యం లో కలిసి అన్నంలో ఉడికిపోతున్నట్లు వివరించారు. గత నెలలో వచ్చిన బియ్యం బాగున్నాయని ప్రస్తుతం ఈ నెలలో సరఫరా జరిగిన బియ్యం లో పురుగులు ఉన్నట్లు తెలియజేశారు. అంతేకాకుండా కొన్ని బియ్యం ఉడుకుతున్నాయని మరికొన్ని బియ్యం ఉడకడం లేదని ఉడకడానికి నీళ్లు వేస్తే అన్నం లద్దిగా తయారవుతుందని హాస్టల్ వర్కర్లు తెలియజేశారు. ఎక్కువసేపు ఉడికించే ప్రయత్నం చేస్తే అన్నం మాడిపోతుందని విద్యార్థులు తినలేని పరిస్థితిలో వుడికి ఉడకని అన్నం ఇచ్చిన కారణంగానే వారికి కడుపులో నొప్పి వచ్చి ఉండవచ్చునా అనే అభిప్రాయాన్ని తెలియజేశారు. ఈ విషయమై పోలీస్ శాఖ రంగంలోకి దిగింది. అస్వస్థకు గురైన విద్యార్థుల వివరాలను సేకరించి ఉన్నతాధికారులకు అందజేశారు.

## రోడ్డుపైపడ్డ 'మంచు'కుటుంబం



చోటుచేసుకుంది, ఈ ఘటనలో కాళ్లకు గాయాలవడంతో మంచు మనోజ్ బంజారాహిల్స్‌లోని టీఎక్స్ ఆస్పత్రిలో చేరాడు. ఈ వ్యవహారంలో ఇప్పటికే మంచు మనోజ్, మోహన్ బాబు ఒకరిపై ఒకరు పోలీసులకు ఫిర్యాదు చేశారు. తన ఇంటి దగ్గర హైడ్రామా నేపథ్యంలో నా బిడ్డలు ఇంట్లో ఉండగా ఇలా చేయడం సరికాదు. నా భార్యా పిల్లలకు రక్షణ లేకుండా పోయింది. నా భార్యాపిల్లలకు రక్షణ ఉండేందుకే బౌన్సర్లను తెచ్చుకున్నా. మా బౌన్సర్లను ఎందుకు బయటకు పంపారు. నా కుటుంబానికి రక్షణ కల్పించాలని పోలీసులను కోరా. పోలీసులను ప్రొటెక్షన్ అడిగితే నా అనుచరులను బెదిరిస్తున్నారు. వారు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారు. న్యాయం కోసం అందరినీ కలుస్తానన్నాడు. నేను డబ్బు కోసమే, ఆస్తి కోసం పోరాటం చేయడం లేదు. నా ఆత్మగౌరవం కోసం పోరాటం చేస్తున్నానన్నాడు. మనోజ్ నుంచి తనకు ప్రాణహాని ఉందని తెలియజేస్తూ రాచకొండ సీపీకి మోహన్ బాబు లేఖ రాశారు. తనకు రక్షణ కల్పించాలని రాచకొండ సీపీని విజ్ఞప్తి చేశారు. అంతకుముందు మంచు మనోజ్ పహాడి షరీఫ్‌లో తనపై 10 మంది వ్యక్తులు దాడి చేశారని, విజయ్, కిరణ్ సీసీటీవీ ఫుటేజ్ తీసుకెళ్లారని.. తనకు ప్రాణహాని ఉన్న నేపథ్యంలో రక్షణ కల్పించాలని పోలీసులను కోరాడు. ఈ వ్యవహారంలో ఇప్పటికే మంచు విష్ణు, మంచు లక్ష్మి కూడా ఎంట్రీ ఇవ్వగా.. మరి ఎలాంటి మలుపులు తిరుగుతుందనేది తెలియాల్సి ఉంది.

### మోహన్‌బాబు నివాసం వద్ద ఉద్రిక్తత..

జల్‌పల్లిలో సినీనటుడు మోహన్‌బాబు నివాసం వద్ద ఉద్రిక్తత నెలకొంది. తెలంగాణ ఏడీజీపీని కలిసిన అనంతరం మనోజ్ దంపతులు నివాసానికి చేరుకోగా సెక్యూరిటీ సిబ్బంది అడ్డుకున్నారు. దీంతో గేట్లు నెట్టుకొని బలవంతంగా లోపలికి ప్రవేశించారు. దీంతో అక్కడ తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. భద్రతా సిబ్బంది గేట్లు తీయకపోవడంతో.. 'నా కుమార్తె లోపల ఉంది' అంటూ మనోజ్ అక్కడి భద్రతా సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం అక్కడే కాసేపు కారులోనే ఉండి.. ఆ తర్వాత గేట్లు బద్దలుకొట్టుకొని లోపలికి దూసుకెళ్లారు. మనోజ్ వెంట వచ్చిన బౌన్సర్లను పోలీసులు బయటకు పంపించేశారు. దాడి జరగడంతో చిరిగిన చొక్కాతోనే మనోజ్ బయటకు వచ్చారు. మరోవైపు, ఈ ఉద్రిక్తతల నడుమ మోహన్‌బాబు తీవ్ర అసహనానికి గురయ్యారు. అక్కడే ఉన్న మీడియా ప్రతినిధులపై ఆయన ఆగ్రహం వ్యక్తంచేశారు. కొందరు ప్రతినిధులపై ఆయన చేయి చేసుకున్నారు. మోహన్‌బాబు బౌన్సర్ల దాడిలో ఓ కెమెరామెన్ కిందపడ్డారు. విలేకరులను బయటకు నెట్టేసి బౌన్సర్లు గేటుకు తాళం వేశారు. మరోవైపు, పోలీసులతో ఫోన్‌లో మౌనిక వాగ్వాదానికి సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. "మనోజ్‌కు గాయాలయ్యాయి. నా పిల్లలు, కుటుంబ సభ్యుల జోలికొస్తే ప్రైవేట్ కేసు వేస్తా. మనోజ్ సెక్యూరిటీని తీసేస్తున్నారు. మా బౌన్సర్లను కానిస్టేబుళు పంపించేశారు. వారినెలా బయటకు పంపుతారు? పోలీసులు న్యాయంగా వ్యవహరించాలి" అన్న మాటలు అందులో వినిపించాయి. తనపై దాడి జరిగిందంటూ మనోజ్.. పహాడీషరీఫ్ పోలీసులకు సోమవారం సాయంత్రం ఫిర్యాదు చేశారు. ఆ తర్వాత మోహన్‌బాబు.. మనోజ్, మౌనికలపై రాచకొండ కమిషనర్‌కు ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే. తర్వాత పరిస్థితి మరింత వివాదాస్పదమైంది. కాగా రంగారెడ్డి జిల్లా జల్‌పల్లిలోని మంచుటౌన్ షిప్‌లో తాను పదేండ్లుగా నివాసముంటున్నాని మోహన్‌బాబు తన ఫిర్యాదులో తెలిపారు. తన చిన్న కొడుకు మనోజ్, కోడలు మౌనిక అనుచరులతో వచ్చి ఇబ్బందులకు గురిచేస్తున్నారని వెల్లడించారు.

# షేర్ మార్కెట్‌తో పెరిగిన అప్పులు

- ఆర్థిక ఇబ్బందులతో నలుగురు కుటుంబ సభ్యుల ఆత్మహత్యాయత్నం



మంచిర్యాల ప్రతినిధి, డిసెంబర్ 10 (జనంసాక్షి) : మంచిర్యాల జిల్లా తాండూర్ మండలం కాసిపేట గ్రామంలో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు కుటుంబ సభ్యులు మంగళవారం ఉదయం తెల్లవారు జామున గడ్డి మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. స్థానికుల కథనం ప్రకారం సముద్రాల మొండయ్య (60) వారి భార్య సముద్రాల శ్రీదేవి( 50) కూతురు (చిట్టి) చైతన్య(30) కుమారుడు శివ ప్రసాద్(26) నలుగురు ఒక ఇంట్లో కలిసి నివసిస్తున్నారు. ఇంట్లోనే కుటుంబ సభ్యులు అందరూ శీతల పానీయం లో గడ్డి మందును కలుపుకొని తాగి నట్లు సమాచారం . వారి ఇంట్లో నుండి అరుపులు వినబడడంతో స్థానికులు వారి ఇంటికి చేరుకున్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారిని కాపాడేందుకు 108 అంబులెన్స్ పిలిపించి ఆత్మహత్యయత్నానికి పాల్పడిన ఆ నలుగురిని బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు .పరిస్థితి విషమించడంతో అక్కడి నుంచి మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు . ఆ తర్వాత వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించినట్లు సమాచారం .గతంలో శివ ప్రసాద్ పలువురి వద్ద అప్పులు చేసి ఆన్ లైన్ షేర్ మార్కెట్లో పెట్టుబడి పెట్టగా నష్టం వాటిల్లగా అప్పులు ఇచ్చిన వారు బాకీ చెలించాలని ఒత్తిడి చేయడంతో క్రిమిసంహారక మందు తాగినట్లు తెలుస్తోంది.

# కేటీఆర్ ఇప్పుడు ఒక ఎమ్మెల్యే మాత్రమే

- కేటీఆర్, కవితకు కుక్క కూడా ఓటు వేయదు
- బీజేపీ ఎంపీ అర్వింద్ తీవ్రవ్యాఖ్యలు



హైదరాబాద్, డిసెంబర్ 10 (జనంసాక్షి) : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఆ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై బీజేపీ నేత, నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈరోజు ఆయన హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడుతూ... కేటీఆర్, కవితలకు వచ్చే ఎన్నికల్లో కుక్క కూడా ఓటు వేయదని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కేటీఆర్ ఇప్పుడు ఒక ఎమ్మెల్యే మాత్రమేనని గుర్తుంచుకోవాలని సూచించారు. తాను ఎప్పుడూ ఫైర్ బ్రాండ్‌నే అని మీడియా ప్రతినిధులు అడిగిన ఓ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. నా బండి నా చేతిలోనే ఉందని... సమయాన్ని బట్టి తాను గేర్ మారుస్తానని, అప్పుడే స్పీడ్ మారుతుందన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో తెలంగాణ తల్లి విగ్రహం పేరుతో పిచ్చి రాజకీయం చేస్తున్నారని దుయ్యబట్టారు.

# స్టాండర్డ్ డైజేషన్ కమిటీలో ఫిట్‌మెంట్ ట్యాక్స్, బకాయిలపై చర్చలు

- వెల్లడించిన బిఎంఎస్ నేత యాదగిరి సత్తయ్య

(ప్రత్యేక ప్రతినిధి / జనం సాక్షి)



చత్తీస్‌ఘడ్‌లోని రాయ్‌పూర్‌లో సోమవారం జేబీసీసీఐ -11 స్టాండర్డైజేషన్ కమిటీ 4వ సమావేశం జరిగిందని బిఎంఎస్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య తెలిపారు. ఈ సమావేశంలో ఏబికేఎంఎస్ (బిఎంఎస్ )తరపున సుధీర్ గురుడే, ముజ్రాల్ హక్ అన్సారి, సింగరేణి నుండి యాదగిరి సత్తయ్య పాల్గొన్నారు. సంస్థ ద్వారా ఈ కింది అంశాలను చర్చించారు. ఎన్సిడబ్ల్యుఏ -11 ప్రకారం వీలైనంత త్వరగా బేసిక్ ఫిట్‌మెంట్ ట్యాక్స్, బకాయిలు, సవరించిన పెన్షన్ చెల్లింపులకు సంబంధించి రిటైర్డ్ కార్మికుల డిమాండ్‌పై సత్వర చర్య తీసుకుంటామని యాజమాన్యం హామీ ఇచ్చింది. క్యాడర్ స్కీమ్ సిఫార్సుపై ఇంకా తయారు చేయని కేడర్ స్కీమ్‌పై సాంకేతిక ఉపసంఘం కమిటీ సమావేశంలో త్వరలో నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. డిప్లొమా హోల్డర్లకు నోషనల్ ప్రాధాన్యత కోసం డిమాండ్ 9 ఆగస్టు 1993 నుండి లేవనెత్తబడింది, యాజమాన్యం అన్ని కంపెనీల నుండి వివరణాత్మక సమాచారాన్ని తీసుకుంటుంది మరియు తదుపరి సమావేశంలో దానిపై చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. బొగ్గు పరిశ్రమలో పనిచేస్తున్న ఇతర కాంట్రాక్ట్ కార్మికులకు బోనస్/పిఎల్ఐ చెల్లింపుకు సంబంధించి అవసరమైన చర్యలు తీసుకుంటామని పి.ఎల్.ఐ పెర్ఫార్మెన్స్ లింక్డ్ ఇన్సెంటివ్ పొందడంపై సంస్థ డిమాండ్‌పై తగిన చర్యలు తీసుకుంటామని యాజమాన్యం హామీ ఇచ్చిందని తెలిపారు. బొగ్గు పరిశ్రమ (సింగరేణి) లో పనిచేస్తున్న కార్మికులకు బదిలీ వర్కర్ జనరల్ మజ్దూర్ హోదాను రద్దు చేస్తూ గౌరవప్రదమైన హోదా జనరల్ అసిస్టెంట్ కల్పిస్తూ సవరించిన హోదాను సింగరేణిలో అమలు చేయుటకు చర్యలు తీసుకునే విధంగా చూస్తామని తెలిపినారు, మోటార్ వెహికల్ డ్రైవర్ హోదాను మోటార్ వెహికల్ ఆపరేటర్ గా గౌరవప్రదం కల్పిస్తు చర్యలు తీసుకుంటామని తెలిపారు. చర్చ తర్వాత, టి అండ్ ఎస్ గ్రేడ్ సి నుంచి బి కి పదోన్నతి నిరాకరించబడిన సూపర్‌వైజర్‌కు టీ మరియు ఎస్ గ్రేడ్ బి కి పదోన్నతి కల్పించడానికి ఒక సారి అవకాశం కల్పించాలని నిర్ణయం తీసుకోబడిందని తెలిపారు. సంస్థను విశ్వాసంలోకి తీసుకుని వీలైనంత త్వరగా మెడికల్ అటెండెంట్ రూల్ లో అవసరమైన సవరణలు చేయడం గురించి చర్చించి, తక్షణమే చర్యలు తీసుకుంటామని యాజమాన్యం హామీ ఇచ్చిందని తెలిపారు. రిటైర్డ్ ఉద్యోగులకు ఇస్తున్న పన్నెండు వేల రూపాయల (రూ.12,000) సెటిల్లింగ్ అలవెన్స్‌ను రూ.15,000కి పెంచడానికి యాజమాన్యం సిద్ధంగా ఉంది, అయితే దానిని కనీసం రూ.20,000కి పెంచాలని సంస్థ కోరింది తదుపరి సమావేశంలో ఆదేశాలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. నిబంధనల ప్రకారం, 7/8 సంవత్సరాలు పూర్తయిన తర్వాత నిర్ణీత తేదీ నుండి ఎస్ఎల్పి అమలు చేయుటకు చర్యలు తీసుకోవాలని చేసిన డిమాండ్ మేరకు తదుపరి సమావేశంలో నిర్ణయిస్తామని తెలిపారు. సాధారణ కార్మికులందరినీ ఎంపిక చేయడానికి బదులుగా కేటగిరి -1 నుండి -2కి పదోన్నతి కల్పించాలని, 2017 జనవరి 1 నుండి చెల్లించాల్సిన గ్రాట్యుటీ మొత్తాన్ని రూ. 20 లక్షలకు పరిమితం చేయాలనే డిమాండ్‌పై, యాజమాన్యం వివరణాత్మక విచారణను నిర్వహించి, తదుపరి సమావేశంలో సమాచారాన్ని తెలియజేస్తుందని తెలిపారు. రూ.10,000 కంటే ఎక్కువ పింఛను పొందే వారిపై ఆధారపడిన తల్లిదండ్రులకు వారి అనారోగ్య చికిత్సకు వైద్య సదుపాయాలు కల్పించాలి, మెడికల్ రిఫరల్ విషయంలో, పెన్షన్‌ను ఆదాయంగా పరిగణించకుండా, వైద్య సదుపాయాలు కల్పించాలి సంస్థ ద్వారా, తదుపరి సమావేశంలో తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చానారని తెలిపారు. నర్సింగ్ డ్రెస్ అలవెన్స్ సంవత్సరానికి 4500/- కి పెంచాలి మరియు తదుపరి సమావేశంలో తగిన నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. మైనింగ్‌లో పనిచేస్తున్న అనియంత్రిత సర్టిఫికేట్ కలిగి ఉన్న ఉద్యోగులకు నాన్-ఆఫీసర్ కేడర్ నుండి ఆఫీసర్ కేడర్ వరకు ప్రమోషన్ ప్రయోజనాలను అందించాలనే డిమాండ్‌ను లేవనెత్తడంపై, టెక్నికల్ డైరెక్టర్ కమిటీ సమావేశంలో చర్చించిన తర్వాత తగిన సానుకూల నిర్ణయం త్వరలో తీసుకోబడుతుందని తెలిపారు. మెకానికల్/ఎలక్ట్రికల్ ఫోర్‌మెన్ మరియు క్వాలిటీ కంట్రోల్ ఉన్నవారికి గ్రేడ్ సిలో ప్రమోషన్ యొక్క ప్రయోజనాన్ని ఇవ్వాలని నిర్ణయించబడిందని తెలిపారు. లివర్ సోరియాసిస్ వ్యాధిని ఇతర తీవ్రమైన వ్యాధుల మాదిరిగానే స్పెషల్ లైవ్స్ మరియు సిఆర్ఎంఎస్ - ఎన్ఈ పథకంలో త్వరలో చేర్చాలని నిర్ణయించినారని తెలిపారు.బొగ్గు పరిశ్రమలో పనిచేస్తున్న శాశ్వత కార్మికులకు కాంట్రాక్ట్ కార్మికులకు కార్పోరేట్ శాలరీ ప్యాకేజీ పథకం కింద, సింగరేణి మాదిరిగా కోల్ ఇండియా ఉద్యోగులకు రూ. 1 కోటి మరియు కాంట్రాక్ట్ కార్మికులకు ప్రమాదం జరిగితే రూ. 40 లక్షల బీమా ప్రయోజనం అందించాలని చేసిన డిమాండ్ మేరకు అమలు చేస్తామని త్వరలోనే ఆదేశాలు జారీ చేస్తామని తెలిపినట్లు యాదగిరి సత్తయ్య, స్టాండర్డ్ డైజేషన్ కమిటీ సభ్యులు, అధ్యక్షులు సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ బిఎంఎస్ తెలిపారు.

# కాంగ్రెస్ వాళ్లు తెలంగాణ ద్రోహులు

- తెలంగాణ సంస్కృతిపై మరోసారి దాడి చేసే ప్రయత్నం
- విజయోత్సవాల్లో ఎక్కడా తెలంగాణ సంస్కృతి కనిపించలేదు
- మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి విమర్శ



హైదరాబాద్, డిసెంబర్ 10 (జనంసాక్షి) : కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక తెలంగాణ సంస్కృతిపై మరోసారి దాడి చేసే ప్రయత్నం జరుగుతోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి విమర్శించారు. నిన్న విజయోత్సవాల్లో తెలంగాణ సంస్కృతి కనిపించలేదన్నారు. నిన్న కనీసం ఏ ఒక్కరిలోనైనా ఉద్యమ భావోద్వేగాలు కనిపించాయా? ఈ సంబరాల్లో ఎవరైనా జై తెలంగాణ అని నినదించారా? అని ప్రశ్నించారు. ద్రోహుల చెంత చేరి తెలంగాణ తల్లికి మోసం చేయవద్దన్నారు. పార్టీ గుర్తు ప్రచారం కోసం కాంగ్రెస్ తల్లిని ఆవిష్కరించారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ వాళ్లు తెలంగాణ ద్రోహులు... తల్లి పాలు తాగి రొమ్ము గుద్దడమనే సామెతకు వారసులని జగదీశ్ రెడ్డి విమర్శించారు. తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ సందర్భంగా అక్కడ పెట్టిన పాట ఏమిటని ప్రశ్నించారు. కాంగ్రెస్ వారిని నిలువెత్తున చీల్చినా... వారి రక్తంలో ఎక్కడా తెలంగాణ ఆత్మ కనిపించదన్నారు.తెలంగాణ చరిత్రను పాతాళానికి తొక్కేస్తున్నారని ఆరోపించారు. తెలంగాణ యాసను విలన్ భాషలా... 'తెలంగాణ' అంటేనే అసహ్యించుకునే ఒక పదంలా, శాసనసభలో 'తెలంగాణ' అనే మాటనే నిషేధించే స్థాయికి వెళ్లారని కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డారు. అప్పట్లో ఏదో మత్తులో పడి తెలంగాణను ఏపీలో కలిపారని, ఇప్పుడు కూడా వనరులను దోచుకునే మత్తులో పడి తెలంగాణను నామరూపాలు లేకుండా చేసే ప్రయత్నాలు జరుగుతున్నాన్నారు.

# సిద్దిపేటలో తిరుమల శ్రీవారి ఆలయం నిర్మించండి

- టీటీడీ ఛైర్మన్‌కు హరీష్‌రావు వినతి



హైదరాబాద్,డిసెంబర్ 10 (జనంసాక్షి) : తెలుగు ప్రజలంతా కలియుగ ప్రత్యక్ష దైవంగా కొలిచే తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం.. త్వరలోనే సిద్దిపేట లో కొలువు దీరనుందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు తెలిపారు. మంగళవారం (డిసెంబర్ 09న) తిరుపతి వెళ్లిన హరీశ్ రావు టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడిని కలిశారు. సిద్దిపేట పట్టణంలోని కోమటి చెరువు ప్రాంతంలో తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర దేవాలయ నిర్మాణం చేపట్టాలని కోరారు. వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణం కోసం కోమటి చెరువు ప్రాంతంలో ఇప్పటికే.. 5 ఎకరాల 10 గుంటల స్థలాన్ని మంజూరు చేశామని టీటీడీ ఛైర్మన్‌తో హరీశ్‌రావు తెలిపారు. గతంలోనే టీటీడీకి చెందిన ఇంజనీరింగ్ అధికారులు కోమటి చెరువు ప్రాంతంలో పర్యటించి ఆలయ నిర్మాణానికి కేటాయించిన స్థలాన్ని పరిశీలించారని బీఆర్ నాయుడికి తెలిపారు. అందులు అనుగుణంగానే ఆలయ నిర్మాణ నమునా, డిజైన్లను కూడా రూపొందించారని వివరించారు. తిరుపతి వెంకటేశ్వర స్వామిని తెలుగు ప్రజలంతా ఎంతో ఇష్టంగా కొలుస్తారని.. ఇలవేల్పుగా భావిస్తారని తెలిపారు. అలాంటి శ్రీవారి ఆలయం సిద్దిపేటలో నిర్మించడం గొప్ప అదృష్టమని హరీశ్‌రావు చెప్పుకొచ్చారు.వచ్చే టీటీడీ బోర్డు మీటింగ్‌లో సిద్దిపేటలో వెంకటేశ్వర దేవాలయ నిర్మాణానికి ఆమోదం తెలిపేలా చొరవ తీసుకోవాలని హరీష్ రావు విజ్ఞప్తి చేశారు. కాగా.. ఆలయ నిర్మాణ పనుల శంకుస్థాపనకు ముఖ్య అతిథిగా బీఆర్ నాయుడినే రావాల్సిందిగా హరీష్ రావు కోరారు. అందుకు టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు సానుకూలంగా స్పందించారు. వెంటనే చీఫ్ ఇంజనీర్ అధికారి, సంబంధిత అధికారులను పిలిచి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. దీంతో.. సిద్దిపేటలో త్వరలోనే.. తిరుమల తిరుపతి వేంకటేశ్వరుడు కొలువుదీరనున్నాడన్న మాట.కాగా.. తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో.. తెలుగు రాష్ట్రాల్లోని పలు ప్రాంతాల్లో తిరుమలేశుని దేవాలయాలు నిర్మించటమే కాకుండా పాడుబడిపోతున్న ప్రముఖ పుణ్యక్షేత్రాలను పునరుద్ధరించే బృహత్కార్యాన్ని చేపట్టిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగానే.. సిద్దిపేటలో కూడా టీటీడీ ఆలయాన్ని నిర్మించేందుకు గతంలోనే ప్రతిపాదన చేశారు. అందుకు కావాల్సిన స్థలాన్ని కూడా కేటాయించటం.. దాన్ని టీటీడీ ఇంజనీరింగ్ అధికారులు పరిశీలించటం, డిజైన్లు కూడా ఫైనల్ చేయటం జరిగిపోయాయి. అయితే.. తెలంగాణ, ఏపీల్లో ప్రభుత్వాలు మారటం, టీటీడీ బోర్డు కూడా మారిపోవటంతో.. ఈ నిర్మాణ పనులు పట్టాలెక్కలేదు. దీంతో.. హరీష్ రావే మరోసారి టీటీడీ ఛైర్మన్ దృష్టికి తీసుకెళ్లటం గమనార్హం.

# గ్రూప్-2 పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి

- రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 10 (జనంసాక్షి): తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్-2 పరీక్ష కోసం జిల్లాలో పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశం మందిరంలో పోలీస్ నోడల్ అధికారులు, అన్ని శాఖ అధికారులతో డిసెంబర్ 15,16 తేదీల్లో జరిగే గ్రూప్-2 పరీక్ష నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 15న రెండు పేపర్లు ఉంటాయని, ఉదయం 10 గంటల నుండి 12:30 గంటల వరకు మొదటి పేపర్ ఉంటుందని మధ్యాహ్నం 3.00 గంటల నుండి సాయంత్రం 5:30 గంటల వరకు రెండో పేపర్ నిర్వహించడం జరుగుతుందని, రెండోవ రోజు 16న రెండు పేపర్లు ఉంటాయని, ఉదయం 10 గంటల నుండి 12:30 గంటల వరకు మొదటి పేపర్ ఉంటుందని మధ్యాహ్నం 3.00 గంటల నుండి సాయంత్రం 5:30 గంటల వరకు రెండో పేపర్ నిర్వహించడం జరుగుతుందని మొత్తంగా రెండూ రోజుల పాటు నాలుగు పేపర్లు ఉంటుందని తెలిపారు. అభ్యర్థులను పరీక్షకు ఉదయం 8.30 గంటల నుండి 9:30 గంటల వరకు పరీక్ష కేంద్రాల్లో అనుమతిస్తారని, 9.30 గంటల తర్వాత గేట్లు మూసి వేయబడుతాయని, ఆలస్యంగా వస్తే అభ్యర్థులను అనుమతించరని తెలియజేస్తారు. పోలీస్ నోడల్ అధికారులు,చీఫ్ సూపరిండెంట్లు, డిపార్ట్మెంట్ అధికారులు తమ విధులను సక్రమంగా నిర్వహించాలని కోరారు. ఈ గ్రూప్-2 పరీక్షకు జిల్లాలో 90 పరీక్షా కేంద్రాల్లో 56883 మంది అభ్యర్థులు రాస్తున్నారని తెలిపారు. ఫ్లయింగ్ స్క్వాడ్స్, ఐడెంటిఫికేషన్ అధికారులు, శాఖాపరమైన అధికారులు, నోడల్ అధికారులు చేయాల్సిన పనులపై అదనపు కలెక్టర్ వివరించారు. పరీక్ష కేంద్రంలో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సూచనల ప్రకారం అభ్యర్థులు వ్యవహరించాలని, మొబైల్ ఫోన్స్ ఎలక్ట్రానిక్స్ వస్తువులతో రాకూడదని,పరీక్షలు జరుగు కేంద్రాల వద్ద 144, సెక్షన్ విధించి, రక్షణ చర్యలు తీసుకుని ఆ ప్రాంతంలో జిరాక్స్ సెంటర్లను మూసివేయడం జరుగుతుందని తెలిపారు. పరీక్షా కేంద్రాలలో విద్యుత్ సదుపాయం సరిచూసుకోవాలని, టాయిలెట్స్, త్రాగునీరు, అన్ని మౌలిక వసతులు కల్పించాలని సంబంధిత సెంటర్ నిర్వాహకులకు సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్, నోడల్ అధికారులు, రీజినల్ కోఆర్డినేటర్లు, రూట్ ఆఫీసర్లు,వివిధ నోడల్ అధికారులు, డిపార్ట్మెంట్ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రుణమాఫీ పేరుతో రైతులను నిండా ముంచిన కాంగ్రెస్ దోకా సర్కార్

- మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



పర్వతగిరి డిసెంబర్ 10 (జనం సాక్షి) : రుణమాఫీ పేరుతో రైతులను కాంగ్రెస్ సర్కారు నిండా ముంచిందని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు.వరంగల్ జిల్లా పర్వతగిరి మండల కేంద్రంలోని ఐఓబీ, పిఎన్‌బీ, డిసిసిబి బ్యాంక్‌లకు మాజీ మంత్రి ఎర్రబెల్లి స్వయానా వెళ్లి తమ శాఖ రుణమాఫీ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఐఒబి పరిధిలో రైతులు 450 మంది రైతులు పెండింగ్ లో ఉండగా కేవలం 22 మందికి మాత్రమే క్లియరెన్స్ వచ్చింది అని బ్యాంకు సిబ్బంది తెలిపారు. పిఎన్‌బీ బ్యాంక్ లో 456 మంది రైతులకి 356 మందికే మాఫీ అయ్యాయి అని బ్యాంక్ అధికారులు తెలిపారు. డిసిసిబి బ్యాంకులో 4000 రైతులకు 25 కోట్లు ఋణం ఉండగా కేవలం 14 కోట్లు మాత్రమే మాఫీ అయ్యాయి అని బ్యాంక్ అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ. - రైతు రుణమాఫీ అంటూ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో రైతన్నలను మోసగించడం తప్ప ఆచరణలో మాత్రం అమలు చేయలేదని అన్నారు రైతుబంధుకు రాం..రాం.. చెప్పి రైతు రుణమాఫీ పేరుతో అనేక ఆంక్షలు విధించి రైతులను అరిగోస పెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని రైతన్నలకు సూచించారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గంటకో మాట, పూటకో మాట రోజుకో మాట మాట్లాడుతూ ప్రజా పాలన పేరుతో హామీలు ఇచ్చి రైతులను, ప్రజలను,సబ్బండ వర్గాలను మోసగిస్తున్నాడని అన్నారు. కనీసం అవగాహన లేకుండా ముఖ్యమంత్రి,మంత్రులు తలా తోక లేకుండా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని అంధకారంలోకి నెట్టివేస్తున్నారని దుయ్యబట్టారు. రాష్ట్రంలో సాగునీరు,తాగునీరు లేకుండా తెలంగాణ రాష్ట్రంను ఆగం చేస్తున్నారనిమండిపడ్డారు.రుణమాఫీ కానీ రైతులకు భారత రాష్ట్ర సమితి పక్షాన అం డగా నిలబడుతుందని రైతులకు హామీ ఇచ్చారు.మాజీ మంత్రి వెంట ప్రజ ప్రతినిధుల పార్టీ నాయకులు రైతులు ఉన్నారు.

# మహిళలకు లాడ్లీ బహనా యోజన కింద ఏటా రూ.15 వేలు

- నేడు లబ్ధిదారుల 19వ విడుత ఖాతాల్లోకి జమ

న్యూఢిల్లీ,డిసెంబర్10 (జనంసాక్షి) : మహిళల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రకరకాల పథకాలు ప్రవేశపెడుతూ ఉంటాయి. ఈ క్రమంలోనే నెల నెలా అకౌంట్లలో డబ్బులు జమ చేస్తూ ఉంటారు. ఈ నేపథ్యంలోనే లాడ్లీ బహనా యోజన కింద మహిళలకు ఏటా రూ.15 వేలు జమ చేస్తోంది. ఈ నేపథ్యంలోనే ఈ లాడ్లీ బహనా యోజనలో భాగంగా 19వ ఇన్‌స్టాల్‌మెంట్ కింద రేపు లబ్ధిదారుల ఖాతాల్లోకి డబ్బులు జమ చేయనున్నారు. మధ్యప్రదేశ్‌లో అధికారంలో ఉన్న మోహన్ యాదవ్ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం.. మహిళల కోసం లాడ్లీ బహనా యోజన పథకాన్ని అమలు చేస్తోంది. ఈ పథకం కింద లబ్ధిదారులైన మహిళల ఖాతాల్లో నెలకు రూ.1250 జమ చేస్తోంది. మొత్తంగా ఒక్కో మహిళకు ఏడాదికి రూ.15 వేలు అందిస్తోంది. ఈ క్రమంలోనే తాజాగా లాడ్లీ బహనా యోజన 19వ ఇన్‌స్టాల్‌మెంట్ కింద రేపు మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్.. డబ్బులు అకౌంట్లలో వేయనున్నారు. ఈ సందర్భంగా అర్హులైన మహిళలు.. తమ ఖాతాల్లో డబ్బులు పడ్డాయో లేదో తెలుసుకునేందుకు వెబ్‌సైట్‌లో చెక్ చేసుకోవాలని మధ్యప్రదేశ్ ప్రభుత్వ అధికారులు చెబుతున్నారు. డిసెంబర్ 11వ తేదీన జన్ కళ్యాణ్ పర్వ్ ప్రారంభించనున్న సీఎం మోహన్ యాదవ్.. లాడ్లీ బహనా యోజన 19వ విడత డబ్బులు విడుదల చేయనున్నారు.లాడ్లీ బహనా యోజన కింద ప్రతీ మహిళకు నెలకు రూ.1250 చొప్పున ఏడాదికి రూ.15వేలు అందనున్నాయి. ఆధార్ కార్డుతో లింక్ అయిన బ్యాంక్ అకౌంట్‌లో నేరుగా డబ్బులు జమ చేయనున్నారు. 2023 జూన్ నుంచి మధ్యప్రదేశ్‌లో మహిళలకు ఆర్థికంగా స్వతంత్ర్యంగా తమ కాళ్ల మీద తాము నిలబడేందుకు, వారి పిల్లలకు నాణ్యమైన పోషకాహారాన్ని అందించేందుకు గానూ బీజేపీ ప్రభుత్వం ఈ లాడ్లీ బహనా యోజనను ప్రవేశపెట్టింది. లాడ్లీ బహనా యోజన కింద ప్రభుత్వం నుంచి నేరుగా సాయం పొందేందుకు లబ్ధిదారులు తప్పనిసరిగా మధ్యప్రదేశ్‌కు చెందినవారు అయి ఉండాలి. మహిళలకు పెళ్లి అయి ఉండాలి. భర్త చనిపోయిన మహిళలు, విడాకులు తీసుకున్న వారు, ఒంటరి మహిళలలు ఎవరైనా ఈ లాడ్లీ బహనా యోజనకు అప్లై చేసుకోవచ్చు. ఇక మహిళల వయసు.. 21 ఏళ్ల నుంచి 60 ఏళ్ల లోపు ఉండాలని మధ్యప్రదేశ్ ప్రభుత్వం నిబంధనలు పెట్టింది.

# లాంఛనంగా సీఎం కప్ పోటీలు ప్రారంభం

- సిటీ స్టేడియంలో ప్రారంభించిన ప్రజాప్రతినిధులు అధికారులు



వరంగల్ ప్రతినిధి డిసెంబర్ 10(జనం సాక్షి) : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సీఎం కప్ క్రీడా పోటీలను వరంగల్ నగర పరిధిలో ఓ సిటీ స్టేడియంలో అధికారులు ప్రజాప్రతినిధులు లాంఛనంగా ప్రారంభించారు. వరంగల్ జిల్లా పరిధి లో ప్రభుత్వ ఆదేశాల మేరకు సీఎం కప్ పోటీలను ప్రారంభించినట్లు పోటీల బాధ్యులు కాశీబుగ్గ డిప్యూటీ కమిషనర్ కృష్ణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కప్ నిర్వహణలో భాగంగా అర్బన్ లెవెల్ స్థాయిలో వరంగల్ ఖిలా వరంగల్ మండలాలకు సంబంధించి క్రీడా పోటీలను ప్రారంభించుకోవడం జరిగిందని మూడు రోజులపాటు రెండు మండలాల స్థాయిలో గురువారం వరకు మూడు రోజులపాటు వివిధ క్రీడాంశాలలో క్రీడలను నిర్వహించుకోవడం జరుగుతుందని క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించి పోటీలు విజయవంతం కావడానికి సహకరించాలని డిప్యూటీ కమిషనర్ తెలిపారు. క్రీడా పోటీలలో ప్రారంభ రోజైన మంగళవారం ఖో-ఖో వాలీబాల్ క్రీడాంశాలలో పోటీలు ప్రారంభం అయ్యాయి. క్రీడాకారుల్లో ఉత్తేజాన్ని పెంపొందించడానికి ప్రజాప్రతినిధులు ఖో-ఖో వాలీ బాల్ క్రీడాంశాల్లో పాల్గొని అలరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు చింతాకుల అనిల్ గుండు చందన పూర్ణ చందర్ అరుణవిక్టర్ సిఎంహెచ్ఓ డా.రాజారెడ్డి డిఎఫ్ఓ శంకర్ లింగం ఇన్చార్జి సిపి రవీందర్ రాడేకర్ ఎంహెచ్ఓ డా. రాజేష్ ఎంఈఓలు పీడీలు తదితరులు పాల్గొన్నారు


# వెంటరాని ఆస్తుల కోసం ఆరాటం

*ఇటీవల ప్రముఖ నటుడు మోహన్ బాబు ఇంటిలో కొడుకు మనోజ్ తో గొడవ, పోలీస్ స్టేషన్ దాకా వెళ్లడం చూసిన వారికి మానవ, రక్త సంబంధం కు మించింది, ఆస్తులు, డబ్బే అనేది స్పష్టంగా కనిపిస్తుంది.డబ్బు, ఆస్తుల విషయం లో వారు ఎంత పెద్ద వారు, చిన్నవారు అనేది ఇక్కడ లేదు, కనిపించదు! మనిషి వెంట రాని ఆస్తులు, డబ్బు కోసం ఆరాటం, పోరాటం, కక్కుర్తి పెరిగి పోయింది. ఆశ పెరిగింది.*



ఎండి.మునీర్
సీనియర్ జర్నలిస్ట్, విశ్లేషకులు
9951865223

ఎలాంటి చర్యలకు అయినా పాల్పడడానికి వెనుకాడక పోవడం, ఎదుటి వారితో పోల్చుకోవడం, ఎక్కువ అయిపోయింది. వక్రమార్గాలలో పయనిస్తున్నారు. ఇదంతా వెరసి కుటుంబం మీద ప్రభావం పడుతున్నది. తల్లి, దండ్రుల మీద ఫ్రస్టేషన్ లో కోపం చూపుతున్నారు. ఆస్తుల లొల్లి అలాగే మొదలు అవుతుంది. సింగరేణి ప్రాంతం లో నైతే, ఇద్దరు కొడుకులు ఉంటే వారిలో ఒకరికి డిపెండెంట్ ఉద్యోగం ఇస్తే,మరో కొడుకుకు డబ్బులు ఇవ్వాల్సిందే. ఒక సింగరేణి మాత్రమే కాదు,







ఇతర ప్రభుత్వ విభాగాల్లో పని చేసే కుటుంబాల్లో ఇదే పరిస్థితి ఉన్నది అంటే అతిషయోక్తి కాదు. నిజానికి ఆస్తుల తగదాలు అమానవీయంగా ఉంటున్నాయి. తల్లి, తండ్రులను తీవ్ర మానసిక క్షోభకు గురి చేస్తున్నారు. అవమానాలకు గురి చేస్తున్నారు. ఇందులో ఒంటరి తండ్రుల పరిస్థితి మరీ దీనంగా ఉంటున్నది.భార్య చనిపోయిన తర్వాత, అమె ప్రాధాన్యత ఎంతో స్పష్టంగా కనిపిస్తున్నది!తల్లి, తండ్రులను కొందరు అనాధ ఆశ్రమం కు పంపిస్తుండగా, మరి కొందరు తల్లి, తండ్రులు వారే స్వచ్ఛందంగా అనాధ ఆశ్రమాలకు వెళ్లి పోతున్నారు. మనిషి స్వార్థం, కక్కుర్తి, ఇప్పుడు మనిషి లోని మానవత్వం ను మాయం చేసి, రాక్షసత్వం ను నింపుతున్నది!నటుడు మోహన్ బాబు అయినా, ఇంకా ఎవరూ అయినా కుటుంబం ను అస్తి తగాదాలు చిన్నా భిన్నం చేస్తున్నాయి. మనిషి తనం ను భూ స్థాపితం చేస్తున్నాయి. మానవ సంబంధంలను మింగేస్తున్నాయి. రక్త సంబంధాలను లేకుండా చేస్తున్నాయి.

**కొట్లాటలు, హత్యలు అస్తి కోసమే**

కొట్లాటలు, హత్యలు వరకు విషయం వెళుతున్నది. మన ఉమ్మడి రాష్ట్రం లోనే చూస్తే ఆస్తుల కొట్లాటల కేసులు లక్షల్లో ఉంటాయి. పోలీస్ స్టేషన్స్ లో, కోర్ట్ లలో కూడ భారీగా ఆస్తుల కేసులు ఉంటాయి. ఇక గల్లీ పంచాయితీ లు ప్రతీ రోజు జరుగుతూనే ఉంటాయి. గతంలో ఇలాంటి గొడవలు ప్రముఖ నటులు, ఏపీ మాజీ సీఎం ఎన్టిఆర్ మరణించినపుడు కూడ ఆస్తుల లొల్లులు చూసాము. నాకు తెలిసి చాలా మంది ప్రముఖ రాజకీయ నేతల కుటుంబాలలోనూ ఇదే పరిస్థితి నిత్యం కనిపిస్తూనే ఉంటుంది. నిజానికి అన్న, దమ్ములకు, లేదా కొడుకు, కోడళ్లకు, బిడ్డలకు ఏమి తక్కువ ఉండదు, కాని ఒకరికన్నా, మరొకరికి ఎక్కువ, తక్కువ అనేదే అసలు లొల్లి. వీరికన్నా దినమంతా కష్టపడి,బుక్కెడంత బువ్వ తమ కష్టార్జితంతో తిని,షెల్టర్ లేక పేవ్మెంట్ల ల మీద, పూరి గుడిసెల్లో గాఢంగా నిద్రపోయే వారే గొప్పోళ్ళు, వారికి ఆస్తుల చీకు చింతలు ఉండవు! ఆస్తుల పంపిణి పంచాయితీ ఉండదు.ప్రశాంతంగా వారి జీవితం కొనసాగుతుంది.

**తల్లితండ్రులను పంచుకుంటున్నారు**

అస్తి హక్కులు అంటూ, నాకింత, నీకింత అంటూ ఆస్తులు పంచుకున్నట్లు, వృద్ధాప్యం లో తల్లి, తండ్రులను విడదీసి, ఒక నెల నీ దగ్గర అమ్మ, నీ దగ్గర నాన్న అంటూ షిఫ్ట్ ల పద్దతిలో వారికింత అన్నం పెట్టి చూసుకోడానికి కూడ ఇబ్బంది పడే వారు ఉన్నారు. తల్లి, తండ్రులు గోసపడలేక, దశాబ్దాలు గా కలిసి ఉన్న ప్రాణాలు విడిపోలేక, ఏదో ఒక షెల్టర్ లో కలిసి ఉండి, కూలి, నాలి, వాచ్మెన్ పనులు చేసుకుంటూ జీవిస్తున్న వారు సమాజం లో బోలెడు మంది ఉన్నారు.అప్పర్ మిడిల్ క్లాస్, మిడిల్ క్లాస్ కుటుంబాలలో ఇలాంటి వి కనిపిస్తాయి.

**అన్నింటికీ మూలం వెంట రాని అస్తి**

దీనికి అంతటికి మూలం మనిషి ఊపిరి విడిచినపుడు వెంట బెట్టుకు పోలేని ఆస్తులు, డబ్బు ఒక్కటే. అనేది స్పష్టం. ఈజీ మనీ సంపాదనకు నేటి యువత ఎక్కువ ప్రాధాన్యతను ఇవ్వడం, దానికోసం

**అస్తి గొడవలకు ఎవరూ అతీతం కాదు**

అస్తి గొడవలకు ఎవరూ అతీతం కాదు, అనే విధంగా రోజు రోజు కూ పరిస్థితులు నెలకొంటున్నాయి. గతంలో మనం చూసాము, బీజేపీ ప్రముఖ నేత ప్రమోద్ మహాజన్ ను స్వంత తమ్ముడే కాల్చి చంపడానికి అస్తులే కారణంఅయ్యాయి. విడాకులు, మళ్ళీ పెళ్లిళ్లు, లాంటి సమస్యలు, విషయాలకు కూడ అస్తి తాగాదాలే ఎక్కువ శాతం దాగి ఉంటాయి. పైసా హి పరమాత్మ హొగయా భాయ్. అందులో అసలు మనిషి గోల్ మాల్ అయిపోతున్నాడు. అందుకే మనిషి రేపు చచ్చి పోయాక మూడు తొవ్వల దగ్గర శవం దింపి చెవిలో పిలిచే ఒక సంప్రదాయం ఉంది.బతికి ఉంటే లేస్తాడు అనే ఆశ. అయితే ఇలా డబ్బు పిచ్చి ఉన్న వాళ్ళ చెవులో పిలిచే బదులు, ముక్కు కాడ నోట్ల కట్ట పెడితే ఆ వాసనకు లేస్తారేమో ఒక సారి చూడాలి. అంత ఆస్తుల పిచ్చి వద్దు. చస్తే నీ వెంట రాని డబ్బు, ఆస్తుల కోసం వేంపర్లాడకు ఓ మనిషి.

# దళిత, దీన జన బాంధవుడు భాగ్యరెడ్డి వర్మ



స్వాసంత్రోద్యమ సమయంలో లండన్‌లో జరిగిన రెండో రౌండు టేబుల్ సమావేశంకు నిమ్న జాతుల తరుపున ఒక ప్రతినిధిని పంపాలనీ నిర్ణయించారు. దానికోసం అఖిల భారత నిమ్న జాతుల రాజకీయ మహా సభను ఏర్పరిచారు. ఈ సభ అంబేద్కర్‌ని దళిత ప్రతినిధిగా నిర్ణయించి లండన్‌కు పంపింది. ఆ సభకు అధ్యక్షత వహించిన వారే భాగ్యరెడ్డి వర్మ. వీరు డా.బి.ఆర్.అంబేద్కర్ కంటే ముందుగానే దళిత జనోద్ధరణకు నడుం బిగించినవారు, దళితుల అభ్యున్నతికై తన జీవిత సర్వస్వంను వినియోగించిన వాడు మాదరి భాగ్యరెడ్డి వర్మ. పేరు చివర చూడగానే ఏ అగ్రకులంకు చెందినవారో అనుకుంటారు కానీ భాగ్యరెడ్డి మాల ఉపకులంకు చెందిన వారు.

భాగ్యరెడ్డి వర్మ తల్లిదండ్రులు రంగమ్మ, వెంకటయ్యలు. భాగ్యరెడ్డి తండ్రీ చిన్నతనంలోనే మరణించడంతో తల్లి ఐదుగురు సంతానం పోషించుటకు చిన్న కిరాణం కొట్టు నడిపేవారు. భాగ్యరెడ్డి అసలు పేరు భాగయ్య. వీరి తల్లిదండ్రులు ఒక శైవ గురువును పూజించేవారు. వారి ద్వారా భారత, రామాయణాలలో వేదాలలో ఎక్కడా పంచములు అనే పదం లేదనీ, ఆర్యుల వలన ఈ పదం వచ్చిందనీ తెలుసుకున్నారు. రెడ్డి అంటే పాలకులు అనీ, దళితులే తొలి పరిపాలకులు అనీ తెలుసుకున్నారు. అందుకే రెడ్డి పదంను భాగయ్య తన పేరుకు ముందు చేర్చుకున్నారు. పేదరికంలో ఉన్న భాగ్యరెడ్డి వర్మను గోవాకు చెందిన లాయర్ దోసా శాంటోస్ ఆదరించి తన ఇంటి భాద్యతలను భాగ్యరెడ్డి కీ అప్పగించాడు. భాగ్య రెడ్డి కీ 18 ఏండ్ల వయస్సులో లక్ష్మీవరితో వివాహం జరిగింది. వృత్తిరీత్యా విద్యుచ్ఛక్తి శాఖలో వైర్ మ్యాన్‌గా పనిచేశాడు.ఆ తర్వాత జీవన్ రక్షా మండలికి చెందిన లాల్జీ మేఘాజీ భాగ్యరెడ్డిని ప్రచార కుడిగా నియమించి నెలకు అరవై రూపాయల జీతం ఇచ్చారు.

**జగన్ మిత్ర మండలి :** దళితుల కోసం 1906లో జగన్ మిత్ర మండలిని స్థాపించారు. ఇది బాలికల విద్య కు కృషి చేసింది. 1910 లో ఈ మండలి ఈసామియా బజారులో తొలి ప్రాథమిక పాఠశాలను స్థాపించారు. ఇదే ఆ తర్వాత 26 పాఠశాలలుగా విస్తరించింది. భాగ్యరెడ్డి వర్మ మొదట మాంసహారీ నే. కానీ ఒకరోజు విజయదశమి రోజున బలి ఇచ్చిన గొర్రెను చూసీ ఆయన ఎంతో కలత చెందాడు. ఆనాటి నుంచి ఆయన శాఖహారిగా మారాడు. వీరు ప్రారంభించిన జగన్ మిత్ర మండలిలో సభ్యత్వం కోరే వారు మద్యమాంసాలు సేవించకూడాదనీ, పోగ తాగకూడదనే నిబంధనలు అమలు చేశారు.

**మాన్య సంఘం :** మాన్య సంఘంను 1921లో ఆది హిందు సోషల్ సర్వీస్ లీగ్ గా మార్చారు. మాన్య సంఘం ద్వారా పోరాటం చేసి మాల, మాదిగ, థెర్, చమర్ కులాలను ఆది హిందువులుగా నిజాం రాజు చేత ఆమోదింపచేసాడు.

**ఆది పంచమ సభ :** 1917 నుంచి 1938 వరకు ఆది ఆంధ్ర మహా సభలు జరిగాయి. 1917లో బెజవాడ ఆంధ్ర దేశ మొదటి పంచమ సదస్సు భాగ్యరెడ్డి వర్మ అధ్యక్షతన జరిగింది. ఈ సభలో పంచమ శబ్దాన్ని ఖండించారు. దీనిలోనే ఆది పంచమ మహాసభగా మార్చారు. భాగ్యరెడ్డి వర్మ దక్కన్ మానవత సంఘంకు కార్యదర్శిగా పని చేశారు. సామాజిక భావనతో పంచాయితీ వ్యవస్థను మొహల్లా పంచాయతీ అనే సంస్థ ద్వారా సంస్కరించే ప్రయత్నం చేశారు. దీనికి కోత్వాల్ రాజా బహదూర్ వెంకట్రామిరెడ్డి మద్దతుగా నిలిచారు. ఇది ఎన్నో వివాదాలను పరిష్కరించింది. కానీ ఇది ఎక్కువ కాలం నిలబడలేదు. దివాన్ బహదూర్ ఎస్.ఆర్.మలని స్థాపించిన జీవ రక్షా జ్ఞాన ప్రచారక మండలిలో కార్య నిర్వహక కార్యదర్శిగా ఉండేవారు భాగ్యరెడ్డి. 1915లో సంఘ సంస్కార నాటక మండలి ని స్థాపించి 3 - నాటకాలను వెలువరించారు.

**ఆర్య సమాజం :** 1913లో ఆర్య సమాజ నాయకుడిగా బాజీ కృష్ణరావు పండితుడు వీరికి ఆర్య సమాజ దీక్షను ఇచ్చి యజ్ఞోపవీతం ధరింప చేసి వర్మ అనీ బిరుదు ఇచ్చారు. ఆర్య సమాజంలో పనిచేసిన వర్మ హిందువు లను ఇస్లాం మతంలోకి మార్చడాన్ని వ్యతిరేకించారు. మొదట ఆర్య , బ్రహ్మ సమాజంలో కార్యకర్తగా పనిచేసిన భాగ్య రెడ్డి ఆ తర్వాత బౌద్ధ మతంలో చేరారు.

**పత్రికా నిర్వహణ :** భాగ్యరెడ్డి వర్మ భాగ్యనగర్ అనే పత్రికను నడిపారు. భాగ్యనగర్ పత్రిక లభ్య పత్రులు నాలుగో అయిదో మాత్రమే లభ్యమవుతున్నాయి. వీటిని కుసుమ ధర్మన్న గారి వద్ద ఉండేవి. తర్వాత ఆ పత్రులు అగ్ని ప్రమాదంలో కాలిపోయి వుండవచ్చనీ భాగ్యరెడ్డి జీవిత చరిత్రను రాసిన భాగ్యరెడ్డి కుమారుడు ఎం.బి.గౌతమ్ అభిప్రాయపడ్డారు.మంగిపూడి వెంకటశర్మ నిరుద్ధ భారతం (1917) లోని పద్యాలు మరియు తల్లాప్రగడ సూర్యనారాయణ రావు హేలవతి నవల సీరియల్‌గా ఈ భాగ్యనగర్ పత్రిక లోనే ప్రచురితం అయ్యాయి.భాగ్యనగర్ పక్ష పత్రిక లోనే వెట్టి మాదిగ అనే కథ , గణపతి తత్త్వం అనే ప్రహసనంను వ్రాశారు. అలాగే బాహుకుడు అనే పేరుతో సందేశ వ్యాసాలు రాసారు. 1918 లో జక్కుల సత్తయ్య సహకారంతో ది పంచమ అనే ఆంగ్ల మాస పత్రికను నడిపారు. భాగ్య నగర్ పత్రికనే 1938 నుంచి ఆది హిందు పేరు తో మాస పత్రికగా వెలువడింది.

**పాఠశాలల స్థాపన :** 1910లో తొలి బాలబాలికల పాఠశాల జగన్ మిత్ర మండలి ద్వారా ప్రారంభించబడినది. 1923 లో ఆది హిందు సామాజిక సంఘం సభ కు శ్రీ గోస్వామి రాజాధర్ రాజ్ గిరి జీనవసింగ్ జీ అధ్యక్షత వహిస్తూ సంస్థ కోసం ఒక భవనం ఇస్తామనీ వాగ్దానం చేశారు. వాగ్దానం మేరకు హైదరాబాద్ లోని ఛాదర్ ఘట్ వంతెన సమీపంలో ఆది హిందు భవనం నిర్మించి ఇచ్చారు. ప్రస్తుతం ఈ భవనంలో భాగ్య స్మారక బాలికోన్నత పాఠశాల పని చేస్తుంది. 1929 లో భాగ్యరెడ్డి స్థాపించిన పాఠశాలలను సందర్శించిన మహాత్మ గాంధీ ఈ పాఠశాలలో హిందీ భాషా బోధనను కూడా ప్రారంభించాలనీ సూచించారు. ఆయితే 1931 లో అనారోగ్య కారణాల వలన భాగ్యరెడ్డి తాను నిర్వహించే పాఠశాలను నిజాం ప్రభుత్వం కు అప్పగించారు. 1948 వరకు నిజాం ప్రభుత్వం ఈ పాఠశాల ను తెలుగు మాధ్యమంలోనే నిర్వహించింది.

**వెట్టి మాదిగ కథ :** దళితులకు సంభందించి భాగ్య రెడ్డి వర్మ 1931లో రాసిన కథ వెట్టి మాదిగ తొలి దళిత కథ గా పేరు పొందింది. ఆ తర్వాత 1935 లో గోట్టుముక్కల మంగాయమ్మ అయ్యో ! పాపం మంచి నీళ్లయినా ఇవ్వని సంఘం అనే కథ గృహలక్ష్మీ పత్రిక లో ప్రచురితం అయిన రెండో దళిత కథ గా చెబుతారు. భాగ్య నగర్ పత్రికలో వెట్టి మాదిగ కథ నిజానికి భాగ్య రెడ్డి వర్మ పేరు తో ప్రచురింపబడలేదు. ఆజ్ఞాతవాసి పేరు తో వెలువడింది. ఈ భాగ్య నగర్ పత్రికకు సంపాదకులు భాగ్యరెడ్డి వర్మ. నాటి కాలంలో ప్రభుత్వ ఆంక్షల వలన సంపాద కులు మారు పేర్లతో తమ రచనలు ప్రచురితం చేసేవారు. ఈ విషయం అధారం చేసుకోనే పరిశోధకులు సంగిశెట్టి శ్రీనివాస్ గారు వెట్టి మాదిగ కథ భాగ్య రెడ్డి గారిదేననీ నిర్ధారించారు.

**భాగ్యరెడ్డి వర్మ రచనల ప్రకటన :** ఆది హిందు పత్రికలో ప్రాథమిక హక్కులు పేరిట సంపాదకీయ వ్యాసాలు రాసేవారు. ఆది హిందు వార్షిక సభల సందర్భంగా భాగ్యరెడ్డి రాసిన వ్యాసాలు అప్పట్లో చిన్న చిన్న పుస్తకాలుగా ప్రచురింపబడ్డాయి. భాగ్యరెడ్డి వర్మ జీవితం ను వారి కుమారుడైన పద్మ శ్రీ ఎం.గౌతమ్ భాగ్యోదయం పేరుతో 1921 లో తండ్రీ జీవితం ను ఆంగ్లం నుండి అనువదించారు. ఆచార్య సుధారాణి భాగ్యరెడ్డి వర్మ రచనలు పేరుతో 2018 లో ఒక పుస్తకం ను ప్రచురించారు. భాగ్యనగర్ పత్రికలో వీరు రాసిన కొన్ని కవితలు కలవనీ దళిత అధ్యయనవేత్త జంగం చిన్నయ్య గారు పరిశోధించి తెలిపారు. నిజాంకు చెందిన హైదరాబాద్ ప్రముఖుల మేధావుల గురించి రూపొంచిన పిక్టోరియల్ హైదరాబాద్ అనే పుస్తకంలో భాగ్యరెడ్డి వర్మ ను గురించి కలదు.దీనిని కృష్ణస్వామి ముదిరాజ్ గారు రచించారు.1955 లో ఓగిరాల సుబ్బారాయ శర్మ రాసిన అస్పృశ్యతా నివారణం అనే బుఱ్ఱకథ లో భాగ్యరెడ్డి ని స్మరించారు. భాగ్యరెడ్డి వర్మ మంచి వక్త.వీరు 1906-31 మధ్యకాలంలో దాదాపు 3348 ఉపన్యాసాలు ఇచ్చారు. వీరు మంచి చిత్రకారులు కూడా.వీరిపై ఉస్మానియా యూనివర్సిటీలో ఒక ఎం.ఫిల్ పరిశోధన జరిగింది.

**ఇతర విశేషాలు :** నిమ్న జాతుల వారిని హరిజనులు అనీ పిలవడం ను భాగ్యరెడ్డి వ్యతిరేకించారు. దీనికి బదులుగా ఆది హిందువులనీ పిలవాలనీ ప్రతిపాదించేవారు. భాగ్యరెడ్డి వర్మ కృషి వలన 1922 మార్చి 25 న నాటి మద్రాసు ప్రభుత్వం దళితులను పంచమ , పయలుగా పిలచే పద్ధతిని మార్చలనీ జీవో నెంబర్ - 817 ద్వారా జారీ చేసారు. వీరి పోరాటం ఫలితంగానే నిజాం ప్రభుత్వం దేవదాసీ , జోగిని వంటి అసాంఘిక వ్యవస్థను తొలగించింది. హైదరాబాద్ లోని ఇస్లామియ బజార్ ప్రధాన రోడ్ కు భాగ్యరెడ్డి వర్మ మార్ అనీ నగర పురపాలక సంస్థ దేశ స్వాసంత్ర్యం కంటే ముందుగానే నామకరణం చేసింది. దళితుల కోసం హరికథలు తయారుచేశారు.

**బిరుదులు :** ఆర్య సమాజం ఒక ప్రత్యేక సభలోధర్మ వీర్ వామన్ భాగ్యరెడ్డి వర్మ ని శివ శ్రేష్ఠి బిరుదుతో సత్కారించారు. అలాగే ఇదే ఆర్య సమాజం వర్మ బిరుదు కూడా ఇచ్చింది. ఇంకా ఏలూరులో జరిగిన ఆంధ్ర మహా సభ వారు వీరికి సంఘమాన్య అనే బిరుదు ను ఇచ్చింది.

**ముగింపు :** అంటువ్యాధులు ప్రబలి ఉగ్ర నగరంలో చనిపోతుంటే స్వస్తి సేవా దళ్ అనే సంస్థను స్థాపించి అనాథ శవాలను గురించి దహన సంస్కారాలు చేసిన స్నేహశీలి భాగ్యరెడ్డి వర్మ 1939 ఫిబ్రవరి 18 వ తేదీన క్షయ వ్యాధితో మరణించారు.భాగ్యరెడ్డి వర్మ విగ్రహం హైదరాబాద్ లోని ఆది హిందు పాఠశాలలో ఏర్పాటు చేశారు.



డా.ఐ.చిదానందం
చరవాణి - 8801444335

## ప్రజల సౌకర్యార్థం రైళ్లను ఆపాలి

రైల్వేలో గణనీయమైన పెను మార్పులు చోటు చేసుకుంటున్నవి సింగిల్ లైన్‌ను డబుల్ లైన్లుగా డబుల్ లైనులను త్రిబుల్ లైన్లుగా మారుస్తున్నారు అధునాతనమైన సాంకేతిక మౌలిక వసతులతో కూడుకున్న స్టేషన్ భవనాలు అప్రతిహతముగా ఏర్పాటు చేస్తున్నారు ప్యాసింజర్ రైళ్లకు అదనంగా జనరల్ బోగీలను సమకూర్చడం కీలక పరిణామం. ప్రయాణికులకు ఇది కాస్త సంతోషకరమైన విషయం. కానీ ఇప్పటికి కూడా రద్దయిన ప్యాసింజర్ రైళ్లను ఎక్స్ప్రెస్ రైలు పునర్ధించకపోవడం శోచనీయమైన విషయం ప్రజల అవసరాల కోసం రైళ్లను స్టేషన్లలో ఆపాలని విజ్ఞాపనలు సమర్పిస్తున్న అధికారులు పెడచెవున పెడుతున్నారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణముగా ఎక్స్ప్రెస్ రైళ్ళను స్టేషన్లలో నిలుపుదల చేయాలని కోరడం అదేదో పనికిరాని విషయంగా పరిగణిస్తున్నారు. నేను మూడు మండలలోని దాదాపు 30 గ్రామాలకు రైలు సౌకర్యం కలిపిస్తున్న కాజీపేట్ బలహర్ష సెక్షన్ లోని కొలనూరు స్టేషన్ లో సిర్పూర్ కాగజ్ నగర్ సికిందరాబాద్ సూపర్ ఫాస్ట్ ఎక్స్ప్రెస్ కరీంనగర్ తిరుపతి ఎక్స్ప్రెస్ రైళ్ళను ఆపాలని పలుసార్లు వినతి చేసిన సందర్భంలో రైల్వే అధికారులు "రైళ్లను ఆపడం అనేది నిరంతర ప్రక్రియ, ఇది ట్రాఫిక్ సమర్థన మరియు కార్యాచరణ సాధ్యాసాధ్యాలకు లోబడి ఉంటుంది" అని తెలుపుతున్నారు. మారుతున్న పరిస్థితులకు అవసరాలకు అనుగుణంగా పోటీ మార్కెట్లో నిలబడుటకు రైల్వే వ్యవస్థను ముందుకు తీసుకుపోతున్న విధంగా ప్రజలు తక్కువ ఖర్చుతో వేగంతో కూడుకున్న సౌకర్యమంతమైన రవాణా సదుపాయాన్ని ఎంచుకుంటారు పెరుగుతున్న అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రస్తుతం ఉన్న నియమ నియమ నిబంధనలను సడలించి రైళ్ళను ప్రజలు సౌకర్యార్థం ఆయా స్టేషన్లో ఆపాలని కోరుతున్నాను.

దండంరాజు రాంచందర్ రావు
రిటైర్డ్ డిప్యూటీ సూపరింటెండెంట్, సింగరేణిభవన్
హైదరాబాద్, 9849592958

# ఏది బొమ్మ.. ఎవరు తల్లి..?

ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో ప్రధానంగా చర్చ జరుగుతున్న టాపిక్ ఇది. ప్రజా సమస్యలపై కాకుండా వాటి దృష్టి మరల్చేందుకుగాను అధికార, ప్రతిపక్షాల మధ్య నడుస్తున్న చర్చగా దీన్ని అభివర్ణనలుకూడా మొదలయ్యాయి. సహజంగానే ఏదైనా అంశం ముందుకొచ్చినప్పుడు రాజకీయాల్లో ఇలాంటి అభిప్రాయాలు, ఆలోచనలు వస్తుంటాయి. తాజాగా "తెలంగాణ తల్లి" విషయానికోస్తే తెలంగాణ తల్లి ఏలా ఉండాలి అనేది ప్రజల్లో కంటే రాజకీయ పార్టీల మధ్య జరుగుతున్న రాద్ధాంతం ఆసక్తి కలిగించే చర్చగా ప్రజలు గమనిస్తున్నారు.

నాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నప్పుడు తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం జరుగుతున్న సమయంలో తెలంగాణ తల్లి విగ్రహం ఇలా ఉండాలని అప్పుడు నాటి టీఆర్ఎస్ నేటి బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గ్రామగ్రామానా తెలంగాణ తల్లి విగ్రహాలు ఆవిష్కరణలు జరిగాయి. ఆ విగ్రహం విషయంలో కూడా అనేక విమర్శలు వచ్చినప్పటికీ తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమ సెంటిమెంట్ ముందు ఆ విమర్శలు ఎవ్వరూ లెక్కచేయలేదు. ఇక్కడ ప్రత్యేకంగా చెప్పుకోవాల్సిన వ్యక్తి సామజిక ఉద్యమకారుడు, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ గురించి..! తెలంగాణ ఉద్యమం కేసీఆర్ ఆద్వర్యంలో మొదలైంది. 2001 సంవత్సరంలో, అంతకుముందు అనేక సంఘాల ఆధ్వర్యంలో తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమాలు జరిగినా అందులో ప్రత్యేకంగా తెలంగాణ తల్లి విగ్రహం, రూపం లాంటి అంశాలు పెద్దగా చర్చకు రాలేదు. కానీ మంద కృష్ణ మాదిగ ఆధ్వర్యంలోని మహాజన సంఘర్షణ సమితి నిర్వహించిన సైకిల్ యాత్ర కోసం రూపొందించిన బుక్ లెట్‌లో మాత్రం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు వీరనారి "చాకలి ఐలమ్మే" తెలంగాణ తల్లి అని ముద్రించడం విశేషం.







> మా అమ్మకు ధగధగా మెరుపులతో కూడిన పట్టు చీరలు లేవు.. మెడలో వేసుకోవడానికి హారాలు అసలే లేవు.. మా అమ్మకు పాత సంతుకలో ఉంటే చేనేత చీర, మేడలో పసుపు తాడు, కాళ్లకు కడియాలు, నుదుట కుంకుమ బొట్టు తప్పితే ఇంకేమి లేవు.. అందుకే కేసీఆర్ చూపేది విగ్రహం కేవలం బొమ్మ తప్ప, మా అమ్మ కాదు అని బలంగా చెప్పిన ఒకేఒక్క వ్యక్తి మందకృష్ణ.

**ఐలమ్మను ఒప్పుకోని అగ్రవర్ణ నాయకులు**

గడిచిన కాలంలో ఐలమ్మను తెలంగాణ తల్లిగా ఒప్పుకోవడానికి సాహసించని అగ్రవర్ణాల నాయకులు వారికి నచ్చినవిధంగా తెలంగాణ తల్లి విగ్రహాన్ని రూపొందించి తెలంగాణ తల్లి అంటూ ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లారు. ఆ విషయంలో తీవ్రంగా వ్యతిరేకించింది మాత్రం మంద కృష్ణ మాదిగే. ఎందుకంటే మా అమ్మకు ధగధగా మెరుపులతో కూడిన పట్టు చీరలు లేవు. మెడలో వేసుకోవడానికి హారాలు అసలే లేవు. మా అమ్మకు పాత సంతుకలో ఉంటే చేనేత చీర, మేడలో పసుపు తాడు, కాళ్లకు కడియాలు, నుదుట కుంకుమ బొట్టు తప్పితే ఇంకేమి లేవు. అందుకే కేసీఆర్ చూపేది విగ్రహం కేవలం బొమ్మ తప్ప, మా అమ్మ కాదు అని బలంగా చెప్పిన ఒకేఒక్క వ్యక్తి మందకృష్ణ. కానీ అనంతరం జరిగిన రాజకీయ పరిణామాలలో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కావడం, రాష్ట్రంలో కేసీఆర్ పార్టీ అధికారంలోకి రావడం, పది సంవత్సరాలు అధికారంలో ఉండడంతో ఆ విగ్రహం చర్చ ఎక్కడా జరగలేదు.

**అప్పుడు కేసీఆర్.. ఇప్పుడు రేవంత్.. తర్వాత..?**

2023డిసెంబరులో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. రేవంత్ రెడ్డి ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయ్యారు. అక్కడి నుండి కేసీఆర్ పాలనలో అమలు చేసి టీఎస్ నుండి టీజీ, తెలంగాణ లోగో, ఇలా ఒక్కొక్కటిగా కేసీఆర్ ఆనవాళ్ళు లేకుండా చేస్తానని చెప్పిన ప్రకారం మారుస్తూ వస్తున్నాడు. ఆ మార్పులో భాగంగానే డిసెంబరు తొమ్మిదో తేదీన రాష్ట్ర సచివాలయంలో ఆవిష్కరించిన తెలంగాణ తల్లి విగ్రహం అని వేనోళ్ల అభిప్రాయాలు..! ఈ విగ్రహం రూపం ఆవిష్కరణకు ముందే పలు సామాజిక మాధ్యమాల్లోనూ చక్కర్లు కొట్టడంతో ప్రతిపక్ష పార్టీలు, కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకులు సదరు విగ్రహ రూపాన్ని బాహాటంగానే వ్యతిరేకించారు. నాడు కేసీఆర్ ఆధ్వర్యంలో ఉన్న తెలంగాణ తల్లి విగ్రహం కేసీఆర్ కుమార్తె కల్వకుంట్ల కవితా రూపమని కొందరు వ్యతిరేకించారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న తెలంగాణ తల్లి విగ్రహం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుమార్తె రూపంలో ఉందని విమర్శలు చేస్తున్నారు.

**పాలకుల ఇష్టమా.. ప్రజల అభీష్టమా?**

నిజమైన తెలంగాణ తల్లి ఎలా ఉండాలనేది మాత్రం ఇప్పటివరకు ఎవ్వరూ పూర్తిగా చెప్పలేరు. ఇలా ఉండాలనే క్లారిటి ఎవ్వరూ ఇవ్వలేరు. ఎందుకంటే తెలంగాణ రాష్ట్రం పూర్తిస్థాయి గ్రామీణ సాంప్రదాయ సంస్కృతి కలిగిన రాష్ట్రం. సబ్బండ వర్గాల వేదిక. గ్రామీణ ప్రాంతాల్లో తెలంగాణ మహిళ ఎలా ఉంటుందో గ్రామీణ ప్రాంతాలపై అవగాహన కలిగిన ప్రతి వ్యక్తికీ తెలుసు. తెలంగాణ రాష్ట్రంలోని నూటికి తొంభై శాతం మహిళలు అధునాతన సౌందర్య అలంకరణపై కాకుండా సాంప్రదాయ అలంకరణకే ప్రాధాన్యత ఇస్తారు. మనం కూడా మన తల్లి ఎలా ఉండాలని అనుకుంటాము? మన తల్లి రూపం అచ్చమైన గ్రామీణ సాంప్రదాయ రూపం కొట్టొచ్చినట్లు ఉండాలనేది అందరి ఆకాంక్ష. పార్టీల మధ్య వైరుధ్యాలు ఎలా ఉన్నప్పటికీ తెలంగాణ రాష్ట్ర సాంప్రదాయాన్ని కనుమరుగు చేయకుండా ఉంటే అదే చాలు..! నాడు కేసీఆర్ పాలనలో ఉన్న తెలంగాణ తల్లి విగ్రహ రూపం నేడు కాంగ్రెస్ ప్రభుత్వం మార్చివేసింది. రేపు మరో పార్టీ అధికారంలోకి వస్తే వారికున్న ఆకాంక్షలు, ఆలోచనలకు తగినట్లుగా ఉండాలని మరో రూపం తీసుకువచ్చే ప్రమాదమూ లేకపోలేదు. కాబట్టి ఫలానా విగ్రహం ఇలా అలా ఉండా లనేది పాలకుల ఇష్టమా.. ప్రజల అభీష్టమా ముందుగా తేలాల్సిన అవసరం ఉన్నది. మీరేమంటారు..?



కల్మూరి ఎల్లయ్య
సీనియర్ జర్నలిస్టు

# 19న హిందూ - ముస్లిం ఐక్యత దినోత్సవం జరుపుకుందాం..



1927 డిసెంబర్ 19న బ్రిటిషర్లచే ఉరి తీయబడిన అమరవీరులు, భారత స్వాతంత్ర్య సమరయోధులు, విప్లవకారులు అష్ఫాఖుల్లా ఖాన్ (1900-1927) - పండిత రాంప్రసాద్ బిస్మిల్ (1897-1927) ల మధ్యన చాలా పోలికలు ఉన్నాయి.

1. ఈ ఇరువురు ఉత్తరప్రదేశ్ రాష్ట్రం షాజహాన్పూర్ కు చెందినవారు.
2. ఈ ఇరువురు ఒకే ఉన్నత పాఠశాలలో చదువుకున్నారు.
3. పాఠశాలలో చదువుతున్నప్పుడే విప్లవ భావాలు ఆలవడ్డాయి.
4. ఇరువురు మధ్యలోనే చదువు మానేశారు.
5. ఇరువురు ఒకే విప్లవోద్యమ సంస్థలో సభ్యులయ్యారు.
6. బ్రిటిష్ వ్యతిరేక కార్యకలాపాలలో ఇరువురు చురుగ్గా పాల్గొన్నారు
7. ఆంగ్లేయులను కలవరపెట్టిన "కాకొరి రైలు దోపిడీ" సంఘటనలో ఇరువురు ప్రధాన పాత్ర నిర్వహించారు. 8. ఆంగ్ల ప్రభుత్వం ఇరువురికి ఉరి శిక్ష విధించింది. 9. ఈ యోధులు ఇరువురికి డిసెంబర్ 19 1927 తెల్లవారు జామున ఉరిశిక్షలు వివిధ జైళ్ళల్లో అమలయ్యాయి. 10. పండిత రాంప్రసాద్ బిస్మిల్ ను గోరఖ్పూర్ జైలులో, అష్ఫాఖుల్లా ఖాన్ ను ఫైజాబాద్ జైలులో ఒకేరోజు, ఓకే సమయాన ఆంగ్లేయులు ఉరి తీసారు. జీవిత పర్యంతం ఈ ఇరువురు హిందూ - ముస్లిం ఐక్యతకు ప్రతీకలుగా నిలిచారు. అందువల్ల డిసెంబర్ 19న హిందూ - ముస్లిం ఐక్యతా దినోత్సవం జరుపుకుంటూ ఆ అమర వీరుల త్యాగాలను గుర్తు చేసుకుందాం.

సయ్యద్ నశీర్ అహమ్మద్, 9440241727

# కేపీహెచ్‌బీ కాలనీలో ఫుట్‌పాత్ షాపుల తొలగింపు

**కూకట్‌పల్లి, డిసెంబర్ 10 (జనంసాక్షి)**

కూకట్పల్లి నియోజకవర్గం పరిధిలోని కె.పీ.హెచ్.బి. కాలనీ డివిజన్లోని పలు ప్రాంతాలలో ఫుట్ పాత్ లను ఆక్రమించు కొన్న షాపులను కూకట్పల్లి జిహెచ్ఎంసి అధికారులు మంగళవారం తొలగించారు. జిహెచ్ఎంసి, ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో కెపిహెచ్బి కాలనీ డివిజన్ పరిధిలోని గోకుల్ ప్లాట్స్ చౌరస్తా నుండి నెక్సస్ మాల్ వరకు తొలగింపు చేపట్టారు. అలాగే టెంపుల్ బస్ స్టాప్ నుండి బ్రాండ్ ఫ్యాక్టరీ వరకు ఫుట్ పాత్ లపై ఉన్న షాపులను జిహెచ్ఎంసి సిబ్బంది తొలగించారు. రోడ్లను ఆక్రమించుకొని చిరు వ్యాపారాలు చేస్తున్న వ్యాపారులపై ఒక్కసారిగా జిహెచ్ఎంసి సిబ్బంది కూల్చివేతలకు ఉపక్రమించడంతో స్థానికుల నుండి వ్యతిరేకత ఎదురైంది. షాప్ లో ఉన్న సామాన్లను వెంటనే తొలగించాలని అధికారులు పదేపదే సూచనలు చేసిన వ్యాపారులు వినకపోవడంతో తప్పనిసరి పరిస్థితుల్లో జిహెచ్ఎంసి సిబ్బంది నిర్వాహకులు ఉండగానే షాపులను తొలగించే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా పలుచోట్ల వ్యాపారులు కూల్చివేతలు చేపడుతున్న సిబ్బందికి ఎదురు తిరిగారు. ఏలాంటి నోటీసులు ఇవ్వకుండా ఒక్కసారిగా వచ్చి షాపులను తొలగించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంట్లో ఉండగానే కనీస సమయం ఇవ్వకుండా కూల్చివేతలు చేపట్టడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు.




ముందస్తు సమాచారం లేకుండా కూల్చివేతలు చేపడుతున్నారని మహిళలు ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీసం సామాన్లు తీసుకునే సమయం ఇవ్వని కారణంగా ఎంతో నష్టపోయామని జిహెచ్ఎంసి అధికారుల పనితీరుపై మండిపడ్డారు. అహంకార ధోరణితోనే అధికారులు మా ఆస్తులను నష్టం చేస్తున్నార ఫణి ఆందోళన వ్యక్తం చేశారు.

## కళాశాల మరమ్మతులకు నిధులు మంజూరు చేయాలని వినతి

**కేశంపేట్, డిసెంబర్ 10 (జనంసాక్షి)**



మండల పరిధిలోని కొత్తపేట గ్రామంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల మరమ్మత్తులతోపాటు, కాంపౌండ్ వాల్ నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని ఇంటర్మీడియట్ బోర్డ్ కమిషనర్ కృష్ణ ఆదిత్య కు కొత్తపేట మాజీ సర్పంచ్, మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వినతి పత్రాన్ని అందజేశారు. కళాశాల అభివృద్ధికి 80 లక్షల రూపాయల నిధులు అవసరమని తెలిపారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహకారంతో కళాశాలలో మౌలిక సదుపాయాల కల్పన కోసం తన వంతు కృషి చేస్తానని జగదీశ్వర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు గూడ వీరేష్ , యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు కద్దాల శ్రీధర్ పాల్గొన్నారు.

## 12న అంగన్వాడీల చలో హైదరాబాద్

**నారాయణపేట జిల్లా బ్యూరో, డిసెంబర్ 10 (జనంసాక్షి)**



అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని డిసెంబర్ 12న చలో హైదరాబాద్ వెళ్తున్నట్లు తెలంగాణ అంగన్‌వాడీ టీచర్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు గౌరవ అధ్యక్షులు వెంకట్రామరెడ్డి ,జిల్లా కార్యదర్శి బాల్ రామ్ మంగళవారం నాడు నారాయణపేట జిల్లా డిడబ్ల్యుఓ ఆఫీసులో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్‌వాడీలకు నష్టం కలిగించే జీవో నెంబర్ 10ని రద్దు చేయాలని, రిటర్మెంట్ బెనిఫిట్ టీచర్లకు రెండు లక్షలు హెల్పర్లకు లక్ష రూపాయలకు పెంచి, పింఛన్, విఆర్ఎస్ సౌకర్యం కల్పించాలని, పాత పద్ధతిలోనే హెల్పర్లకు ప్రమోషన్ సౌకర్యం కల్పించాలని, అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులకు గుర్తించి కనీస వేతనం 26 వేల రూపాయలు అమలు చేయాలని, 24 రోజుల సమ్మె కాలపు వేతనం వెంటనే విడుదల చేయాలని, వేతనాలు ప్రతి నెల 5వ తేదీ లోపల చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమమునకు అంగన్‌వాడీ టీచర్లు,హెల్పర్లు అధిక సంఖ్యలో పాల్గోని విజయవంతం చేయాలన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

- ఆరోగ్య సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలి
- ఎస్పీ చెన్నూరి రూపేష్

**సంగారెడ్డి ప్రతినిధి, డిసెంబర్ 10 (జనంసాక్షి)**

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ఎస్పీ రూపేష్ పేర్కొన్నారు. యశోద హాస్పిటల్స్ ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా పోలీసు మహిళా అధికారులు, సిబ్బందికి మహిళల ఆరోగ్య సంబంధిత సమస్యలపై ఒక రోజు అవగాహన కార్యక్రమాన్ని సంగారెడ్డి జిల్లా పరిషత్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. మహిళా శక్తి అన్ని రంగాలలో మగ వారితో సమానంగా విధులు నిర్వహిస్తూ, ఉద్యోగ, కుటుంబ పరిస్థితుల రిత్యా పని ఒత్తిడికి లోనవుతూ.. మానసికంగా, శారీరకంగా వివిధ రకాల ఆరోగ్య సమస్యలను ఎదుర్కోవడం జరుగుందని అన్నారు. ఇంట్లో మహిళా ఆరోగ్యంగా ఉన్నప్పుడే ఆ కుటుంబం ఆరోగ్యంగా ఉంటుందని మహిళలు తమ ఆరోగ్య విషయమై తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. యశోద హాస్పిటల్స్ డా..అనుష రావ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ అవగాహన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని, మీ సమస్యలను డాక్టర్ తో షేర్ చేస్తూ.. డాక్టర్ చెప్పిన సలహాలు సూచనలు పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యశోద హాస్పిటల్ డాక్టర్ అనూష రావ్, అదనపు ఎస్పీ ఎ.సంజీవ రావ్, అడ్మినిస్ట్రేటివ్ అధికారి ఇ.కళ్యాణి, పోలీసు డాక్టర్ జ్యోతి, జిల్లా పోలీసు శాఖకు చెందిన మహిళా అధికారులు, సిబ్బంది మరియు



సిబ్బంది కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

- ఆరోగ్య సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలి
- ఎస్పీ చెన్నూరి రూపేష్

**సంగారెడ్డిప్రతినిధి, డిసెంబర్ 10(జనంసాక్షి)**

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ఎస్పీ రూపేష్ పేర్కొన్నారు. యశోద హాస్పిటల్స్ ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా పోలీసు మహిళా అధికారులు, సిబ్బందికి మహిళల ఆరోగ్య సంబంధిత సమస్యలపై ఒక రోజు అవగాహన కార్యక్రమాన్ని సంగారెడ్డి జిల్లా పరిషత్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. మహిళా శక్తి అన్ని రంగాలలో మగ వారితో సమానంగా విధులు నిర్వహిస్తూ, ఉద్యోగ, కుటుంబ పరిస్థితుల రిత్యా పని ఒత్తిడికి లోనవుతూ.. మానసికంగా, శారీరకంగా వివిధ రకాల ఆరోగ్య సమస్యలను ఎదుర్కోవడం జరుగుందని అన్నారు. ఇంట్లో మహిళా ఆరోగ్యంగా ఉన్నప్పుడే ఆ కుటుంబం ఆరోగ్యంగా ఉంటుందని మహిళలు తమ ఆరోగ్య విషయమై తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. యశోద హాస్పిటల్స్





డా..అనూష రావ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ అవగాహన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని, మీ సమస్యలను డాక్టర్ తో షేర్ చేస్తూ.. డాక్టర్ చెప్పిన సలహాలు సూచనలు పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యశోద హాస్పిటల్ డాక్టర్ అనూష రావ్, అదనపు ఎస్పీ ఎ.సంజీవ రావ్, అడ్మినిస్ట్రేటివ్ అధికారి ఇ.కళ్యాణి, పోలీసు డాక్టర్ జ్యోతి, జిల్లా పోలీసు శాఖకు చెందిన మహిళా అధికారులు, సిబ్బంది మరియు సిబ్బంది కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


# సీఎం రేవంత్ రెడ్డి పర్యటన విజయవంతం చేయాలి

- రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 10 (జనంసాక్షి)**



సీఎం రేవంత్ రెడ్డి పర్యటన విజయవంతం చేయాలి అని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అన్నారు.డిసెంబర్ 14వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిచే దొడ్డి కోమరయ్య కురుమ ఆత్మ గౌరవ భవన ప్రారంభోత్సవ కార్యక్రమనికి విచ్చేయుచున్నారు.అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి తెలిపారు.మంగళవారం రంగారెడ్డి జిల్లా నార్సింగ్ మున్సిపల్ పరిధిలోని కోకాపేట్ వద్ద నిర్మించిన దొడ్డి కొమరయ్య కురుమ సంఘ భవన ప్రారంభోత్సవానికి సంబంధించి ఆర్ అండ్ బి, హెచ్ఎండిఏ, పోలీస్, మున్సిపల్ శాఖ అధికారులతో భవన సముదాయాన్ని, విద్యుత్, వాటర్ కనెక్షన్, సభ ప్రాంగణం, భారీకేడింగ్, లైటింగ్, జనరేటర్ తదితరు ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో కలిసి కలెక్టర్ సి.నారాయణ రెడ్డి పరిశీలించారు. 30 వేల మంది సభలో పాల్గొననున్నందున ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అధికారులు చేసే ఏర్పాట్లపై పోలీస్, రెవెన్యూ, మున్సిపల్ అధికారులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎగ్గే మల్లేష్, క్యామ మల్లేష్, డిసిపి శ్రీనివాస్, బీసీ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి శ్రీధర్, ఇతర కుర్మ సంఘ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## యువత అంతర్జాతీయ క్రీడాకారులుగా ఎదగాలి

- ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**శంషాబాద్, డిసెంబర్ 10 (జనంసాక్షి)**



శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ఇన్ఫంట్ జీసస్ స్కూల్‌లో శంషాబాద్ మున్సిపాలిటీ మండలంలోని ఆయా గ్రామాల్లో తెలంగాణ ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా సీఎం కప్ పోటీలను మంగళవారం మాజీ జెడ్పిటిసి నిరటి తన్విరాజ్‌తో కలిసి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ గోపాల్ యాదవ్, కౌన్సిలర్ జాంగిర్ ఖాన్, ఎక్స్ వైస్ ఎంపీపీ నీలా మోహన్ నాయక్, ఎంపీడీవో మున్ని, ఎంపీ ఓ ఉషా కిరణ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గణేష్ గుప్తా, వెంకటేష్ గౌడ్, మండల అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కొనేవారు లేక దళారులకు అమ్ముతున్న రైతులు

- ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన మాజీ మంత్రి

**పెబ్బేరు, డిసెంబర్ 10 (జనంసాక్షి)**



పాత సూగూర్ గ్రామ ధాన్య కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సందర్శించి రైతులతో మాట్లాడారు.రైతులు తమ ఆవేదనను మాజీ మంత్రితో పంచుకున్నారు. ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయలేదు అని అన్నారు.ధాన్యం తీసుకొచ్చి వారం అయిన కొనుగోలు చేయలేదని చూసి,చూసి దళారులకు అమ్మాల్సివస్తుందని అన్నారు.బోనస్, రుణ మాఫీ,రైతు భరోసాకు దిక్కులేదనీ మా తరుపున ప్రభుత్వంతో పోరాడాలని పిలుపునిచ్చారు. కె.సి.ఆర్ నాయకత్వంలో ప్రశాంతంగా మేము ఆశపడి కాంగ్రెస్ పార్టీనీ గెలిపించి నట్టేట మునిగామని ఆవేదన వెలిబుచ్చారు. పాత సుగుర్ బ్రిడ్జి,సి.సి.రోడ్లు,గోదాములు నిర్మించి గ్రామ అభివృద్ధికి కృషి చేశారని కొనియాడారు. నిరంజన్ రెడ్డిని రైతులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో పరుశురాం,మధు, దశరథ్, రాముడు, పులి తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులను ప్రోత్సహించేందుకే సీఎం కప్

**పిసిసి ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి**

**వెల్దుర్తి, డిసెంబర్ 10 (జనంసాక్షి)**



క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం సీఎం కప్ నిర్వహించడం జరుగుతుందని టిపిసిసి ప్రధాన కార్యదర్శి, నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి అన్నారు. మంగళవారం వెల్దుర్తి, మాసాయిపేట మండలాలలో సీఎం కప్ మండల స్థాయి క్రీడలను ప్రారంభించి ఆయన మాట్లాడారు. క్రీడాకారులను ప్రోత్సహించేందుకు గ్రామీణ, మండల స్థాయి, జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయి పోటీలను నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్, జిల్లా నాయకులు నరేందర్ రెడ్డి, వెల్దుర్తి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సాంబయ్య, ఆయా పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులతో ఉద్యమాలను అడ్డుకోలేరు

- బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సాయిభాష

**సంగారెడ్డి ప్రతినిధి, డిసెంబర్ 10 (జనంసాక్షి)**

రాష్ట్రవ్యాప్తంగా జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య, రాష్ట్ర అధ్యక్షుడు వేముల రామకృష్ణ పిలుపుమేరకు బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సాయి భాష ఆధ్వర్యంలో సంగారెడ్డి ఆర్డీవో ఆఫీస్ ముందు పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ వెంటనే రిలీజ్ చేయాలని ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సాయి భాష మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల, పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ రిలీజ్ చేయకుండా, విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారు, రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేసేలా సంగారెడ్డి ఆర్‌డిఓ ఆఫీస్



ముందు ధర్నా నిర్వహించడం జరిగిందన్నారు. పక్క రాష్ట్రంలో ఆంధ్రప్రదేశ్లో 20వేల రూపాయలు స్కాలర్షిప్ ఇస్తున్నారని, అదే కర్ణాటకలో 15 వేల రూపాయలు స్కాలర్షిప్ ఇస్తున్నారన్నారు.



అధిక ధనిక రాష్ట్రమైన తెలంగాణ రాష్ట్రంలో కేవలం 5500 ఇవ్వడం సిగ్గుచేటు చేటన్నారు. కావున వెంబడే 5500 నుంచి 20వేలకు తెలంగాణ రాష్ట్రంలో స్కాలర్షిప్ పెంచాలని చెప్పేసి ఈ సందర్భంగా డిమాండ్ చేస్తున్నామన్నారు.

## వసతి గృహాల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

- నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు
- ఆర్బిఓఎల్ సీఈఓ బుయ్యని శ్రీనివాస్ రెడ్డి

**తాండూరు, డిసెంబర్ 10(జనంసాక్షి)**




వసతి గృహాల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఆర్బిఓఎల్ సీఈఓ బుయ్యని శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలో ని వసతి గృహంలో భోజనం వికటించి విద్యార్థినిలు ఆసుపత్రి పాలైయారు. విషయం తెల్సుకున్న ఆర్బిఓఎల్ సీఈఓ బుయ్యని శ్రీనివాస్ రెడ్డి అస్వస్థతకు గురైన విద్యార్థినిలకి మెరుగైన వైద్యం అందించాలని కోరారు. వసతి గృహాల్లో విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు.వసతిగృహ నిర్వాహకుల నిర్లక్ష్యంగానే విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారని మండిపడ్డారు.నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయన వెంట మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి, పట్లోళ్ల నర్సింలు ,అధికారులు తదితరులు ఉన్నారు.

# రహదారుల విస్తరణ, అభివృద్ధికి నిధులు కేటాయించండి

- మంత్రి కోమటిరెడ్డిని కోరిన ఎమ్మెల్యే జిఎంఆర్

**పటాన్‌చెరు, డిసెంబర్ 10 (జనంసాక్షి)**

పటాన్‌చెరు నియోజకవర్గంలో రహదారులను విస్తరించడంతోపాటు, మరమ్మతు పనులకు నిధులు కేటాయించాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డిని పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కోరారు. మంగళవారం బంజారాహిల్స్ లోని మంత్రి నివాసంలో కలిసి, వివిధ అంశాలపై చర్చించారు. ప్రధానంగా నియోజకవర్గంలోని ప్రజలు ఎదుర్కొంటున్న పలు రోడ్ల సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. నియోజకవర్గంలో ప్రతిష్టాత్మకమైన పరిశ్రమలు ఉండటంతో పాటు ట్రాఫిక్ సమస్య ఎక్కువగా ఉండటంతో రోడ్లు తీవ్రంగా దెబ్బతిన్నాయని.. దీంతో వివిధ కాలనీల ప్రజలు, ఈ ప్రాంతంలో ఉన్న ఇంజనీరింగ్ చదివే విద్యార్థులు నిత్యం ప్రమాదాలబారిన పడుతున్నారని ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. పటాన్ చెరు నుంచి శంకర్ పల్లి వరకు ఉన్న డబుల్ లైన్ రోడ్డును నాలుగు లైన్లుగా విస్తరించాలని.. ఇందుకోసం 84 కోట్ల రూపాయలు కేటాయించాలని, అలాగే పటాన్చెరు నుండి ఇంద్రేశం, పెద్ద కంజర్ల మీదుగా బేగంపేట వరకు రహదారి విస్తరణకు 56 కోట్ల రూపాయల నిధులు కేటాయించాలని కోరారు. ఎమ్మెల్యే అభ్యర్థన పట్ల సానుకూలంగా స్పందించిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి త్వరలో రహదారుల అభివృద్ధి మరమ్మతులకు నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారు.



తెలంగాణ ప్రభుత్వం రోడ్ల మరమ్మత్తులు, విస్తరణ విషయంలో ప్రత్యేక ప్రణాళికతో ముందుకు పోతుందని మంత్రి ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు.

# భారత ప్రజాస్వామ్యంలో ఎన్నికల నిర్వహణే అత్యంత కీలకం

- ఎన్నికలపై విద్యార్థి దశ నుండే విద్యార్థులకు అవగాహన అవసరం
- డిఇఓ రమేష్ కుమార్

**నాగర్‌కర్నూల్ ఆర్సీ, డిసెంబర్ 10 (జనంసాక్షి)**

ప్రజాస్వామ్యంలో ఎన్నికల ప్రాముఖ్యత ఎన్నికల విధానం ప్రజాస్వామ్యానికి ఎంత ముఖ్యమో, కీలకమో తెలియజేసే భారత ఎన్నికల ప్రక్రియ గొప్పతనాన్ని పాఠశాల దశ నుండే విద్యార్థులకు అవగాహన కల్పించడం ఎంతో ఆవశ్యకత అని నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ అన్నారు. భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భాన్ని పురస్కరించుకొని విద్యార్థులలో నాయకత్వ లక్షణాలను పెంపొందించాలని, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం నిర్వహించే భారత ఎన్నికల నిర్వహణ పై విద్యార్థులకు అవగాహన కల్పించాలని, ఉద్దేశంతో మంగళవారం నాగర్ కర్నూల్ మండల పరిధిలోని గగ్గలపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సహజ ఎన్నికలకు తీసిపోని విధంగా 2024 మాదిరి ఎన్నికలు నిర్వహించి విద్యార్థులకు భారత ఎన్నికల నిర్వహణ పై అవగాహన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నాగర్ కర్నూలు జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ హాజరై తను మొదటి ఓటరుగా ఓటు వేసి విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా డిఇఓ రమేష్ కుమార్ మాట్లాడుతూ, ముఖ్యంగా ప్రజాస్వామ్యంలో ఎన్నికల ప్రక్రియ రహస్య బ్యాలెట్ పద్ధతిని అనుసరిస్తుందని, పోటీని సజావుగా నిర్వహించడానికి భారత ఎన్నికల ప్రక్రియ చాలా ఉపయోగకరంగా ఉంటుందని డిఇఓ తెలిపారు. అంతేకాకుండా, వారు తమ ఓటుకు సంబంధించి ఎవరికీ సమాధానం చెప్పాల్సిన బాధ్యత లేనందున వారు ఓటరు గోప్యత మరియు భద్రతను కూడా కాపాడుతుంది అన్నారు. ఎన్నికలలో ఎవరు గెలుస్తారో నిర్ణయించడానికి ఇది న్యాయమైన మార్గమని,ప్రజాస్వామ్యంలో ఎన్నికల ప్రాముఖ్యత ఎన్నికల విధానం ప్రజాస్వామ్యానికి ఎంత ముఖ్యమో, కీలకమో తెలియజేస్తుందని తెలిపారు. ఎన్నికలు ప్రజాస్వామ్యానికి పునాది అని, ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం రాజ్యాంగం కల్పించిన గొప్ప అవకాశం అన్నారు. దేశం కోసం పని చేయడానికి మరియు ఉజ్వల భవిష్యత్తును చేయడానికి సరసమైన అవకాశాన్ని పొందేందు, ఏ వ్యక్తి అయినా కులం, మతం, లింగం, మతం లేదా అంతకంటే ఎక్కువ వివక్ష



లేకుండా ప్రభుత్వంలో భాగం అయ్యేలా కూడా ఓటు హక్కు నిర్ధారిస్తుందని తెలిపారు. ఒక వ్యక్తి ఓటు హక్కును సంపాదించినప్పుడు, వారు తమ చేతుల్లో ఉన్న శక్తిని గ్రహించి బాధ్యతాయుతంగా తమ ప్రభుత్వాన్ని ఎన్నుకోవడంలో కీలకమౌతుందన్నారు. ప్రతి విద్యార్థి భారత ఎన్నికల విధి విధానాలను విద్యార్థి దశ నుండే పూర్తిస్థాయి అవగాహన కలిగి ఉండాలని ఇలాంటి కార్యక్రమాల ద్వారా ఎన్నికల విధానాన్ని ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించిన వారమవుతామని, మాదిరి ఎన్నికల నిర్వహించిన



ఉపాధ్యాయులు, సోషల్ ఉపాధ్యాయులను డిఇఓ సందర్భంగా అభినందించారు. ఈ ఎన్నికల అధికారులుగాపాఠశాల విద్యార్థులు ఎన్నికల సిబ్బందిగా శ్రావ్యశ్రీ, ఇందు, శ్రీలత, భాను ప్రసాద్ లు నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు. రాజశేఖర్ రావు ఉపాధ్యాయులు నాగరాజు, రవికుమార్, స్వరూపారాణి, వెంకట్ రెడ్డి, వెంకటేశ్వర్లు, జి దేవరాజు, ఎం శేఖర్, విజయలక్ష్మి, సంధ్యారాణిలు దేవేందర్ రాజ్ తెర వెనకకి నుండి విద్యార్థులను ప్రోత్సహించారు.

# టీచర్ల పెండింగ్ బిల్లులను విడుదల చేయాలి

- పూర్తి పైరవీలకు నిలయమైన ఆర్థిక శాఖ
- కరువు భత్యాన్ని వెంటనే విడుదల చేయాలి
- టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు యాదగిరి

**మెదక్ జిల్లా బ్యూరో, డిసెంబర్ 10 (జనం సాక్షి)**

దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న బిల్లులను వెంటనే విడుదల చేయాలని టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు కొంగోటి యాదగిరి డిమాండ్ చేశారు.పెండింగ్ బిల్లులు చెల్లింపుల్లోని అక్రమాలను అరికట్టాలన్నారు. ఆర్థిక శాఖ పూర్తిగా పూర్తి పైరవీలకు నిలయంగా మారిందని విమర్శించారు. మంగళవారం టిపిటిఎఫ్ మెదక్ జిల్లా కమిటీ సమావేశం ఉపాధ్యాయ భవనం లో జరిగింది. ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ జిల్లాలో ఉపాధ్యాయులు ఉద్యోగులు తాము దాచుకున్నటువంటి జిపిఎఫ్ పార్ట్ ఫైనల్ , అడ్వాన్స్ లు చెల్లించడం సంవత్సరాల తరబడి పెండింగ్‌లో ఉండడం వారు వారి వ్యక్తిగత అవసరాల కొరకు ఉపయోగపడతాయని అనుకున్న డబ్బులు సమయానికి రాక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వాపోయారు. జిపిఎఫ్ చెల్లింపులలో ఒక క్రమ పద్ధతి లేకుండా చెల్లింపులు జిల్లాలో జరుగుతున్నాయని ఆరోపించారు. ఆర్థిక శాఖ పూర్తి పైరవీకారులతో నడుస్తుందని అయన విమర్శించారు.జిల్లాలో జిపిఎఫ్ చెల్లింపులు ఏప్రిల్ మే 2023




చెల్లింపులు చెల్లించకుండా మే 2024 చెల్లింపులు చెల్లించడం దీనికి నిదర్శమన్నారు. ఇప్పటికైనా ఒక క్రమ పద్ధతిలో సీనియారిటీ ప్రకారం చెల్లింపులు జరపాలని లేనియెడల పెద్ద ఎత్తున ఉద్యమం నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకట్రామి రెడ్డి కమిటీ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి,సురేందర్,భాగ్య లక్ష్మి,గోపాల్, సాయి బాబా,రాజయ్య, దేవి సింగ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సంగయ్య, హీరా లాల్,రమేష్, రజిత,సంగీత తదితరులు పాల్గొన్నారు.

## మార్షల్ ఆర్ట్స్‌లో కేరళ హైస్కూల్‌కు పతకాల పంట

**మఖ్తల్, డిసెంబర్ 10 (జనంసాక్షి)**

ఆదివారం హైదరాబాద్ నందు డెక్కన్ అకాడమీ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ఉన్నత పాఠశాల రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన మార్షల్ ఆర్ట్స్ ఓపెన్ ఛాంపియన్షిప్ 2024 పోటీలలో కేరళ హై స్కూల్ పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు పాల్గొని బంగారు, వెండి, రజిత పథకాలను సాధించారు. అలాగే ఓవరాల్ ఛాంపియన్షిప్ వెండి పథకాన్ని మహేష్ సాధించాడు. ఈ పథకాలను పాఠశాల కరస్పాండెంట్ మీరా మేడం మరియు ప్రిన్సిపాల్ రమేష్ రావు విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చిన్నప్పటి నుంచి విద్య తో పాటు ఆత్మ రక్షణకు తోడ్పడే ఈ లాంటి శిక్షణ పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం పీఈటి పాల్గొన్నారు.



## కబ్జా నుండి వ్యవసాయ మార్కెట్ కమిటీ స్థలాన్ని కాపాడాలి

- అధికారులకు కాంగ్రెస్ పార్టీ నాయకుల వినతి

**గద్వాల నడిగడ్డ, డిసెంబర్ 10 (జనం సాక్షి)**



గద్వాల వ్యవసాయ మార్కెట్ కమిటీ స్థలాన్ని కొందరు కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్నట్టు అనేక పత్రికలలో వార్తలు వస్తున్న విషయం పట్ల స్పందిస్తూ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి శెట్టి ఆత్మకూరు లక్ష్మణ్ జోగులాంబ గద్వాల జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి మార్కెట్ యార్డ్ ప్రత్యేక శ్రేణి కార్యదర్శి వి.నర్సింహులుకి వ్యవసాయ మార్కెట్ కమిటీ స్థలాన్ని కాపాడాలని వినతిపత్రం అందజేసినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒకవేళ అదే జరిగితే రైతుల పక్షాన కబ్జాదారుల మీద ఎంతటి పోరాటం చేయడానికి సరిత నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉన్నదని కబ్జాదారులను హెచ్చరిస్తున్నామన్నారు. దొంగలు దొంగలు కలిసి గట్లు పంచుకున్నట్టు గత పది సంవత్సరాల నుండి ఈ తతంగం నడుస్తూనే ఉన్నదని, జిల్లా నడిబొడ్డున ఇంత తతంగం నడుస్తున్న సంబంధిత అధికారులు స్పందించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ ఆక్రమణదారులకు కొమ్ముకాస్తున్నది ఎవరు..? వారికి ముట్టిన వాటా ఎంత ఇవన్నీ గద్వాల రైతులకు తెలియాలి వ్యవసాయ మార్కెట్ కాంపౌండ్ కూలగొట్టిన ఇంతవరకు చర్యలు లేవంటే సంబంధిత అధికారులకు వాటా ముట్టిందేమోననిపిస్తుందని, మార్కెట్ అధికారులు స్పందించకపోతే రైతుల పక్షాన సరితమ్మ నాయకత్వంలో పెద్ద ఎత్తున పోరాటం చేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ జిల్లా నాయకులు అమరావాయి కృష్ణారెడ్డి, గోనుపాడు శ్రీనివాస్ గౌడ్, అల్వాల రాజశేఖరరెడ్డి, భాస్కర్ యాదవ్, డి.ఆర్.శ్రీధర్, ఖలీం, కృష్ణమూర్తి,కపట్రాల వెంకట్రాములు,నందిన్నె రాజశేఖర్, నారాయణ, వడ్డే కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉనికిని కనుమరుగు చేసేందుకు కాంగ్రెస్ కుట్ర

- తెలంగాణ తల్లి విగ్రహం మార్పుపై ఎమ్మెల్యే సునిత ఫైర్

**హత్నూర, డిసెంబర్ 10 (జనం సాక్షి)**

తెలంగాణ అస్తిత్వాన్ని కనుమరుగు చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తోందని ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డి ఆరోపించారు.తెలంగాణ తల్లి విగ్రహం మార్పును నిరసిస్తూ మంగళవారం మండలంలోని కాసాల గ్రామ శివారులో గల తెలంగాణా తల్లి విగ్రహానికి పంచామృత, పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా తెలంగాణ తల్లి, తెలంగాణ ఉద్యమ నేత స్వర్గీయ పి.జనార్ధన్ రెడ్డి విగ్రహాలకు పూల మాలలు వేసి జై తెలంగాణ అంటూ నినాదాలు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ ఉద్యమ స్ఫూర్తితో తెలంగాణ అస్తిత్వాన్ని ప్రతిబింబించే విధంగా విగ్రహాన్ని ప్రతిష్ఠించుకోవడం జరిగిందన్నారు. భరత మాత ప్రతిరూపాన్ని స్ఫూర్తిదాయకంగా తీసుకుని,తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం ఉట్టిపడే విధంగా తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించడం జరిగిందన్నారు.తెలంగాణ ప్రజల సంస్కృతి, సంప్రదాయాలకు అద్దంపట్టే విధంగా ఉండాల్సిన తెలంగాణ తల్లి విగ్రహం హస్తం గుర్తును సూచించే విధంగా ఉందని ఆమె విమర్శించారు.తెలంగాణ ఉనికిని దెబ్బతీసేందుకు కాంగ్రెస్ కుట్ర పూరితంగా వ్యవహరిస్తోందని ఆమె ధ్వజమెత్తారు.కాంగ్రెస్ అనుసరిస్తున్న మోసపూరితమైన ధోరణిని ప్రజలు గమనిస్తున్నారని,రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో రేవంత్ సర్కార్ కు తగిన గుణపాఠం చెబుతారని ఆమె



చెప్పారు.కార్యక్రమంలో లేబర్ వెల్ఫేర్ బోర్డ్ మాజీ చైర్మన్ దేవెందర్ రెడ్డి,మాజీ ఎంపీపీ నర్సింలు,బిఆర్ఎస్ కెవి జిల్లా అధ్యక్షుడు శివ శంకర్ రావు,వీరేశం గౌడ్, పందుగ రవి,రాంచంద్రారెడ్డి,నరెందర్,ఇబ్రాహీం, నర్సింలు,సాజిత్ తదితరులు పాల్గొన్నారు.

# వైద్య రంగానికి ప్రభుత్వం పెద్ద పీట

- ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

**కృష్ణ, డిసెంబర్ 10 (జనం సాక్షి)**

కాంగ్రెస్ ప్రభుత్వం వైద్య రంగానికి ప్రాధాన్యత ఇచ్చి పెద్దపీట వేసిందని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. మంగళవారం కృష్ణ మండల ఆరోగ్య కేంద్రానికి మంజూరు అయిన నూతన అంబులెన్స్ ను మండల ప్రజా పరిషత్ కార్యాలయం ప్రాంగణంలో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ప్రారంభించారు. అనంతరం మండలం ప్రజలు శాలువాతో, పూలమాలతో, సన్మానాలు, చేసే ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుమూల గ్రామాల ప్రజలకు, సకాలంలో వైద్యం అందించాలన్న ఉద్దేశ్యం తో అప్పటి కాంగ్రెస్ ముఖ్యమంత్రి వై ఎస్.రాజశేఖర్ రెడ్డి అంబులెన్స్ సేవలు తీసుకువచ్చారని అన్నారు.నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వాటిని కొనసాగిస్తూ విస్తృత పరుస్తున్నారనీ అన్నారు.అంబులెన్స్ సేవలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో , పోలీస్ సిబ్బందిలు, ఎస్సై నవీద్,




ఎఎస్ఐ సురేంద్ర బాబు, వైద్యులు, ఆస్పత్రి సిబ్బంది, మండల పరిషత్ అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మండల యుత్ అధ్యక్షుడు,సినియార్ నాయకులు, పాల్గొన్నారు.

# త్వరలోనే ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పక్కా భవనం ఏర్పాటు

- ట్రాఫిక్ యంత్రాంగంపై జిల్లా ఎస్పికి ఆదేశాలు జారీ
- మెదక్ నియోజకవర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్

**మెదక్ జిల్లా బ్యూరో, డిసెంబర్ 10 (జనం సాక్షి)**

గత పదేండ్ల బిఆర్ఎస్ ప్రభుత్వంలో మెదక్ నియోజక వర్గాన్నికి ఒరగబెట్టింది ఏమని లేదని... కనీసం మహిళా ఎమ్మెల్యేగా ఉన్న మాజీ ఎమ్మెల్యే మహిళలకు భద్రత కల్పించడంలో పూర్తిగా విఫలం అయ్యారని మెదక్ నియోజక వర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ మండిపడ్డారు. మంగళవారం మెదక్ నియోజక వర్గంలో పలు కార్యక్రమాలకు విచ్చేసిన నియోజక వర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ మాట్లాడుతూ... గత పదేండ్ల బిఆర్ఎస్ ప్రభుత్వం మెదక్ కు శనిగా దాపురించిందని ఆయన ఎద్దేవ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి... ఎమ్మెల్యేగా సంవత్సర కాలంలోనే ట్రాపిక్ సమస్యలు అలాగే మహిళల యొక్క భద్రతా విషయంలో గత నెల అక్టోబర్ 28న స్వయాన



రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వినతి పత్రాని అందించిన విషయం తెలిసిందే. కాగా పట్టణంలో ట్రాఫిక్ సమస్యతో రోడ్డు ప్రమాదాలు తరుచుగా జరుగుతున్న దృష్ట్యా తక్షణమే ట్రాపిక్ పోలీస్ స్టేషన్ ను మంజూరు చేయించి ట్రాపిక్ ను కంట్రోల్ చేయించేందుకు ట్రాపిక్ పోలీసులను నియమించినట్లు ఆయన పేర్కొన్నారు. ట్రాఫిక్ సమస్యలు మరియు ట్రాపిక్ పోలీస్ యంత్రాంగం పై ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తానని, అలాగే జిల్లా ఎస్పికి పలు సూచలను జారీ చేసినట్లు పేర్కొన్నారు. అదే విధంగా మహిళలను అల్లరిమూకల నుండి రక్షించేందుకు పటిష్టమైన భద్రతను కల్పిస్తామని ఆయన పేర్కొన్నారు.

**ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ కు త్వరలోనే పక్కా బిల్డింగ్...**

ప్రస్తుతం పోలీస్ స్టేషన్ లో ట్రాపిక్ వింగ్ ను ఏర్పాటు చేసి ట్రాపిక్ సమస్యలను తగ్గించే దిశగా ట్రాపిక్ పోలీస్ స్టేషన్ ప్రారంభం అయినట్లు అదే విధంగా రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు ట్రాపిక్ పోలీస్ ల పాత్ర కీలకం అని నియోజక వర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ అన్నారు. త్వరలోనే పట్టణంలో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ కు పక్కా భవనాన్ని సమకూర్చుతానని ఆయన స్పష్టం చేసారు.

**త్వరలోనే నూతన పోలీస్ స్టేషన్ బిల్డింగ్‌లు....**

మెదక్ పట్టణంలోని రూరల్ పోలీస్ స్టేషన్ తో పాటు నియోజక వర్గంలోని పలు మండలాల్లో నూతన పోలీస్ స్టేషన్ బిల్డింగ్ ల కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వినతి పత్రం ఇచ్చినట్లు... దానిపై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారని నియోజక వర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ అన్నారు. అతి త్వరలోనే నూతన పోలీస్ స్టేషన్ బిల్డింగ్ లను కూడా ఏర్పాటు చేసుకోబుతున్నట్లు ఆయన స్పష్టం చేశారు.

## రాష్ట్రస్థాయి అండర్ 19 రైఫిల్ షూటింగ్‌లో గోల్డ్ మెడల్

- ఉజ్వాల కళాశాల విద్యార్థి ప్రతిభ



**సదాశివపేట, డిసెంబర్ 10 (జనం సాక్షి)**

రాష్ట్రస్థాయి అండర్ -19 రైఫిల్ షూటింగ్ పోటీల్లో 100 మీటర్ల ఓపెన్ సైట్ విభాగంలో ఉజ్వల జూనియర్ కళాశాల విద్యార్థి అభిషేక్ గోల్డ్ మెడల్ సాధించిన సందర్భంగా మంగళవారం ఉజ్వల కళాశాల యాజమాన్యం కళాశాల ఆవరణలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ కూచి శ్రీనివాస్ మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థి అభిషేక్ రాష్ట్రస్థాయిలో గోల్డ్ మెడల్ సాధించడం ఎంతో ఆనందంగా ఉందని, రాబోయే కాలంలో అభిషేక్ జాతీయస్థాయిలో తన ప్రతిభను కనబరిచి దేశానికి మెడల్ సాధించాలని అన్నారు. విద్యార్థిని, విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ అమరేందర్ రెడ్డి, కరస్పాండెంట్ పోల వెంకటేశం, డైరెక్టర్లు ముద్ద నాగనాథ్, రఘువర్ధన్ రెడ్డి, లెక్చరర్లు సునీత, వరలక్ష్మి, నరేష్ ,చంద్రశేఖర్, నరసింహులు, సంగమేశ్వర్రెడ్డి, గంగయ్య ,అరుణ కుమారి వైష్ణవి, రాజు, మమతా తదితరులు పాల్గొన్నారు.

# ముసాయిదా జాబితాపై అభ్యంతరాలకు అవకాశం

## అదనపు కలెక్టర్ బెన్ షాలం

**నారాయణపేట జిల్లా బ్యూరో (జనంసాక్షి)**



స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ ఏర్పాట్ల లో భాగంగా రూపొందించిన ముసాయిదా పోలింగ్ స్టేషన్ల జాబితాపై ఏవైనా అభ్యంత రాలు ఉంటే ఈ నెల 12 వ తేదీ లోపు తెలియజేయాలని అదనపు కలెక్టర్ రెవిన్యూ బెన్ శాలం రాజకీయ పార్టీల ను కోరారు.జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మంగళ వారం ఆయన గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం అయ్యారు. అదనపు కలెక్టర్ మాట్లాడు తూ, రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు కలెక్టర్ పర్య వేక్షణలో ముసాయిదా పోలిం గ్ కేంద్రాల జాబితాను రూపొందించడం జరిగింద న్నారు. ఇప్పటికే ఈ నెల 7 వ తేదీన జిల్లాలోని అన్ని మండ లాలు, గ్రామపంచాయతీలలో ముసాయిదా జాబితాను ప్రకటించామని గుర్తు చేశారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గ దర్శకాలను అనుసరిస్తూ పోలింగ్ కేంద్రాలను గుర్తిస్తూ ముసాయిదా జాబితాను రూపొందించామని వివరిం చారు. జిల్లా పరిధిలో 280 జీ.పీలు, 2544 వార్డులకు, పోలింగ్ కేంద్రాలను ముసా యిదా జాబితాలో పొందుప ర్చడం జరిగిందని వివరిం చారు. ఈ ముసాయిదా జాబితాపై ఏవైనా అభ్యంత రాలు ఉన్నట్లయితే ఈ నెల 12 వ తేదీలోపు తెలుపవ చ్చని, 12న అన్ని మండలాల్లో రాజకీయ పార్టీల ప్రతిని ధులతో ఎంపీడీఓలు నిర్వ హించే సమావేశంలోనూ అభ్యంతరాలు స్వీకరిస్తారని అదనపు కలెక్టర్ తెలిపారు. వచ్చిన అభ్యంతరాలను 13వ తేదీన పరిష్కరించడం జరుగుతుందని, జిల్లా పాల నాధికారి ఆమోదం అనంత రం ఈ నెల 17న అన్ని మండ లాలు, గ్రామపంచాయతీలలో తుది పోలింగ్ కేంద్రాల జాబితా ప్రకటించబడుతుందని అన్నారు. జిల్లావ్యాప్తం గా 4,09,090 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. కొత్త ఓటర్లు ఒకే వార్డ్ లో ఉండాలి అని రాజకీయ ప్రతినిధులు సూచించారు. ఇంకా ఏవైనా అభ్యంత రాలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ సమావేశంలో జడ్. పిసి ఈఓ భాగ్యలక్ష్మి, డిప్యూటీ సిఈఓ జ్యోతి, డిపిఓ కృష్ణ గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల కాంగ్రెస్,బిఆర్ఎస్, బిజెపి, ఎంఐఎం, టిడిపి, సిపిఎం ప్రతినిధులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో ఆత్మస్థైర్యాన్ని పెంపొందించేందుకు చర్యలు

**వనపర్తి బ్యూరో డిసెంబర్10( జనంసాక్షి)**



అన్ని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల్లో విద్యార్థుల్లో ఆత్మస్థైర్యాన్ని పెంపొందించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని అన్ని ప్రభుత్వ సంక్షేమ విద్యాసంస్థల ప్రిన్సిపల్స్ కు, ప్రైవేటు కళాశాలల ప్రిన్సిపల్స్ కు సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రైవేటు అన్ని విద్యాసంస్థల్లో విద్యార్థుల్లో ఆత్మస్థైర్యాన్ని నింపేందుకు అధ్యాపకులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి విద్యా సంస్థలో నిత్యం విద్యార్థులను మోటివేషన్ చేసేందుకు కొంత సమయాన్ని కేటాయించాలన్నారు. విద్యార్థులు శారీరకంగా మానసికంగా దృఢంగా ఉండటానికి ప్రతి విద్యాసంస్థలు క్రీడలకు ప్రత్యేకంగా సమయం కేటాయిం చాలన్నారు. నిత్యం ఆందోళనలో ఉండి, డిప్రెషన్ కు గురయ్యే విద్యార్థులను గుర్తించేందుకు ప్రత్యేకంగా 3 అధ్యాపకులను నియమించాలని చెప్పారు. అనంతరం వారికి సైకాలజిస్టుల ద్వారా మానసిక ధైర్యం పెంచేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఎవరైనా విద్యార్థులు ఒంటరిగా ఉండే డిప్రెషన్లో ఉన్నట్లు గుర్తిస్తే జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో అందుబాటులో ఉన్న సైకాలజీ విభాగం సిబ్బంది సేవలు వినియోగించుకోవాలని సూచించారు. గెలుపోటములను విద్యార్థులు అంగీకరించే విధంగా వారి మానసిక స్థితిని మలచే బాధ్యత అధ్యాపకులు తీసుకోవాల న్నారు. తద్వారా విద్యార్థుల ఆత్మహత్యలను నివారించవచ్చని చెప్పారు. మానసిక ఆరోగ్య సమస్యల కోసం 14416, బాలల సమస్యల గురించి నివేదించడానికి 1098 టోల్ ఫ్రీ హెల్ప్ లైన్ నెంబర్లను వినియోగించుకో వాలన్నారు. అదేవిధంగా, అన్ని విద్యాసం స్థల్లో యాంటీ డ్రగ్ కమిటీలను ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రభుత్వ హాస్టల్స్ లో విద్యార్థులకు వడ్డించే ఆహారం విషయం లో కూడా ప్రభుత్వంగా ఉండాలని, నువ్వే సూపర్వైజర్లు తిన్న తర్వాతనే విద్యార్థులకు వడ్డించాలని
చెప్పారు. హాస్టల్ కి స్టాక్ వచ్చినప్పుడు మెస్ కమిటీ సభ్యులు, విద్యార్థులు ఆధ్వర్యంలోనే దించుకోవాలని, తప్పనిసరిగా స్టాక్ రిజిస్టర్ మెయింటైన్ చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శ్రీనివాసులు, జిల్లా ఇంటర్మీడియట్ విద్యా శాఖ అధికారి అంజయ్య, ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ రంగారావు,
అన్ని సంక్షేమ శాఖల అధికారులు, సంక్షేమ శాఖల విద్యాసంస్థల ప్రిన్సిపల్స్, ప్రైవేటు జూనియర్ కళాశాలల ప్రిన్సిపల్స్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వ్యక్తిత్వ వికాసానికి హక్కులను ఆయుధాలుగా వాడాలి

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**



హక్కులను ఆయుధాలుగా ఉపయోగించుకొని వ్యక్తిత్వ వికాసం దిశలో ముందుకు సాగాలని ఎవరి హక్కులకు భంగం కలిగించకుండా వ్యవహ రించాలని జిల్లా ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ మహమ్మద్ ఉమర్ అన్నారు. డిసెంబర్ 10 ప్రపంచ మానవ హక్కుల దినోత్సవ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జాజాపూర్ లొ ఇంచార్జ్ హెచ్ఎం విజయ అధ్యక్షతన జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ విద్యార్థులు బాల్యం నుండే చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని అది బంగారు భవిష్యత్తుకు బాట వేస్తుందని బోధించారు.చైల్డ్ మ్యారేజ్, బాల కార్మికులు, ఉమెన్స్ హెల్ప్ లైన్లా అంశంపై మాట్లాడారు.చట్టాలపై ప్రతీ ఒక్కరు అవగాహన కలిగి ఉండాలనిపేర్కొన్నారు .లైంగిక నేరాల నుండి పిల్లల రక్షణ చట్టం (పొక్సొ న్యాయపరమైన రక్షణ, చట్టపరమైన అవగాహన మరియు రేషన్ కార్డు, బర్త్ సర్టిఫికెట్, ఆధార్ కార్డు గురించి తెలియచే సారు. హక్కులపై అవగాహన పెంచుకోవాలని వాటికి విఘాతం కలిగినప్పుడు న్యాయస్థానాలను ఆశ్రయించి సంపూర్ణ న్యాయం పొందాలని సూచించారు. న్యాయపర మైన ఏమైనా సలహాలు సూచనలు అవసరమైతే 15100 నంబర్ కు సంప్రదించాలని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో విద్యార్థులకు మానవ హక్కులకు సంబంధించిన కరపత్రాలను అందించి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో చీఫ్ డిఫెన్స్ కౌన్సిల్ లక్ష్మీపతి గౌడ్, వెంకటేష్ రూరల్ పోలీస్ స్టేషన్, నారాయణపేట పాఠశాల ఉపాధ్యాయ బృందం మధుసూదన్ రావు, భాను ప్రకాష్, మంగళ, నిర్మల, లక్ష్మణ్, శశిరేఖ, ప్రతాప్, నర్సింహ, రఘు రామేశ్వర్ వెంకటేష్, పోలీస్ సిబ్బంది,పివెల్ వి ఎస్ హన్నామ్మ, శారదా, రూపిక, విద్యార్థులు పాల్గొన్నారు.

# విధుల పట్ల అంకితభావం ఉండాలి

**వనపర్తి క్రైమ్ డిసెంబర్ 10 (జనంసాక్షి)**





**ఆత్మకూరు పోలీసు స్టేషన్ తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ రావుల గిరిధర్**

**అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులు, స్టేషన్ రికార్డుల పరిశీలన**



పోలీసులు విధుల పట్ల అంకితభావం తో ఉండి,ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండాలని వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్అన్నారు. మంగళవారం " వార్షిక తనిఖీలలో " భాగంగా వనపర్తి జిల్లా పరిధిలోని ఆత్మకూరు పోలీస్టేషన్ ను వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ సందర్శించారు. ఎస్పీకి ముందుగా ఆత్మకూరు సీఐ, శివకుమార్, పుష్ప గుచ్చం అందించి స్వాగతం పలికారు. అనంతరం ఎస్పీ పోలీసుల గౌరవ వందనం స్వీకరించి, పోలీసు స్టేషన్ ఆవరణలో మొక్కను నాటారు.
పోలీస్టేషన్ సందర్శించి స్టేషన్లో రికార్డ్స్ ను, పరిసరాలను తనిఖీ చేసి పోలీస్టేషన్ రిసెప్షన్, లాకప్ ,మెన్ బ్యారేక్, టెక్నికల్ రూం, పరిసరాలను పరిశీలించారు.
పోలీస్టేషన్ పరిధిలో ఎక్కువగా ఎలాంటి నేరాలు జరుగుతున్నాయి, ఏ ఏ ప్రాంతాలలో నేరాలు, రోడ్ ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి, ఎస్సి, ఎస్టీ అట్రాసిటీ కేసుల నమోదు వివరాలు, నేరస్థుల ప్రస్తుత పరిస్థితులు ఏవిధంగా ఉన్నవి తదితర వివరాలను పెండింగ్ లో ఉన్న కేసులు, దర్యాప్తు వివరాలను ఆత్మకూరు ఎస్సై, నరేందర్ ని అడిగి తెలుసుకున్నారు.
ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పేర్కొన్నారు. ఆత్మకూరు పట్టణంలో అనుమానిత వ్యక్తులు ఎప్పుడు కనిపించినా వెంటనే తనిఖీ చేయాలని సూచించారు. డయల్ 100 కాల్ రాగానే వెంటనే ఆయా పోలీస్ స్టేషన్ ల సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని సమస్యను పరిష్కరించేలా చూడాలని, అలాగే బ్లూకోల్ట్స్, పెట్రోల్ కార్ నిరంతరం 24X7 గస్తీ నిర్వహించేటట్లు ఆయా సిబ్బంది ద్వారా చర్యలు చేపట్టాలని సూచించారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిపై కేసులు నమోదు చేయాలని సూచించారు. ఈ వార్షిక తనిఖీ కార్యక్రమంలో ఆత్మకూరు ఇన్స్పెక్టర్, శివకుమార్, ఆత్మకూరు ఎస్సై,వి,నరేందర్ పోలీసు సిబ్బంది తదితరులు ఉన్నారు

# సముద్రాల గ్రామానికి సర్పంచ్ ఎస్సీ రిజర్వేషన్ అవకాశం కల్పించాలి

**కోహెడ డిసెంబర్ 10:(జనంసాక్షి )**

మండలములోని సముద్రాల గ్రామానికి గత 50 సంవత్సరాల నుండి సర్పంచ్ ఎస్సీ రిజర్వేషన్ రానందున మంగళవారం కలెక్టర్ కు ప్రజావాణిలో గ్రామానికి చెందిన చింతకింది సింగరయ్య వినతి పత్రం అందజేశారు. డ్రా పద్ధతిలో , రొటేషన్ పద్ధతిలో గాని సముద్రాల గ్రామానికి ఇప్పటి వరకు ఎస్సి రిజర్వేషన్ సర్పంచి అవకాశం రాలేదని ఆయన అన్నారు. ఇప్పటి వరకు బీసీ మహిళ, బీసీ జనరల్, ఓసి జనరల్ మాత్రమే వచ్చాయని ఆయన వినతి పత్రం లో పేర్కొన్నట్లు తెలిపారు. గ్రామంలో ఉన్నటువంటి రాజకీయ నాయకులు ఎస్సీ రిజర్వేషన్ రాకుండా అడ్డుకుంటున్నారని కలెక్టర్ కి ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నట్లు తెలిపారు. కనీసం ఈ సారైన సముద్రాల గ్రామానికి సర్పంచ్ ఎస్సీ రిజర్వేషన్ అవకాశం కల్పించాలని నేడు కలెక్టర్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగిందని ఆయన అన్నారు. అనంతరం వినతి పత్రాన్ని డిపిఓ పంపిస్తామని కలెక్టర్ అన్నారని తెలిపారు. అలాగే పది రోజుల తరువాత డిపిఓ ను కలవడం జరుగుతుందని సింగరయ్య తెలియజేశారు.

# ఆశ వర్కర్లపై పోలీసుల లాఠీచార్జి హక్కుల ఉల్లంఘనే..

**గద్వాల నడిగడ్డ, డిసెంబర్ 10 (జనంసాక్షి)**



ఆశ వర్కర్లపై పోలీసులు లాటి చార్జి చేయడము హక్కుల ఉల్లంఘనేనని సి ఎం ఎస్ రాష్ట్ర కన్వీనర్ బన్నూరు జ్యోతి అన్నారు.మహిళలపై జరుగుతున్న హింస మానవ హక్కులను అణచి వేయడమేనని, అందుకే ప్రపంచవ్యాప్తంగా మహిళలపై జరుగుతున్న హింసను రూపుమాపాలని ఐక్యరాజ్యసమితి 2000 ఫిబ్రవరి 7న ఒక తీర్మానం చేసిందని,అప్పటినుంచి ప్రపంచ వ్యాప్తంగా ప్రతి ఏడాది నవంబర్ 25వ తేదీ నుండి డిసెంబర్ 10 వరకు స్త్రీలపై హింసకు వ్యతిరేకంగా వివిధ దేశాల్లో మహిళల హక్కుల కోసం అనేక సంస్థలు పనిచేస్తున్నాయని, అయినా కానీ మహిళలకు,దళితులకు,మైనారిటీలకు,ఆదివాసి గిరిజనులల హక్కులు అణిచివేయబడుతూనే ఉన్నాయని,మానవ హక్కులు మహిళల హక్కులే అని నినాదాలు ఇస్తున్న సమయంలో వేల సంఖ్యలో ఉన్న ఆశా వర్కర్లపైపై సోమవారము హైదరాబాద్ లో పోలీసులు చేసిన లాటి చార్జిని చైతన్య మహిళా సంఘం తీవ్రంగా ఖండిస్తుందని ఆమె అన్నారు. 18 వేలు జీతం పెంచుతామని రేవంత్ రెడ్డి తన ఎన్నికల ప్రణాళికలో పేర్కొన్నాడని, సీఎంగా పదవి బాధ్యత తీసుకున్న సంవత్సరం కావస్తున్న ఆశా వర్కర్లకు ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకోలేకపోయాడని,దీనితో ఆశా వర్కర్లు పెద్ద ఎత్తున తమ హెడ్ ఆఫీసు ముందు ధర్నా చేస్తున్న సమయంలో మగ పోలీసులు వీరిని గుంజి,లాగి లాటి చార్జీ చేయడం అమానుషం అని,దీనివల్ల ఇద్దరు మహిళలు
తీవ్రంగా గాయపడ్డారని,ఇది మానవహక్కుల ఉల్లంఘనే అవుతుందని, వెంటనే ఆశ వర్కర్లపై చెయ్యి చేసుకున్న మగ పోలీసులపై చర్య తీసుకోవాలని, ఆశాలకు రేవంత్ రెడ్డి ఇచ్చిన వాగ్దాన ప్రకారము వేతనాన్ని 18 వేలకు పెంచాలని చైతన్య మహిళా సంఘం డిమాండ్ చేస్తుందని జ్యోతి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా చైతన్య మహిళా సంఘం అధ్యక్షురాలు జయమ్మ,
కార్యదర్శి రేవతి,సభ్యులు నర్సమ్మ, పార్వతి తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యంగా జీవించడం మానవ హక్కు

## ప్రజా ఆరోగ్యాన్ని కాపాడటంలో వైద్యశాఖ ముఖ్యం

## సీనియర్ సివిల్ జడ్జి జయరాం రెడ్డి

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):**



ఆరోగ్యంగా జీవించడం మానవ హక్కు అని,
ప్రజా ఆరోగ్యాన్ని కాపాడటంలో వైద్యశాఖ ముఖ్యమని సీనియర్ సివిల్ జడ్జి, న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కే. జయరాం రెడ్డి అన్నారు. మానవ హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లాకేంద్రంలోని ఐడిఓసి కాన్ఫరెన్స్ హాలులో మంగళవారం సమావేశం నిర్వహించారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో జడ్జి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ఆరోగ్యంగా జీవించే హక్కును కల్పించిందని చెప్పారు.గ్రామీణ స్థాయిలో ప్రజా ఆరోగ్యాన్ని కాపాడటంలో వైద్య శాఖ సిబ్బంది నిరంతరం కృషి చేయాలని అన్నారు. నాగరిక సమాజంలో లింగ వివక్షతకు తావు లేదని, లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం నేరమని జడ్జి పేర్కొన్నారు. ఆర్టికల్ పధ్నాలుగు ప్రకారం చట్టం ముందు అందరూ సమానం అనే హక్కును పొందడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి మధుసూదన్ గారు, ప్రోగ్రాము ఆఫీసర్ డాక్టర్ శ్రీదేవి, ఏ ఎం ఎం లు మరియు న్యాయసేవాధికార సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిభా పాటవాలుంటే అన్నీ సాధ్యమే



**మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి**

**వనపర్తి,డిసెంబర్11 (జనంసాక్షి)**

ప్రతిభా పాటవాలు కనబరచే వారికి అన్ని అవకాశాలు సులభంగా సాధ్యం అవుతాయని మాజీ వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఉద్బోధించారు. వనపర్తి మండల పరిధిలోని చందాపురం గ్రామానికి చెందిన బాబు-అలివేలమ్మ దంపతుల కుమారుడు అనిల్ కుమార్ రెండోసారి లెక్చరర్ ఉద్యోగం సాధించిన సందర్భంగా మాజీ మంత్రి మంగళవారం తన నివాసంలో శాలువా కప్పి సన్మానించారు.చందాపూర్ గ్రామానికి చెందిన యువకుడు టీజీపీఎస్సీ బుధవారం విడుదల చేసిన జనరల్ జూనియర్ లెక్చరర్ ఫలితాలలో వనపర్తి మండలం చందాపూర్ గ్రామానికి చెందిన అనిల్ కుమార్ తెలుగు సబ్జెక్టులో గెజిటెడ్ లెక్చరర్ ఉద్యోగం సాధించారు. నాలుగు నెలల క్రితం వెలుబడిన గురుకుల ఫలితాల్లో ఎంపికై జూనియర్ లెక్చరర్ గా పెద్దమందడి ట్రైబల్ కళాశాలలో విధులు నిర్వహిస్తున్నారు. టీఎస్ సెట్, యూజీసీ నెట్, జేఆర్ఎఫ్ లు సాధించి " సమకాలీన తెలంగాణ గజల్ ఒక పరిశీలన 2001-2020" అంశంపై ఉస్మానియా యూనివర్సిటీలో పి.హెచ్.డి చేస్తున్నారు. ప్రతిభావంతుడిని సత్కరించిన నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ పేదరికం చదువుకు అడ్డం రాదని , క్రమ శిక్షణ పట్టుదల ఉంటే లక్ష్యాన్ని చేరవచ్చని అన్నారు. మరోసారి లెక్చరర్ గా ఉద్యోగ సాధించడం పట్ల అనిల్ కుమార్ ను అభినందిందించి శుభాకాంక్షలు చెప్పారు. ఈ కార్యక్రమంలో వనపర్తి బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు చిట్యాల రాము ,మండల ఉపాధ్యక్షులు కురుమూర్తి, నాయకులు హేమంత్ ముదిరాజ్ , సూర్యవంశం గిరి, గ్రామ ప్రెసిడెంట్ నాగరాజు , దత్తాయపల్లి వెంకటేష్ ,జగత్ పల్లి వెంకటేష్ , నరసింహ, తవేరా శ్రీను ,తోట శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# చేర్యాల డివిజన్ సాధనకు త్వరలో మంత్రుల బృందాన్ని కలుస్తాం



**సమగ్ర సమాచారంతో కలెక్టర్ కు నివేదిక అందిస్తాం**

**జేఏసీ చైర్మన్ డాక్టర్ ఆర్. పరమేశ్వర్**

**చేర్యాల (జనంసాక్షి) డిసెంబర్ 10 :**

చేర్యాల రెవెన్యూ డివిజన్ సాధన కోసం త్వరలో మంత్రుల బృందాన్ని కలుస్తామని జేఏసీ చైర్మన్ డాక్టర్ రామగల్ల పరమేశ్వర్ తెలిపారు. మంగళవారం చేర్యాల మండల కేంద్రంలోని జేఏసీ కార్యాలయంలో అందె బీరయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. చేర్యాల ప్రాంత ప్రజల చిరకాల కోరిక ఈ ప్రాంత రాజకీయ ఆర్థిక భౌగోళిక పరిస్థితులపై త్వరలో రాష్ట్ర మంత్రుల బృందాన్ని కలిసి వినతిపత్రం సమర్పిస్తామన్నారు. సమగ్ర సమాచారంతో సిద్దిపేట జిల్లా కలెక్టర్ కు నివేదిక అందిస్తామని తెలిపారు. రెవెన్యూ డివిజన్ సాధనకు భవిష్యత్ కార్యాచరణ పై సుదీర్ఘంగా చర్చించారు. ఈసమావేశంలో జేఏసీ ప్రతినిధులు పుర్మ ఆగంరెడ్డి, గిరి కొండల్ రెడ్డి, అందె అశోక్, బుట్టి సత్యనారాయణ, బుట్టి భిక్షపతి, పాకాల ఇసాక్, తడక లింగమూర్తి, ఆవుశర్ల యాదయ్య, పాల లక్ష్మీ నారాయణ, చెరుకు రమణా రెడ్డి, సుందరగిరి భాస్కర్, మేక మల్లేశం, దాసరి శ్రీకాంత్, ఈరి భూమయ్య, చందా శ్రీకాంత్, కుడిక్యాల బాల్ మోహన్, జంగిలి యదగిరి, కర్క తిరుపతి రెడ్డి, కరెడ్ల రఘుపతి రెడ్డి, పిల్లి చంద్రం, గూడ రాజిరెడ్డి, కత్తుల భాస్కర్ రెడ్డి, ఎగుర్ల ఎల్లయ్య, ఒగ్గు తిరుపతి, పోలోజు కుమార్, తదితరులు పాల్గొన్నారు.

జనంసాక్షి www.janamsakshi.org
బుధవారం 11 డిసెంబర్ 2024

# విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో విద్యుద్ఘాతంతో రైతు మృతి

- నరసింహపురంలో విద్యుదాఘాతంతో రైతు మృతి చెందిన ఘటన
- వరస ఘటనలతో భయభ్రాంతులకు గురవుతున్న రైతులు
- విద్యుత్ తీగలు వేలాడిన పట్టించుకోని విద్యుత్ అధికారులు

**చింతకాని, డిసెంబర్ 10 (జనంసాక్షి)**

చింతకాని మండలంలో విద్యుదాఘాతంతో రైతులు మృతి చెందుతున్న ఘటనలు చూస్తూనే ఉన్న దీనంతటికీ కారణం విద్యుత్తు అధికారుల నిర్లక్ష్య వైఖరినే కారణమని బాధితులు తెలుపుతున్నారు. లచ్చగూడెం విద్యుదాఘాతంతో రైతు మృతి చెందిన ఘటన మరువకముందే మంగళవారం నరసింహపురం గ్రామంలో దొడ్డ శ్రీను అనే రైతు 55 సంవత్సరాలు తన వరి



పొలంలో పండిన వరి ధాన్యాన్ని ఎండబెట్టుకునేందుకు ఒకచోట పట్టాలు పరిసి ట్రాక్టర్ టక్కు పైకి లేపుతుండగా టక్కుకి విద్యుత్ తీగల తగిలి వెనుక డోర్ తీస్తున్న శ్రీను విద్యుత్ షాక్ కు గురై అక్కడకక్కడే మృతి చెందాడు. చింతకాని మండలంలో చాలా చోట్ల లెవెన్ కె.వి విద్యుత్ తీగలు కిందకు వేలాడుతూ కనిపిస్తూ ఉన్నాయి. దీనిపై విద్యుత్ ఏ.ఈ కింద స్థాయి అధికారులు పర్యవేక్షణ లేకపోవడమే కారణమని మృతి చెందిన రైతు కుటుంబీకులు తెలుపుతున్నారు. రైతులు పొలాలలో విద్యుత్ తీగలు చేయి లేపితే చేతికి అందే అంత ఎత్తులోనే విద్యుత్ తీగల వేలాడటం చాలా దృష్టకరం. ఇలా మండలంలో విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో కిందకు వేలాడుతున్న తీగలను కూడా పర్యవేక్షించని విద్యుత్ అధికారుల తీరు వలనే రైతులు విద్యుత్ షాక్ తో మృతి చెందుతున్నారని బాధితుల తెలుపుతున్నారు. వరుస ఘటనలతో ఒకే గ్రామంలో ఇద్దరు విద్యుత్ విఘాతానికి బలైన పరిస్థితి కనిపిస్తుంది మొన్న జల్లి రాము నేడు దొడ్డ శీను, ఇలా చెప్పుకుంటూ పోతే ఇంకెంత మంది రైతులని బలి కొంటారు అని రైతు కుటుంబీకులు భయభ్రాంతులకు గురవుతున్నారు. విద్యుత్ అధికారుల నిర్లక్ష్య వైఖరి పై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని బాధితులు వేడుకుంటున్నారు. దీంతో మృతుడు కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు చింతకాని ఎస్సై షేక్ నాగుల మీరా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తునట్లు తెలిపారు.

## ఇందిరమ్మ ఇళ్ల సర్వేను క్షేత్రస్థాయిలో పరిశీలన

- కలెక్టర్ హనుమంతరావు



**భువనగిరి కలెక్టరేట్, డిసెంబర్ 10 (జనంసాక్షి)**

ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రక్రియను క్షేత్రస్థాయిలో కలెక్టర్ హనుమంతరావు పరిశీలించారు. మంగళవారం రోజు భువనగిరి పట్టణంలోని సంతోష్ నగర్, వార్డు 5 లో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రక్రియను కలెక్టర్ హనుమంత రావు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల వివరాలను ప్రత్యేక మొబైల్ యాప్ లో నమోదు చేస్తున్న తీరును పరిశీలించారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా పక్కాగా లబ్ధిదారుల వివరాలను సేకరిస్తూ ఆన్లైన్ లో సజావుగా నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు. లబ్ధిదారులతో కలెక్టర్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ రామాంజులరెడ్డి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ హౌసింగ్ శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించినందుకు సుడా చైర్మన్‌కు సన్మానం

**కరీంనగర్, డిసెంబర్ 10 (జనంసాక్షి)**



మానేర్ డ్యాం కట్ట పై ప్రతి రోజు వందల మంది వాకర్స్ వాకింగ్ చేస్తారు ఉదయం అయిదు గంటలకు వాకింగ్ కు వచ్చే వారికి కట్ట పై లైట్లు వెలుగక పోవడం వల్ల చీకటిలో వాకింగ్ చేసే పరిస్థితి ఉండేది. ముళ్ళ పొదలు పెద్ద పెద్ద చెట్లు పెరగడం వల్ల పాములు క్రిమి కీటకాలు కనిపించేవి వీటన్నిటితో వాకర్స్ తీవ్ర ఇబ్బందులు పడ్డారు. సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పది హేను రోజుల క్రితం అన్ని వాకింగ్ ప్రదేశాలకు వెళ్ళి సమస్యలు తెలుసుకున్నారు. మానేర్ వాకర్స్, లేక్ వాకర్స్, శ్రీ వేంకటేశ్వర కాలని వాకర్స్ వారి సమస్యలు చెప్పుకోగా వెంటనే అధికారులతో మాట్లాడి చెట్లు కొట్టించడమే కాకుండా లైట్ల సమస్యను పరిష్కరించారు. సమస్యలు పరిష్కారమైనందున సంతోషంగా మానేర్ వాకర్స్ సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డిని సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.

# ఏరుగట్ల రైతుల సమస్యను పరిష్కరించిన ఆర్డీవోకు కృతజ్ఞతలు

**కల్లూరు, డిసెంబర్ 10 (జనంసాక్షి)**

సత్తుపల్లి నియోజకవర్గం పెనుబల్లి మండల పరిధిలోని ఏరుగట్ల గ్రామంలో వరి పంట సాగు చేసిన రైతుల సమస్యలను పరిష్కరించేందుకు చొరవ చూపిన కల్లూరు ఆర్డిఓ రాజేంద్ర గౌడ కు ఆ గ్రామ రైతులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఏరుగట్ల గ్రామంలో గత 45 రోజుల నుండి మూడు కల్లాల్లో సుమారు 30 లారీల వరి ధాన్యాన్ని ఆరబెట్టుకొని కొనుగోలు కోసం రైతులు ఎదురుచూస్తున్నారు. రైతుల సమస్యను ఇటీవల భారతీయ జనతా పార్టీ జాతీయ నాయకులు పొంగులేటి సుధాకర్ రెడ్డి దృష్టికి ఏరుగట్ల రైతులు తీసుకెళ్లారు. దీంతో తక్షణమే స్పందించిన పొంగులేటి సుధాకర్ రెడ్డి రైతుల సమస్యను జిల్లా కలెక్టర్,జాయింట్ కలెక్టర్ ఆర్ డి ఓ అధికారుల దృష్టికి తీసుకెళ్లి, కల్లల్లో మగ్గుతున్న ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి రైతులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. మంగళవారం బిజెపి పార్లమెంట్ కమిటీ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వర రావు ఆధ్వర్యంలో ఏరుగట్ల గ్రామ రైతులను వెంటబెట్టుకొని కల్లూరు ఆర్డీవోని కలిసి సమస్య వివరించారు. కలెక్టర్ జాయింట్ కలెక్టర్ తో ఆర్డిఓ మాట్లాడి రేపటి నుంచి ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి పడిగల మధుసూదన్ రావు పెనుబల్లి మండల అధ్యక్షుడు బొర్రా నరసింహారావు కల్లూరు మండల ప్రధాన కార్యదర్శి తుమ్మలపూడి పెద్ద పుల్లారావు,కల్లూరు మండల కిసాన్ మోర్చా అధ్యక్షుడు



నరసింహారావు ఏరుగట్ల రైతులు పాల్గొన్నారు.

## ఈ నెల 14న మెగా లోక్ అదాలత్



**దేవరకొండ, డిసెంబర్ 10 (జనంసాక్షి)**

వివాదాలు అనేవి పెంచుకోవాలనుకుంటే జీవితాంతం కొనసాగుతాయని, అందుకు రాజీమార్గమే రాజ మార్గమని జాతీయ మెగా లోక్ అదాలత్ ఈ నెల 14వ తేదీన నిర్వహిస్తున్నామని, జాతీయ లోక్ అదాలత్లో ఎక్కువ కేసులు పరిష్కరించేందుకు పోలీసులు, న్యాయవాదులు కృషి చేయాలని సీనియర్ సివిల్ జడ్జి కమ్, దేవరకొండ మండల న్యాయ సేవ సంస్థ అధికారి సంస్థ చైర్మన్ కే. అనిత పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం న్యాయవాదులు, పోలీసు శాఖ, ఎక్సైజ్ శాఖ తో సమావేశం నిర్వహించి ప్రతి పోలీస్ స్టేషన్ నుండి సమగ్ర సమాచారాన్ని తీసుకున్నారు. ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జ్ మాట్లాడుతూ క్షణికావేశంలో భార్యాభర్తల మధ్య,అన్నదమ్ముల మధ్య జరిగిన అభివాదాలను సామరస్య పూర్వకంగా పరిష్కరించుకోవాలన్నారు. ఈ సమావేశం లో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ పి రవీందర్, అదనపు జూనియర్ సివిల్ జడ్జి కెవిఎస్ హరీష్ బాబు,సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ బి చెన్నయ్య, బార్ అసోసియేషన్ అధ్యక్షులు గాజుల ఆంజనేయులు, ఏ జి పి నెమ్మికంటి రమా శంకర్,ఇతర న్యాయవాదులు పోలీసు, ఎక్సైజ్ శాఖ సిఐలు ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆరోగ్యమందిర్ ఆకస్మికంగా తనిఖీ



**మర్రిగూడ, డిసెంబర్ 10 (జనం సాక్షి)**

మర్రిగూడ మండలంలోని తిరుగండ్లపల్లి ఆరోగ్యమందిర్ ను ఆకస్మికంగా నల్లగొండ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పుట్ల శ్రీనివాస్ తనిఖీ చేశారు, ఆరోగ్య కేంద్ర రికార్డు లు పరిశీలించి సిబ్బందికి పలు రకాల సూచనలు చేశారు, రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుం టామని హెచ్చరించారు. అంగన్వాడీ కేంద్రాల్లో గర్భిణీ స్త్రీల కు అందుతున్న సదుపాయాలు, కిచెన్, ఆహార నాణ్యత ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ కేస రవి, మర్రిగూడ పిహెచ్సి ఇన్చార్జ్ డాక్టర్ షాలిని, తిరుగండ్లపల్లి ఏఎన్ఎం పైమీన్ మరియు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# మండల స్థాయి సీఎం కప్ క్రీడలు ప్రారంభం..

**జూలూరుపాడు, డిసెంబర్ 10 (జనంసాక్షి)**

మండల స్థాయి సీఎం కప్ క్రీడలు సోమవారం జూలూరుపాడు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అటహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ క్రీడలను మండల ప్రత్యేక అధికారి రుక్మిణిదేవి మండల పరిషత్ అభివృద్ధి అధికారి కరుణాకర్ రెడ్డి, మండల విద్యాశాఖ అధికారి జుంకీలాలతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పల్లెల్లో ఉన్న విద్యార్థులు, యువతీ, యువకుల్లో నైపుణ్యాలను పెంపొందించడం కోసం పల్లెల నుండి ప్రపంచ స్థాయికి విద్యార్థులను యువతను క్రీడల్లో ఉన్నత స్థాయికి తీసుకువెళ్లాలన్న సదుద్దేశంతో సీఎం కప్ క్రీడా పోటీలను నిర్వహించడం జరుగుతుందన్నారు. అందులో భాగంగానే గ్రామస్థాయిలో ఈనెల 7 8 తేదీలలో క్రీడా పోటీలు నిర్వహించడం జరిగిందని అక్కడ ప్రతిభ కనబరిచిన వారిని మండల స్థాయికి ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఈరోజు నుండి మూడు రోజులపాటు మండల స్థాయి క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతుందని మండల స్థాయిలో ప్రతిభ



కనబరిచిన వారిని ఈనెల 16, 17, 18 తేదీలలో జిల్లా స్థాయిలో జరిగే సీఎం కప్ క్రీడా పోటీలుకు ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. మండలం నుండి జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులు, యువత జిల్లా స్థాయిలో కూడా మంచి ప్రతిభను కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికై మండలానికి మంచి పేరు తేవాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి తులసీరామ్, ప్రధానోపాధ్యాయులు లక్ష్మీనరసయ్య, మీరా సాహెబ్, ఉపాధ్యాయులు ఆర్ శ్రీనివాసరావు, శాంత కుమారి, లలిత ఆయా పాఠశాలల పిఈటిలు పాల్గొన్నారు.

## అంకురా హాస్పిటల్లో 14 ఏళ్ల బాలుడికి ఐఐహెచ్ నిర్ధారణ

**ఖైరతాబాద్, డిసెంబర్ 10 (జనంసాక్షి)**



అంకురా హాస్పిటల్ ఫర్ ఉమెన్, చిల్డ్రన్, మహిళలు, పిల్లల ఆరోగ్యంలో ప్రత్యేక సేవలకు ప్రసిద్ధి చెందిన ప్రముఖ ఆరోగ్య సంరక్షణ సంస్థ, 14 ఏళ్ల బాలుడిలో ఇడియోపతిక్ ఇంట్రాక్రానియల్ హైపర్‌టెన్షన్ (ఐఐహెచ్) యొక్క అరుదైన కేసును నిర్ధారించి నట్లు అంకురా హాస్పిటల్ ఫర్ ఉమెన్ అండ్ చిల్డ్రన్ పీడియాట్రిక్ ఇంటెన్సివిస్ట్ డాక్టర్ కె.ఉదయ్ కుమార్ తెలిపారు. అంకురా హాస్పిటల్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ కృష్ణ ప్రసాద్ వున్నం, పీడియాట్రిక్ న్యూరాలజిస్ట్ డాక్టర్ అమోల్ కుమార్ జాదవ్ లతో కలసి ఆయన మాట్లాడుతూ రోగిని గచ్చిబౌలిలోని అంకురా ఆసుపత్రికి తీసుకురాగా, అతని విద్యా పనితీరు మరియు రోజువారీ కార్యకలాపాలపై ప్రభావం చూపుతూ చాలా కాలంగా పునరావృత తలనొప్పితో బాధపడుతున్నారని అన్నారు. పిల్లల తల్లిదండ్రులు గత ఐదేళ్లుగా దీర్ఘకాలిక అనాల్జెసిక్స్, ఆయుర్వేద మందులు తీసుకోవ డంతో పాటు పునరావృతమయ్యే తలనొప్పి కోసం అనేకసార్లు వైద్య సంరక్షణను కోరినప్పటికీ, లక్ష ణాలలో ఉపశమనం లేదన్నారు. తల నొప్పులు తీవ్రతరం కాకుండా, పిల్లవాడు బరువు పెరగడం, కళ్లు తిరగడం, కాంతికి భయపడడం వంటి ఇతర లక్షణాలను అనుభవిస్తాడని, చివరికి వారు గచ్చిబౌలిలోని మహిళలు, పిల్లల కోసం అంకురా ఆసుపత్రిని సందర్శించడానికి దారితీసిందన్నారు.

## ఎస్సీ వర్గీకరణ వెంటనే అమలు చేయాలి



అల్వాల్, డిసెంబర్ 10 (జనంసాక్షి)

తెలంగాణలో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణను వెంటనే అమలు చేయాలని మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ ,మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నేతలు డిమాండ్ చేశారు. రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ లో జస్టిస్ షమీమ్ అక్తర్ ను కలసి, సుప్రీం కోర్టు తీర్పు ఆధారంగా మాదిగలకు వారి జనాభా నిష్పత్తి ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో భైరపోగు శివకుమార్ మాదిగ స్టేట్ సెక్రటరీ – మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్, యం అర్ పి యస్ సీనియర్ నాయకులు యాదగిరి, శ్రీనివాస్,నవీన్ తదితరులు పాల్గొన్నారు

## పేదలకు భరోసా సీఎంఆర్ఎఫ్

- ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డి



**హత్నూర, డిసెంబర్ 10 (జనం సాక్షి)**

అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేదలకు సిఎంఆర్ఎఫ్ భరోసాగా ఉంటుందని ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డి అన్నారు. మండలంలోని కోడిపాక గ్రామానికి చెందిన మల్లారెడ్డి ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సిఎంఆర్ఎఫ్ కు దరఖాస్తు చేసుకోగా రూ.60 వేలు విలువ గల చెక్కును మంగళవారం బాధితుడికి ఆమె చేతులు మీదుగా అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నర్సింలు,నర్సింహారెడ్డి, ఆగమయ్య, కృష్ణ,సాజిద్,సురేష్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## వ్యవసాయ గణన పకడ్బందీగా నిర్వహించండి

**భువనగిరి కలెక్టరేట్, డిసెంబర్ 10 (జనంసాక్షి)**



11వ వ్యవసాయ గణన పకడ్బందీగా నిర్వహించాలని, వ్యవసాయ అధికారులు రైతులకు అండగా వుంటూ క్షేత్రస్థాయిలో తిరిగి రైతుల తో మమేకం అవుతూ రైతుల సమస్యలను తెలుసుకోవాలని కలెక్టర్ హనుమంత రావు అన్నారు. మంగళవారం రోజు కలెక్టరేట్ సమావేశం మందిరంలో 11వ వ్యవసాయ గణన శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ శిక్షణ హాజరైన వారికి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా డి ఏ ఓ, యమ్ ఏ ఓ, ఏ ఈ ఓ ల కు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమం లో జిల్లా ప్రణాళికా అధికారి శామ్యూల్, ఎస్ ఓ రాజమ్మ ,జిల్లా వ్యవసాయాధికారి గోపాల్, అసిస్టెంట్ డైరక్టర్ అగ్రికల్చర్ అధికారి నీలిమ అగ్రికల్చర్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్లు, ఎమ్ పి స్ ఓ లు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## 12 లోపు అభ్యంతరాలు తెలియజేయండి

- కలెక్టర్ హనుమంతరావు


**భువనగిరి కలెక్టరేట్, డిసెంబర్ 10 (జనం సాక్షి)**



పోలింగ్ స్టేషన్‌ల జాబితాపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే డిసెంబర్ 12 లోపున తెలియజేయాలని రాజకీయ పార్టీలకు కలెక్టర్ హనుమంతరావు సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా రూపొందించిన ముసాయిదాపై మంగళవారం రోజు మినీ మీటింగ్ హాల్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్ తో కలిసి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ముసాయిదా పోలింగ్ కేంద్రాల జాబితాను రూపొందించడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్, జిల్లా గ్రామీణభివృద్ధి అధికారి నాగిరెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి సునంద, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## సైబరాబాద్ కమిషనరేటుకు డిఎస్సిఐ ఎక్సలెన్స్ అవార్డ్

**శేరిలింగంపల్లి, డిసెంబర్ 10 (జనంసాక్షి)**



సైబరాబాద్ కమిషనరేట్ కార్యాలయానికి డిఎస్సిఐ(డాటా సెక్యూరిటీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా) ఎక్సలెన్స్ అవార్డ్ 2024 లభించింది. ఈ మేరకు దేశ రాజధాని ఢిల్లీలో నిర్వహించిన నాస్కోమ్- డిఎస్సిఐ సెక్యూరిటీ వార్షిక సమాచార సమ్మిట్ లో అవార్డును ప్రధానం చేయడం జరిగింది. ఎక్సలెన్స్ ఇన్ కెపాసిటీ బిల్డింగ్ ఆఫ్ లా ఎన్ఫోర్స్మెంట్ ఏజెన్సీస్ విభాగం పనితీరును ప్రశంసిస్తూ డిఎస్సిఐ-2024 అవార్డును బహుకరించినట్లు సైబరాబాద్ పోలీస్ అధికారులు తెలిపారు. తెలంగాణ పోలీస్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ అనే సంస్థను 2023లో స్థాపించి పోలీసు వ్యవస్థలో ఆధునీకరణను చొప్పించి కేసుల పరిష్కారానికి, పోలీసుల పనితీరుకు మెరుగులు అద్దుతూ ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర పోలీసు వ్యవస్థ దేశంలోనే అత్యున్నత స్థానంలో కొనసాగుతుందని గత సంవత్సర కాల పనితీరును ప్రామాణికంగా తీసుకున్న నాస్కోమ్-డిఎస్సిఐ సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయానికి అవార్డును బహుకరించినట్లు వారు తెలిపారు. డిఎస్సిఐ అవార్డు ఓవైపు సైబరాబాద్ కమిషనరేట్ కార్యాలయ పనితీరును ప్రతిబింబిస్తూనే మరోవైపు మరింత బాధ్యతను పెంచినట్టు అయిందని పోలీస్ అధికారులు తెలిపారు.

# భక్తులు మెచ్చేలా ముక్కోటి ఉత్సవాల ఏర్పాట్లు చేయాలి

**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

**భద్రాచలం, డిసెంబర్ 10 (జనంసాక్షి)**

భక్తులు మెచ్చేలా ముక్కోటి ఉత్సవాల ఏర్పాట్లు చేయాలని, వచ్చిన భక్తులు సంతోషంగా ఇంటికి వెళ్లేలా అధికారులకు అప్పగించిన విధులను అంకితభావంతో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. మంగళవారం భద్రాచలం ఆర్డీవో కార్యాలయం లోని సమావేశ మందిరంలో ముక్కోటి ఏకాదశి మహోత్సవాలు నిర్వహణ పై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిర్దేశించిన పనులను ఎలాంటి లోటుపాట్లు లేకుండా సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు.



మహోత్సవ ఏర్పాట్లు పర్యవేక్షణ భద్రాచలం ఆర్డీవో, బందోబస్తు ఏర్పాట్లు పోలీస్ శాఖ చేపట్టాలని చెప్పారు. లాడ్జి, హోటల్ యజమానలనులతో సమావేశం నిర్వహించి ధరల నిర్ణయించాలని ఆర్డీవోకు సూచించారు. ఆలయ పరిసరాల్లో సీసీటీవీ లు ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశించారు. భద్రాచలం, దుమ్ముగూడెంలోని దేవాలయాలను విద్యుత్ దీపాలతో అలంకరించాలని సూచించారు. భక్తులు మహోత్సవాలు వీక్షణకు ఎల్ఈడి స్క్రీన్స్ ఏర్పాటు చేయాలని, హంస వాహనం తనిఖీ చేసి ధ్రువీకరణ నివేదిక సమర్పించాలని ఇరిగేషన్ ఈ ఈ ని ఆదేశించారు. హంస వాహనంలోకి పరిమిత సంఖ్యలో మాత్రమే అనుమతించాలన్నారు. ఈ సమావేశంలోజిల్లా ఎస్పీ రోహిత్ రాజ్, ఐటీడీఏ పీవో రాహుల్, అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, ఈవో రమాదేవి, భద్రాచలం ఆర్డీవో దామోదరరావు జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల కోసం కేంద్రం స్కీమ్..

## కనీసం రూ. 1000 చాలు..

### వడ్డీతోనే రూ. 32 వేలు.. 43 లక్షల అకౌంట్లు ఓపెన్!



కేంద్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల కోసం ఎన్నో పొదుపు పథకాల్ని తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే మహిళల కోసం.. ప్రత్యేకంగా మహిళా సమ్మాన్ స్కీమ్‌ను గతేడాది బడ్జెట్ సందర్భంగా లాంఛ్ చేసిన సంగతి తెలిసిందే. దీంట్లో స్థిరంగా 7.50 శాతం వడ్డీ రేటు ఉంటుంది. కనీసం రూ. 1000 నుంచి కూడా ఇందులో డిపాజిట్ చేసేందుకు వీలు ఉంటుంది. ఈ పథకం పూర్తి వివరాల్ని చూద్దాం.మహిళల కోసం కేంద్రం స్కీమ్ – మహిళా సమ్మాన్ పథకం 2023 బడ్జెట్ సమయంలో ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం.. మహిళల కోసం ప్రత్యేకంగా మహిళా సమ్మాన్ సేవింగ్స్ సర్టిఫికెట్ పథకం ప్రకటించిన సంగతి తెలిసిందే. కొద్ది రోజుల్లోనే అది లాంఛ్ అయింది. మహిళలకు ఆర్థిక సాధికారత కల్పించాలన్న ఉద్దేశంతోనే కేంద్రం ఈ స్కీమ్ లాంఛ్ చేసింది. దీని కింద వార్షిక ప్రాతిపదికన 7.50 శాతం స్థిర వడ్డీ రేటు అందిస్తోంది. ఈ పథకం ప్రవేశపెట్టిన వెంటనే చాలా మంది ఇందులో చేరేందుకు ఆసక్తి చూపించారు. ఇక ఇప్పటివరకు ఈ స్కీం కింద ఏకంగా 43,30,121 లక్షల అకౌంట్లు ఓపెన్ అయ్యాయి. 2024, అక్టోబర్ 10 వరకు ఇంత మంది చేరినట్లు 2024, డిసెంబర్ 3న రాజ్యసభలో ఒక ప్రశ్నకు లిఖితపూర్వక సమాధానంగా ఇలా చెప్పారు కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి శ్రీ పంకజ్ చౌదరీ.ఈ పథకంలో మహిళలతో పాటుగా మైనర్లు కూడా చేరేందుకు అవకాశం ఉంటుంది. మైనర్ పేరిట గార్డియెన్ ఖాతా తెరవొచ్చు. అయితే.. 2023లో ఈ స్కీమ్ తెచ్చినప్పుడే రెండేళ్ల వ్యవధితో తీసుకొచ్చింది కేంద్రం. అంటే.. 2025 వరకు మాత్రమే అవకాశం ఉంటుందన్నమాట. అంటే 2025, మార్చి 31 లాస్ట్ డేట్. ఆలోపు ఈ స్కీంలో చేరాలనుకుంటే చేరొచ్చు.కనీసం రూ. 1000 పెట్టుబడితో ఇందులో అకౌంట్ ఓపెన్ చేయొచ్చు. పరిమితి రెండు సంవత్సరాలుగా ఉంటుంది.
గరిష్టంగా రూ. 2 లక్షల వరకు డిపాజిట్ చేసేందుకు అవకాశం ఉంటుంది. వార్షిక ప్రాతిపదికన వడ్డీ రేటు 7.50 శాతంగా ఉంది. ఇక ప్రతి త్రైమాసికానికి ఒకసారి లెక్కించి.. అకౌంట్లో వడ్డీ జమ చేస్తారుకొన్ని ప్రత్యేక సందర్భాల్లో మాత్రమే గడువు కంటే ముందు అంటే రెండేళ్ల కంటే ముందుగా.. నగదు విత్‌డ్రా చేసుకునేందుకు అవకాశం ఉంటుంది. అకౌంట్ హోల్డర్ చనిపోయినప్పుడు లేదా ప్రాణాంతక వ్యాధుల బారిన పడటం, గార్డియెన్ మరణించిన సందర్భంలో 6 నెలలు ముగిసినా.. అకౌంట్ క్లోజ్ చేయొచ్చు. ఇక్కడ వడ్డీ రేటులో 2 శాతం కోత పడుతుంది.బ్యాంకులు లేదా పోస్టాఫీసుల్లో ఈ అకౌంట్ తెరవొచ్చు.

# విపణి





## జొమాటో, స్విగ్గీ వంటి ఫుడ్ డెలివరీ యాప్స్‌తో జాగ్రత్త.. ఎన్ఆర్ఏఐ హెచ్చరిక!

ప్రస్తుతం ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీకే ప్రజలు మొగ్గు చూపుతున్నారు. మార్కెట్లో జొమాటో, స్విగ్గీ వంటి ఫుడ్ డెలివరీ యాప్స్ చాలా ఉన్నాయి. నిత్యం లక్షల ఆర్డర్లు వస్తున్నాయి. ఇలాంటి క్రమంలో ఎన్ఆర్ఏఐ కీలక సూచనలు చేసింది. ఫుడ్ డెలివరీ యాప్స్‌తో జాగ్రత్తగా ఉండాలని రెస్టారెంట్లకు సూచించింది. మరి ఎందుకు హెచ్చరికలు చేసింది అనే విషయాలు ఓసారి తెలుసుకుందాం. కోరుకున్న ఆహారం నిమిషాల వ్యవధిలో మన ఇంటికే వస్తోంది. ప్రస్తుతం జొమాటో, స్విగ్గీ సహా ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీ సంస్థలు చాలా ఉన్నాయి. యాప్ ద్వారా ఆర్డర్ చేసుకోగానే ఇంటికే ఆహారం డెలివరీ చేస్తున్నాయి. నిత్యం లక్షల మంది ఈ యాప్స్ ద్వారా కావాల్సిన ఫుడ్ ఆర్డర్ చేసుకుంటున్నారు. అయితే, ఫుడ్ డెలివరీ యాప్స్ ఇచ్చే భారీ డిస్కౌంట్లు, డైన్ ఇన్ కార్యకలాపాలకు అవి ఆఫర్ చేస్తున్న పేమెంట్ గేట్ వే టూల్స్ విషయంలో జాగ్రత్తగా ఉండాలని రెస్టారెంట్లకు ద నేషనల్ రెస్టారెంట్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (ఎన్ఆర్ఏఐ) హెచ్చరికలు చేసింది. జొమాటో, స్విగ్గీ కంపెనీలు తమ డైన్ ఇన్ వినియోగదార్ల సంఖ్య విస్తరించుకునేందుకు దూకుడుగా వ్యవహరిస్తున్నాయి. మార్కెట్లో ఈ రెండు సంస్థల మధ్య తీవ్రమైన పోటీ నెలకొంది. ఈ నేపథ్యంలో ఎన్ఆర్ఏఐ హెచ్చరికలు చేయడం గమనార్హం.ఇతర సర్వీసులకు సంబంధం లేకుండా చెల్లింపు గేట్ వే సేవలను అందించిన పక్షంలో మాత్రమే, రెస్టారెంట్లు ఆయా యాప్ పేమెంట్ల ప్లాట్ ఫామ్స్‌ను వినియోగించుకోవాలని ఎన్ఆర్ఏఐ తెలిపింది. రెస్టారెంట్లకు చెందిన రెగ్యులర్ వినియోగదార్లతో పాటు ఇతర యూజర్లు తమ ప్లాట్ ఫామ్‌లోకి ఆకర్షించేందుకు అగ్రిగేటర్లు భారీ రాయితీలు ఇస్తుంటాయి. భారీ క్యాష్ బ్యాక్, రాయితీల్లో పాల్గొనేలా చేస్తూ రెస్టారెంట్లకు చెందిన ప్రస్తుత యూజర్లనూ తమ రెస్టారెంట్లతో వసూలు చేస్తే ఫర్వాలేదని ఎన్ఆర్ఏఐ తెలిపింది. అంతే కానీ, డైన్ ఇన్ రిజర్వేషన్ల కోసం, అమ్మకాల్లో వాటా, ఎక్కువ కమీషన్ చెల్లించడం అనేది సరికాదని పేర్కొంది. దీంతో పాటు తమ వాలెట్‌లను తప్పనిసరిగా వాడాలనడమూ సరైన అంశం కాదని తెలిపింది.అందుకే అందరు రెస్టారెంట్ల యజమానులు ఈ విషయంలో అప్రమత్తంగా ఉండాలని ఎన్ఆర్ఏఐ సూచించింది. స్వల్ప కాలంలో రాయితీలు, పేమెంట్ గేట్ వే టూల్స్ వల్ల ప్రయోజనాలు కనిపించొచ్చువచ్చని తెలిపింది.

# నెలనెలా చేతికి డబ్బులు..

## 10 పాసైన మహిళలకు గొప్ప అవకాశం..!




ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ.. సోమవారం రోజు ఎల్ఐసీ కొత్త పథకం ఎల్ఐసీ బీమా సఖిని లాంఛనంగా ప్రారంభించారు. మహిళా సాధికారికత క్యాంపెయిన్‌లో భాగంగా రానున్న ఏడాదిలో లక్ష మంది వరకు బీమా సఖిలను నియమించుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఎల్ఐసీ తెలిపింది. ఈ పథకం ఏంటి.. దీనికి సంబంధించిన పూర్తి వివరాల్ని ఇప్పుడు చూద్దాం.లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఎల్ఐసీ ఇటీవల కొత్త కొత్త పథకాల్ని తీసుకొస్తోంది. కొద్ది రోజుల కిందటే ఎల్ఐసీ గోల్డెన్ జూబ్లీ స్కాలర్‌షిప్ స్కీమ్ తెచ్చిన సంగతి తెలిసిందే. దీని కింద ఇంటర్, డిగ్రీ, డిప్లొమా పూర్తి చేసిన వారికి స్కాలర్‌షిప్ అందిస్తుంది. ఇప్పుడు ఎల్ఐసీ మరో కొత్త పథకాన్ని ప్రధాని నరేంద్ర మోదీ.. హరియాణాలోని పానిపట్‌లో సోమవారం లాంఛనంగా ప్రారంభించారు. అదే ఎల్ఐసీ బీమా సఖి యోజన. మహిళా సాధికారికత కోసం ఈ స్కీమ్ లాంఛ్ చేసింది. మహిళా సాధికారికత కార్యక్రమంలో భాగంగానే.. రాబోయే 12 నెలలు అంటే సంవత్సర కాలంలో లక్ష మంది బీమా సఖిల్ని నియమించుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నామని ఎల్ఐసీ సోమవారం రోజు తెలిపింది.ఈ పథకంలో భాగంగా బీమా సఖిలకు స్టైఫండ్ కోసం రూ. 840 కోట్ల వరకు వెచ్చించనున్నట్లు ఎల్ఐసీ సీఈఓ, ఎండీ సిద్ధార్థ మోహంతీ వెల్లడించారు. 'మేం వెచ్చించే ఖర్చుపైన 5 రెట్లు అదనంగా కొత్త ప్రీమియాన్ని బీమా సఖి ద్వారా వస్తుందని భావిస్తున్నాం. మొదటి ఏడాదిలో రూ. 4 వేల కోట్ల వరకు కొత్త ప్రీమియం వ్యాపారాన్ని తీస్కొని రావొచ్చని మేం అంచనా వేస్తున్నాం.' అని మోహంతీ వివరించారు.మారుమూల గ్రామాలు, ప్రాంతాలకు కూడా ఎల్ఐసీ సేవల్ని మరింత విస్తృతం చేసేందుకు బీమా సఖి స్కీమ్ ఉపయోగపడుతుందని చెప్పారు మోహంతీ.

# పసిడి ప్రియులకు ఊరట..



నేటి బంగారం ధరలు ఇవే.. తెలుగు రాష్ట్రాల్లో తులం రేటు ఎంతుందంటే?
బంగారం కొనుగోలు చేసే వారికి ధరల పెరుగుదల నుంచి స్వల్ప ఊరట లభించింది. వరుసగా రెండో రోజూ పసిడి ధరలు స్థిరంగా కొనసాగుతున్నాయి. అయితే, అంతర్జాతీయ మార్కెట్లో బంగారం ధరలు మళ్లీ పెరిగాయి. ఆ ప్రభావం దేశీయ మార్కెట్లపై కనిపంచే అవకాశం ఉంది. అంటే దేశీయంగా మళ్లీ బంగారం ధరలు పెరగవచ్చని బులియన్ మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. మరి డిసెంబర్ 10వ తేదీన గోల్డ్ రేట్లు ఎలా ఉన్నాయో ఇప్పుడు మనం తెలుసుకుందాం.బంగారం కొనుగోలు చేయాలని భావిస్తున్న వారికి అలర్ట్. బంగారం, వెండి కొనేందుకు ప్లాన్ చేస్తున్న వారు ధరలు ఏ విధంగా ఉన్నాయో ముందుగా తెలుసుకోవడం ఎంతో అవసరం. తీరా గోల్డ్ షాప్‌కి వెళ్లి ధరలు ఎక్కువగా ఉన్నాయని వెనుదిరగాల్సి వస్తుంది. అలాగే పెట్టుబడులు పెట్టే వారు సైతం బంగారం వైపు చూస్తున్నారు. బంగారంతో సమానంగా వెండి సైతం భారీగా పెరుగుతోంది. పెట్టుబడికి వెండి కూడా మంచి సాధనంగా చెప్పవచ్చు. మరి వీటి ధరలు ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ పెట్టుబడులను సమీక్షిస్తుంటేనే మంచి లాభాలు అందుకోవచ్చు. మన దేశంలో పెళ్లిళ్ల సీజన్ కొనసాగుతోంది. ఇప్పుడు బంగారం కొనుగోళ్లు ఎక్కువగా జరుగుతాయి. దీంతో ధరలు పెరుగుతాయని తెలిసింది. ఈ క్రమంలో డిసెంబర్ 10వ తేదీన హైదరాబాద్ మార్కెట్లో బంగారం, వెండి ధరలు ఎంతెంత ఉన్నాయనేది ఇప్పుడు మనం తెలుసుకుందాం.
గ్లోబల్ మార్కెట్లో పెరిగిన ధరలు.. అంతర్జాతీయ మార్కెట్లో బంగారం ధరలు మళ్లీ పెరిగాయి. ఇవాళ స్పాట్ గోల్డ్ రేటు ఔన్సుకు దాదాపు 20 డాలర్లు పెరిగింది. దీంతో ఔన్సు రేటు 2665 డాలర్ల స్థాయికి ఎగబాకింది. ఇక స్పాట్ సిల్వర్ రేటు ఔన్సుకు 32 డాలర్లు పలుకుతోంది. ఇక గ్లోబల్ మార్కెట్లో ఇండియన్ రూపాయి విలువ రూ. 84.738 స్థాయికి పడిపోయింది.
హైదరాబాద్‌లో బంగారం ధరలు.. హైదరాబాద్ బులియన్ మార్కెట్లో బంగారం ధరలు వరుసగా రెండో రోజూ స్థిరంగా కొనసాగుతున్నాయి. డిసెంబర్ 10వ తేదీ ఉదయం 7 గంటల సమయంలో చూసుకుంటే 22 క్యారెట్ల బంగారం రేటు తులానికి రూ. 71 వేల 300 వద్ద కొనసాగుతోంది. ఇక 24 క్యారెట్ల మేలిమి బంగారం రేటు తులానికి రూ. 77 వేల 780 వద్ద ట్రేడింగ్ అవుతోంది. ఇక విజయవాడలోనూ ఇదే రేటు కొనసాగుతోంది. ఇక దేశ రాజధాని ఢిల్లీలో చూసుకుంటే బంగారం రేటు ఎక్కువగా ఉంటుంది. 22 క్యారెట్ల రేటు తులానికి రూ. 71 వేల 300 వద్ద కొనసాగుతోంది. 24 క్యారెట్లకు రూ.77 వేల 770 వద్ద ఉంది.

# జాతీయం అంతర్జాతీయం



## కర్ణాటక మాజీ సీఎం ఎస్ ఎం కృష్ణ కన్నుమూత



మాజీ ముఖ్యమంత్రి ఎస్ఎం కృష్ణ కన్నుమూశారు. వయసు పైబడటంతో గతేడాది క్రియాశీల రాజకీయాల నుంచి వైదొలిగిన ఆయన.. అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఈ ఏడాది మే నెలలోనూ ఆయన ఆరోగ్యం క్షీణించగా.. ఆసుపత్రిలో చికిత్స అనంతరం కోలుకున్నారు. బెంగళూరుకు ఐటీలో అంతర్జాతీయ స్థాయి గుర్తింపు వచ్చిందంటే నాడు సీఎంగా ఆయన చేసిన కృషే కారణం. తన ఐదేళ్ల పదవీకాలంలో అనే ప్రపంచస్థాయి సంస్థల కార్యకలాపాలు సాగించడానికి అనేక చర్యలు తీసుకున్నారు.
ప్రధానాంశాలు:
50 ఏళ్ల పాటు కాంగ్రెస్ పార్టీలో ఉన్న ఎస్ఎం కృష్ణ
1999 నుంచి 2004 వరకు కర్ణాటక సీఎంగా బాధ్యతలు
యూపీయే-2 హయంలో విదేశాంగ బాధ్యతలుకర్ణాటక మాజీ ముఖ్యమంత్రి, సీనియర్ రాజకీయ నేత సోమనహల్లి మల్లయ్య కృష్ణ అలియాస్ ఎస్ఎం కృష్ణ (92) కన్నుమూశారు. గత కొంతకాలంగా వయసు సంబంధిత అనారోగ్యంతో బాధపడుతోన్న ఆయన మంగళవారం తెల్లవారుజామున తన నివాసంలో తుదిశ్వాస విడిచారు. బెంగళూరును దేశ ఐటీ రాజధానిగా తీర్చిదిద్ది.. అంతర్జాతీయ నగరంగా ఎదగడంలో ఎస్ఎం కృష్ణ పాత్ర కీలకం. ఆయన కర్ణాటక సీఎంగా ఉన్నప్పుడే పలు అంతర్జాతీయ సంస్థలు బెంగళూరులో తమ కార్యకలాపాలు ప్రారంభించాయి. అక్టోబరు 11, 1999 నుంచి మే 28, 2004 వరకూ కర్ణాటక సీఎంగా కొనసాగారు. 1962లో అమెరికా నుంచి వచ్చి... కాంగ్రెస్ ద్వారా రాజకీయాల్లోకి వచ్చి.. ఆరు దశాబ్దాల పాటు ఉన్నారు.
మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ క్యాబినెట్‌లో విదేశీ వ్యవహారాల శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహించి గుర్తింపు పొందారు. యూపీఏ-2 హయాంలో 2009 నుంచి 2012 వరకు విదేశాంగ మంత్రిగా ఉన్నారు. అంతకు ముందు 2004 నుంచి 2008 వరకూ మహారాష్ట్ర గవర్నర్‌గా ఆయన సేవలందించారు. అయితే,
2017లో కాంగ్రెస్‌తో ఉన్న దాదాపు 50 ఏళ్ల అనుబంధానికి ముగింపు పలికి బీజేపీలో చేరారు. గతేడాది క్రియాశీల రాజకీయాల నుంచి ఈ సీనియర్ నేత వైదొలిగారు. రాజకీయాల్లో ఆయన చేసిన సేవలకుగానూ గత్తేడాది కేంద్ర ప్రభుత్వం.. దేశ రెండో అత్యున్నత పౌర పురస్కారం పద్మవిభూషణ్‌తో సత్కరించింది.

## రాజ్యసభ ఛైర్మన్ జగ్‌దీప్ ధన్‌ఖడ్‌పై అవిశ్వాస తీర్మానం..

### 70 మంది ఇండియా కూటమి ఎంపీల సంతకాలు



ఉపరాష్ట్రపతి, రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్‌పై అవిశ్వాస తీర్మానం పెట్టేందుకు కాంగ్రెస్ పార్టీ సిద్ధం అయింది. ఇక జగదీప్ ధన్‌ఖడ్‌పై కాంగ్రెస్ పార్టీ పెట్టే అవిశ్వాస తీర్మానానికి ఇండియా కూటమిలోని వివిధ పార్టీలు మద్దతు తెలుపుతున్నాయి. ఈ క్రమంలోనే ఇప్పటికే 70 మంది ఇండియా కూటమి ఎమ్మెల్యేలు సంతకాలు కూడా చేశారు. దీంతో ఈ అవిశ్వాస తీర్మానం నెగ్గుతుందా. అసలు ప్రతిపక్షాలు ఈ అవిశ్వాస తీర్మానం పెట్టడానికి కారణాలేంటో ఈ స్టోరీలో చూద్దాం.రాజ్యసభ ఛైర్మన్ జగ్‌దీప్ ధన్‌ఖడ్‌పై అవిశ్వాస తీర్మానం.. 70 మంది ఇండియా కూటమి ఎంపీల సంతకాలుపార్లమెంటు సమావేశాల్లో అధికార ప్రతిపక్షాల మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంటోంది. ఈ నేపథ్యంలో వరుసగా సమావేశాలు వాయిదా పడుతూ వస్తున్నాయి. అయితే ఇప్పుడే కాకుండా గత కొన్నేళ్లుగా పార్లమెంటు సమావేశాల్లో తీవ్ర గందరగోళ పరిస్థితులు నెలకొనడంతో వాయిదాలతోనే కాలం గడుస్తోంది. సభల్లో గందరగోళం మధ్యే.. కీలక బిల్లులను అధికార కూటమి ఆమోదం కల్పించుకుంటోంది. ఇక దేశంలోని వివిధ సమస్యలపై అటు లోక్‌సభ, ఇటు రాజ్యసభ అట్టుడుకుతూనే ఉన్నాయి. ఇక లోక్‌సభ విషయం పక్కన పెడితే రాజ్యసభలో ఛైర్మన్ తీరు పట్ల ప్రతిపక్షాలు ఎప్పటినుంచో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. కొన్నిసార్లు జగదీప్ ధన్‌ఖడ్‌తో పలువురు విపక్ష సభ్యులకు తీవ్ర వాగ్వాదం చోటు చేసుకోవడం గమనార్హం. ఇలాంటి పరిస్థితుల మధ్య తాజాగా రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్‌పై అవిశ్వాస తీర్మానం పెట్టాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయించింది. ఈ నేపథ్యంలోనే ఈ అవిశ్వాస తీర్మానాన్ని సభలో ప్రవేశపెట్టేందుకు హస్తం పార్టీ అస్త్రశస్త్రాలు సిద్ధం చేసుకుంటోంది. మరోవైపు.. కాంగ్రెస్ పార్టీ పెట్టే అవిశ్వాస తీర్మానానికి ఇండియా కూటమిలోని మిగిలిన పార్టీలు కూడా మద్దతు పలుకుతున్నాయి. రాజ్యసభలో ప్రతిపక్షాలకు మాట్లాడే అవకాశం.. ఛైర్మన్ ఇవ్వడం లేదని ప్రతిపక్షాలు తీవ్ర ఆరోపణలు చేస్తున్న వేళ.. ఈ పరిణామం చోటు చేసుకోవడం గమనార్హం. సభలో ప్రతిపక్షాలపై జగదీప్ ధన్‌ఖడ్ పక్షపాతం చూపిస్తున్నారని గత కొంత కాలంగా ప్రతిపక్ష పార్టీలు తీవ్ర విమర్శలు గుప్పిస్తున్నాయి.


## అన్న కొడుకుని గొంతుకోసి చంపేసిన మహిళ..

### పెంచిన చేతులతోనే! ఎందుకంత దారుణం..?




అప్పటి వరకూ తన 8 ఏళ్ల అన్నకొడుకుని ప్రాణంగా చూసుకుంది. ప్రేమను అందించింది. కానీ తనలో పెరిగిన ఓ మూఢ నమ్మకంతో ఆ ప్రేమ కళ్లకు కనిపించకుండా పోయింది. అంతేనా పగ విపరీతంగా పెరిగిపోయి ఆ బాలుడి ప్రాణాలు బలిగొంది. తన చేతులతో ఎత్తుకుని ఆడించిన ఆ పిల్లాడి గొంతును ఆమే కోసేసింది. ఇంత క్రూరంగా ఓ మేనత్త.. అల్లుడిని చంపడం రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఆమె ఎందుకిలా చేసిందో మనం ఇప్పుడు తెలుసుకుందాం.
బాలుడి గొంతు కోసిన మేనత్త.. పగ, మూఢ నమ్మకాలే కారణం!
అన్నకు పుట్టిన కొడుకును అతిగారాభంగా చూసుకుంది. ఎవరూ ఊహించని స్థాయిలో ప్రేమను అందించింది. ఆ బాలుడు కూడా అత్తా, అత్తా అంటూ ఆమె చుట్టూనే తిరిగేవాడు. అప్పటి వరకు తన అన్న కొడుకునే తన కొడుకుగా భావించిన ఆమె.. తన సొంత కొడుకు మృతితో నరరూప రాక్షసురాలిగా మారిపోయింది. ప్రేమ స్థానంలో మూఢనమ్మకం మొదలై తన మేనల్లుడిని చంపేసింది. ఎవరూ ఊహించని స్థాయిలో గొంతుకోసి మరీ అతడిని బలితీసుకుంది.జారండ్‌లోని పలాము జిల్లా సాల్తువా గ్రామానికి చెందిన సునీతా దేవికి తన అన్న కొడుకు అంటే చాలా ఇష్టం. 8 ఏళ్ల వయసు కల్గిన అతడిని ప్రాణంగా చూసుకునేది. అయితే కొన్ని నెలల క్రితమే ఆమెకు కూడా ఓ బాబు పుట్టాడు. అయితే 5 నెలల వయసు ఉన్న అతడు నవంబర్ 28వ తేదీన చనిపోయాడు. కొడుకు మృతిని తట్టుకోలేకపోయిన సునీతా దేవి రోజూ ఏడుస్తూనే ఉంది.

## నేరుగా మనుషులపైకి దూసుకెళ్లిన ట్రక్..




రాత్రి బస్సు ఎక్కిన ఆ ముగ్గురు ప్రయాణికులు వేకువజామునే సురక్షితంగా గమ్యస్థానానికి చేరుకున్నారు. అప్పుడే బస్సు దిగిన వారు బస్సు వెనుక పెట్టిన లగేజీ తీసుకుంటున్నారు. ఇంతలోనే అతివేగంగా వచ్చిన ఓ ట్రక్.. క్షణాల్లోనే వారిపైకి ఎక్కేసింది. స్పాట్‌లోనే ఆ ముగ్గురు మృతి చెందారు. అలాగే ట్రక్ డ్రైవర్ కూడా తీవ్ర గాయాలపాలయ్యాడు. ప్రస్తుతం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ ఘటన సోమవారం రోజు ఉదయం ఢిల్లీలో చోటు చేసుకోగా... మంగళవారం వెలుగులోకి వచ్చింది.ఢిల్లీలో ట్రక్ బీభత్సం.. ముగ్గురి మృతి, ఒకరికి తీవ్ర గాయాలు అర్ధరాత్రి బస్సు ఎక్కిన అత్తాకోడళ్లు ఇద్దరూ సురక్షితంగా తమ గమ్యస్థానానికి చేరుకున్నారు. అయితే అప్పటి వరకు హాయిగా ఆద మరిచి నిద్రపోయిన వాళ్లు తాము దిగాల్సిన స్టేషన్ రాగానే బస్సు దిగారు. హెల్పర్ సాయంతో బస్సు వెనకాల పెట్టిన తమ లగేజీ తీసుకుంటున్నారు. అయితే అంతలోనే వారి పైకి ఓ ట్రక్ దూసుకువచ్చి వారి ప్రాణాలు తీసింది. దేశరాజధాని ఢిల్లీలోని NH-48 రోడ్డుపై ఓ ట్రక్ బీభత్సం సృష్టించి అమాయకులైన ముగ్గురు ప్రాణాలు బలిగొంది.ఢిల్లీలోని వసంత్‌కుంజ్ సమీపంలో సోమవారం తెల్లవారుజామున ఆగి ఉన్న బస్సు వెనుక నుంచి ఓ ఇద్దరు మహిళలు తమ లగేజీ తీసుకుంటున్నారు. బస్సు హెల్పర్ వారికి సాయం చేస్తుండగా.. 4.45 గంటల సమయంలో వెనుక నుంచి వేగంగా వచ్చిన ఓ ట్రక్కు నేరుగా వారిపైకి దూసుకెళ్లింది.

# రాష్ట్రస్థాయి నెట్ బాల్ ఎంపిక పోటీలు

## అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్లో ఘనంగా ముగిసిన 68వ ఎస్.జి.ఎఫ్

**కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 10 (జనంసాక్షి) :**



నెట్ బాల్ క్రీడా చాలా ప్రాముఖ్యమైనదని అభివృద్ధి చెందిన దేశాలలో ఆ క్రీడకు చాలా క్రేజ్ ఉన్నదని కరీంనగర్ జిల్లా విద్యాధికారి సిహెచ్.వి. జనార్ధన్ రావు , శ్రీనివాస్ గౌడ్, అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి లతో కలిసి స్థానిక కొత్తపల్లి లోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ ప్రాంగణంలో గత రెండు రోజులుగా మార్గదర్శకంగా నిర్వహిస్తున్నటువంటి 68 ఎస్.జి.ఎఫ్ రాష్ట్రస్థాయి నెట్ బాల్ ఛాంపియన్షిప్ పోటీల ముగింపు కార్యక్రమానికి వారు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, క్రీడ ద్వారా శారీరిక ధృడత్వం పెరుగుతుందని మానసిక ఉల్లాసం పెరుగుతుందని అభిప్రాయపడ్డారు. ఇది చాలా గొప్ప విన్నూత్న మైన క్రీడాని ఈ క్రీడలలో పాల్గొనే వారికి చాలా అవకాశాలు లభించడమే కాకుండా శారీరకంగా, మానసికంగా ఉల్లాసంగా ఉంటారని వారు చెప్పారు. మన దేశంలో సైతం నెట్ బాల్ కు చాలా ప్రత్యేకత ఉందని ఈ క్రీడలో పాల్గొనేవారు వారికి చాలా అవకాశాలు లభిస్తాయని వారు చెప్పారు. ముఖ్యంగా ఈ క్రీడలలో సమన్వయం గురించి తెలుసుకుంటామని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డా. వి. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, పాఠశాల ప్రణాళికలో భాగంగా విద్యార్థులకు అనేక క్రీడా పోటీలు నిర్వహిస్తూ వివిధ స్థాయిలలో నిర్వహింపబడే పోటీలకు ఎంపిక చేస్తూ వారికి కావలసినటువంటి వనరులను కల్పిస్తూ చేయూత అందించడమే కాకుండా విజయమే లక్ష్యంగా నిపుణులతో శిక్షణ ఇప్పిస్తున్నామని జిల్లా స్థాయిలో అద్భుతంగా రాణిచ్చినటువంటివారు రాష్ట్రస్థాయిలోనూ అదే ఉత్సాహాన్ని ప్రదర్శిస్తూ క్రీడా స్ఫూర్తిని పెంపొందించాలని వారు సూచించారు. ప్రభుత్వం వారు క్రీడాభివృద్ధికి అనేక నిధులు వెచ్చిస్తున్నారని విద్యార్థులందరూ ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉద్యోగాలు సాధించాలని కోరారు. నేడు పాఠశాలలో చాలా గొప్పగా నెట్ బాల్ ఛాంపియన్షిప్ పోటీలు, రాష్ట్రస్థాయి ఎంపిక పోటీలను చాలా అద్భుతంగా నిర్వహించడం హర్షించ దగ్గ విషయమని తెలుపుతూ సహకరించిన జిల్లా యంత్రాంగానికి ప్రతినిధులందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.

### ఓవరాల్ విజేతలు

**బాలుర విభాగంలో కరీంనగర్ 1వ స్థానం, మహబూబ్నగర్ 2వ స్థానం, ఖమమ్ 3వ స్థానం.**
**బాలికల విభాగంలో ఖమమ్ 1వ స్థానం, కరీంనగర్ 2వ స్థానం, హైదరాబాద్ 3వ స్థానం.**
**ఈ కార్యక్రమంలో వివిధ జిల్లాల నుంచి విచ్చేసినటువంటి అధికారులు, టీం మేనేజర్లు, నిర్ణేతలు, క్రీడాకారులు పాల్గొని వారు క్రీడా స్ఫూర్తిని రెట్టింపు చేశారు. ఆతిథ్యం ఇచ్చినటువంటి ఆల్ఫోర్స్ విద్యాసంస్థల యాజమాన్యాన్ని విచ్చేసిన వారందరూ అభినందిస్తూ.. క్రీడాస్ఫూర్తిని పెంపొందిస్తున్నందుకు వారందరూ ధన్యవాదాలు తెలిపారు.**

# నత్తనడకన కొనసాగుతున్న సెంట్రల్ లైటింగ్ పనులు

**బిచ్కుంద డిసెంబర్ (జనంసాక్షి)**



కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండలకేంద్రంలో ప్రారంభమైనటువంటి సెంటర్ లైటింగ్ పనులు సక్రమంగా కొనసాగడం లేదని గ్రామస్థులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. పనుల్లో అంతా గోల్ మాల్ నెలకొంది. నిబంధనలకు విరుద్ధంగా నాసిరకంగా ఈ అభివృద్ధి పనులు చేపడుతున్నారని గ్రామస్తులే బహిరంగంగా విమర్శిస్తున్నారు. పనులు ప్రారంభమై ఆరు నెలల సమయం దాటిపోయిన ఇంతవరకు కనీసం డ్రైనేజీ పనులు కాకపోవడం గమనార్హం. రోడ్డు వెడల్పు ఇరువైపుల సెంటర్ నుండి 48 ఫీట్లు తీసుకోవాల్సి ఉండగా కొందరు నాయకులు తమ హుకుం చలాయించుకుంటూ వాళ్లకు అనుకూలంగా ఉన్న చోట్లలా 45 ఫీట్లు, మరి కొన్ని చోట్ల 46 ఫీట్ల వరకు కుదించుకొని రోడ్డు పనులను కొనసాగిస్తున్నారు. సదరు గుత్తేదారు ఇష్టారాజ్యంగా పనులు చేస్తున్నారని వ్యాపారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తాంబేలు నడక మాదిరిగా అతి మెల్లగా పనులు జరుగుతుండడం వలన ప్రజలు దుమ్ము ధూళితో పాటు రోడ్డుపై సరిగ్గా ప్రయాణం చేయకుండా తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. నాసిరకం మెటీరియల్ వినియోగిస్తున్నట్లు వ్యాపారులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. అంతేగాకుండా రోడ్డుకు ఇరువైపులా కడుతున్న డ్రైనేజీ కు కనీసం క్యూరింగ్ కూడా చేస్తలేరని, దీంతో కొన్ని నెలల్లోనే పాడవుతుందని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి భవిష్యత్తులో ప్రమాదాలు జరగకుండా ఉండాలంటే రోడ్డును యధావిధిగా ఇరువైపులా 48 ఫీట్లకు గాను మంజూరు చేయబడిందో అలాగే కొనసాగించి అతి తొందరగా పనులు ముగించాలని వ్యాపారులు, గ్రామస్తులు కోరుతున్నారు.

# ప్రియుడి ఇంటి ముందు ప్రియురాలి ఆందోళన

**ఖానాపూర్ రూరల్ 10 డిసెంబర్ (జనం సాక్షి):**



ప్రియుడి ఇంటి ముందు ప్రియురాలు బయట నుంచి ఆందోళన చేపట్టిన సంఘటన మండలంలోని మస్కాపూర్ గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది మండలంలోని సుర్జాపూర్ గ్రామానికి చెందిన యువతి పక్కనే ఉన్న మస్కాపూర్ గ్రామానికి చెందిన ఐనవేణి నరేందర్ గత నాలుగు సంవత్సరాలుగా ప్రేమించుకుంటున్నామని తెలిపింది. ప్రేమించి పెళ్లి చేసుకుంటానని మోసం చేసి యువకుడు కొద్ది రోజుల నుండి తనను నిర్లక్ష్యం చేస్తూ పెళ్లి చేసుకోమంటే రేపు మాపు అంటూ దాటవేస్తూ తప్పించుకుంటున్నాడని బాధిత యువతి వాపోయింది. తనకు న్యాయం చేయాలని అతనితోనే పెళ్లి జరిపించాలని వివాహం చేసే వరకు ఇక్కడి నుండి కదిలే ప్రసక్తి లేదని యువతి యువకుడి ఇంటిముందు బైఠాయించింది. దీంతో యువకుని కుటుంబ సభ్యులు ఇంటికి తాళం వేసి వెళ్ళిపోయారు. యువతి ఉదయం నుండి సాయంత్రం వరకు ప్రియుడు ఇంటిముందు బయటాయించి తన నిరసనను తెలియజేసింది.

# అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి



అంబేద్కర్ విగ్రహ డెవలప్మెంట్ జేఏసీ.. ఫోటో. వాటర్ ఫౌంటెన్ గుంతను పరిశీలిస్తున్న దృశ్యం.

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి డిసెంబర్ 10 (జనంసాక్షి).**

వేములవాడలో భారత రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ డిజైన్ మార్పు కొరకు మంగళవారము అఖిలపక్ష నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ వేములవాడలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చౌరస్తా కొరకు రూపొందించిన డిజైన్ను మార్చాలని, అంబేద్కర్ విగ్రహ అభివృద్ధిపై ఉన్న వివిధ అభిప్రాయాలను తొలగించాలన్నారు.అంబేద్కర్ విగ్రహ చౌరస్తా సుందరీకరణ డిజైన్ కొరకు ప్రజా సంఘాల అభిప్రాయాన్ని వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పరిశీలించాలని కోరారు.అంబేద్కర్ విగ్రహాన్ని 1995లో దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు చేతుల మీదుగా ఆవిష్కరించబడిన విగ్రహాన్ని గత 30 సంవత్సరాల నుండి అభివృద్ధి చేయకపోవడం బాధాకరమని, ఇప్పుడు చేస్తున్న అంబేద్కర్ గార్డెన్ సెంటర్ పాయింట్ లో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించు కున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు నిమ్మిశెట్టి విజయ్, సిరిగిరి రామచందు, గోలి మహేష్, నాయకులు దుమ్మ ఆనంద్, సంటి అంజిబాబు, గుండ థామస్, మూలే కిషోర్, బొడ్డు రాములు, జక్కుల యాదగిరి, జింక శ్రీధర్, సిరిగిరి శ్రీకాంత్, పిట్టల సతీష్, లింగంపల్లి కిరణ్, గుడిసె మనోజ్ కుమార్,వంకయాల మహేశ్వర్, తాళ్లపల్లి నాగరాజ్, బొజ్జ చంద్రమోహన్, చర్ల రమేష్, చర్ల బాలు, ఆర్ ఎం వేణుగోపాల్, గుడిసె అరుణ్, కొల్లురి అమర్, జింక శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ఈ తెలంగాణ తల్లి ఆధ్వర్యంలో అన్ని వర్గాలకు న్యాయం జరగాలి.....

**కరీంనగర్ ప్రతినిధి, డిసెంబర్ 10 (జనంసాక్షి)**



ఇదివరకటి తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ తల్లి కేసీఆర్ తల్లిగా, కల్వకుంట్ల కుటుంబం తల్లిగా, టిఆర్ఎస్ తల్లిగా మారిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టే తెలంగాణ తల్లి అన్ని వర్గాలకు న్యాయం చేసే విధంగా ఉండాలని కోరుకుంటున్నామని ప్రజామిత్ర ప్రోగ్రెసివ్ డెమొక్రటిక్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు కొరివి వేణుగోపాల్ అన్నారు. మంగళవారం ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ గత 10 సంవత్సరాలుగా దోపిడి రాజ్యం నడిచింది అన్నారు. గత ప్రభుత్వం ప్రాజెక్టులను కట్టకూడని విధంగా కట్టి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని ఆరోపించారు. ధరణి పేరుతో 22 లక్షల ఎకరాల భూమిని సమస్యాత్మకంగా మార్చారని అన్నారు. ప్రతి టిఆర్ఎస్ ఎమ్మెల్యేలకు ఎకరాల కొద్ది ఫామ్ హౌస్ లు ఎలా వచ్చాయని ఆయన ప్రశ్నించారు. తెలంగాణకు నీళ్ల నిధులు, నియామకాలు ఉద్యోగాలు ఇచ్చే తల్లి ఇప్పుడు కావాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుకుంటున్నామన్నారు. ఇంకా నాలుగు సంవత్సరాల సమయం ఉన్నందున కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓబీసీ, ఈ బీసీలకు, రైతులకు, కార్మికులకు , నిరుద్యోగ యువకులకు అందరికీ న్యాయం జరిగితేనే ఈమెను తెలంగాణ తల్లిగా అందరు భావిస్తారు అన్నారు. ఈ మీడియ సమావేశంలో సిగిరి శ్రీధర్, బోయిన్పల్లి చంద్రయ్య, గజ్జల రవీందర్ ,రామ్ రెడ్డి ,బాబు రెడ్డి , రవీందర్ యాదవ్ , బండ ప్రసాద్, రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఈవీఎం గోదామును పరిశీలించిన జిల్లా కలెక్టర్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 10 (జనం సాక్షి)**



ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు ఈ.వీ.ఎం.గోదాం ను పరిశీలించడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. మంగళవారం స్థానిక ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ గోదాం ను పరిశీలించారు. ఎన్నికల కమీషన్ మార్గదర్శకాలకు అనుగుణంగా ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల గోదామును వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పరిశీలించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వి.విక్టర్, ఆర్డీఓ రంగనాథ్ రావు, కామారెడ్డి తహసీల్దార్ జనార్ధన్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రూప్ 2 పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 10 (జనం సాక్షి)**




గ్రూప్ 2 పరీక్ష పకడ్బందీగా నిర్వహించాలని, ఎలాంటి సమస్యలు రాకుండా చూడాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎస్పీ తో కలిసి వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ నెల 15,16 తేదీల్లో నిర్వహించనున్న గ్రూప్ 2 పరీక్ష నిర్వహణపై అధికారులతో సమీక్షిస్తూ, జిల్లాలో 19 కేంద్రాల్లో 8085 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కానున్నారని తెలిపారు. ఆయా సెంటర్లలో అన్ని ఏర్పాట్లు పూర్తిచేయాలని అన్నారు. శాంతి భద్రతలు, ఎస్కార్ట్, బందోబస్తు ఏర్పాట్లు చేయాలని పోలీసు అధికారులను కోరారు. బయో మెట్రిక్ అటెండెన్స్ కోసం సిబ్బందిని నియమించాలని తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద 163 సెక్షన్ ఏర్పాటు చేయాలని తెలిపారు. పరీక్ష జరిగే రోజుల్లో జిరాక్స్ కేంద్రాలను మూసి వేయాలని తెలిపారు. పరీక్ష నిర్వహించే సిబ్బందికి అపాయింట్మెంట్ ఆర్డర్లు సిద్ధం చేయాలని తెలిపారు. అభ్యర్థులకు రవాణాలో ఇబ్బంది కలుగకుండా అన్ని రూట్లలో పరీక్ష సమయానికి ముందే చేరుకునే విధంగా ఆర్టీసీ బస్సులను నడిపించాలని తెలిపారు. పరీక్ష కేంద్రాల్లో సి.సి. కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. పరీక్ష నిర్వహణ సమయంలో ఎలాంటి విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఎలక్ట్రిసిటీ ఎస్.ఈ. ను ఆదేశించారు. పరీక్ష కేంద్రాల్లో మెడికల్ కిట్స్ తో పాటు సిబ్బందిని నియమించాలని తెలిపారు. పరీక్ష కేంద్రాల్లో శానిటేషన్ కార్యక్రమాలు నిర్వహించాలని మున్సిపల్ కమీషనర్ ను ఆదేశించారు. రూట్ అధికారులను, డిపార్టుమెంటల్ అధికారులను నియమించి శిక్షణ తరగతులు నిర్వహించాలని తెలిపారు. ఈ సమావేశంలో ఎస్పీ సింధు శర్మ, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, అదనపు ఎస్పీ నరసింహారెడ్డి, డిఎస్పీ నాగేశ్వర్ రావు, రీజనల్ కో ఆర్డినేటర్ డాక్టర్ విజయ్ కుమార్, పలు శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటికి సిపిఎం కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 10 (జనం సాక్షి)**



ఇంటింటికీ సిపిఎం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ కోరారు.కామారెడ్డి పట్టణంలోని సిపిఎం పార్టీ జిల్లా కార్యాలయంలో జిల్లా కార్యదర్శిల సమావేశం వారం నిర్వహిం చారు.ఈ సమావేశంలో చంద్రశేఖర్ మాట్లాడుతూ జనవరి 25, 26, 27, 28, తేదీలలో సంగారెడ్డి జిల్లా కేంద్రంలో సిపిఎం పార్టీ రాష్ట్ర మహాసభలు జరుగుతున్న సందర్భాన్ని పురస్కరించుకొని ఈనెల 13 నుంచి ప్రారంభమయ్యే ఇంటింటికి సిపిఎం పార్టీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడానికి 13వ నాడు కామారెడ్డి జిల్లా కేంద్రానికి సిపిఎం పార్టీ మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి వస్తున్నారని, కావున జిల్లాలోని శాఖ కార్య దర్శిలు, జిల్లా కమిటీ సభ్యులు అందరూ కూడా 13వ న జిల్లా కేంద్రానికి రావాలని జిల్లా కేంద్రంలో జరిగే ఇంటింటికి సిపిఎం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. కామారెడ్డి జిల్లాలో రైతాంగ ఉద్యమాలు, కార్మిక ఉద్యమాలు, భూమి సమస్యలు, ఇంటి స్థలాల సమస్యలు, రేషన్ కార్డులో పెన్షన్లు అలాగే కార్మిక సమస్యలు, దాంట్లో ప్రధానంగా బీడీ కార్మిక సమస్యలు రైతు, వ్యవసాయ కార్మిక, విద్యార్థి, యువజన, మహిళా సమస్యలు పరిష్కారానికి జిల్లా అభివృద్ధికి ఎన్నో ఉద్యమాలు నిర్వహించి సిపిఎం పార్టీ ప్రజల పక్షాన నిలబడిందని అన్నారు. పెట్టుబడిదారుల యజమానుల డబ్బులు సిపిఎం పార్టీ తీసుకోదు కాబట్టి సిపిఎం పార్టీ ప్రజల పార్టీ కాబట్టి కార్యక్రమాల నిర్వహణ కోసం ప్రజల వద్దకు వస్తున్నదని కామారెడ్డి జిల్లా ప్రజలు పట్టణ ప్రజలు పార్టీని ఆదరించి ఆర్థిక సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వెంకట్ గౌడ్, కొత్త నరసింహులు, జిల్లా కమిటీ సభ్యులు, ముధం అరుణ్, రేక, నర్సింలు, సత్యం, నారాయణ, బాలరాజు, హైమద్, రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ముసాయిదా జాబితాపై అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 10 (జనం సాక్షి)**



స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా రూపొందించిన ముసాయిదా పోలింగ్ స్టేషన్ల జాబితాపై ఏవైనా అభ్యంతరాలు ఉంటే ఈ నెల 12 లోపు తెలియజేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని మినీ సమావేశ మందిరంలో మంగళవారం ఆయన గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు కలెక్టర్ పర్యవేక్షణలో ముసాయిదా పోలింగ్ కేంద్రాల జాబితాను రూపొందించడం జరిగిందన్నారు. ఇప్పటికే ఈ నెల 7న జిల్లాలోని అన్ని మండలాలు, గ్రామ పంచాయతీలలో ముసాయిదా జాబితాను ప్రకటించామని గుర్తు చేశారు. జిల్లాలో మొత్తం 535 గ్రామ పంచాయతీలు, 4686 వార్డులు ఉండగా, రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను అనుసరిస్తూ 4697 పోలింగ్ కేంద్రాలను గుర్తిస్తూ ముసాయిదా జాబితాను రూపొందించామని వివరించారు. ఈ ముసాయిదా జాబితాపై ఏవైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే ఈ నెల 12 లోపు తెలుపవచ్చని, 12న అన్ని మండలాల్లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎంపీడీఓలు నిర్వహించే సమావేశంలోనూ అభ్యంతరాలు స్వీకరిస్తారని కలెక్టర్ తెలిపారు. వచ్చిన అభ్యంతరాలను 13న పరిష్కరించడం జరుగుతుందని, కలెక్టర్ ఆమోదం అనంతరం ఈ నెల 17న అన్ని మండలాలు, గ్రామ పంచాయతీలలో తుది పోలింగ్ కేంద్రాల జాబితా ప్రకటించబడుతుందని అన్నారు.ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం 2025 ప్రకారం. జుక్కల్ నియోజక వర్గంలో 14043, ఎల్లారెడ్డి నియోజక వర్గంలో 14,319, కామారెడ్డి నియోజక వర్గంలో 23,352 క్లెయిమ్స్ రావడం జరిగాయని తెలిపారు. ఈ నెల 24లోగా క్లెయిమ్స్ ను అరిస్కరించాలని తెలిపారు. 6 జనవరి 2025 రోజున ఫైనల్ పబ్లికేషన్ ప్రచురించడం జరుగుతుందని కలెక్టర్ వివరించారు. బూత్ స్థాయి ఎజెంట్లను నియమించుకోవాలని కలెక్టర్ అన్నారు.గ్రాడ్యుయేట్, టీచర్స్ నియోజకవర్గం నకు ఈ నెల 9 నాటికి అందిన క్లెయిమ్స్ ను పరిశీలించి డిసెంబర్ 25 లోగా డిస్పోజ్ చేయడం జరుగుతుందని, డిసెంబర్ 30 న ఫైనల్ పబ్లికేషన్ ప్రచురించడం జరుగుతుందని తెలిపారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు వి.విక్టర్, శ్రీనివాస్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రావు, వివిధ పార్టీలకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు.



# తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి

**మంథని, (జనంసాక్షి) :**

పెద్దపల్లి జిల్లా మంథని మండలంలో కొనుగోలు కేంద్రాలలో తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ డి.వేణు ఆదేశించారు. మంగళవారం అదనపు కలెక్టర్ డి.వేణు మంథని మండలంలోని పవర్ హౌస్ కాలనీ, అంగళూరు , గుంజ పడుగు, నాగారం గ్రామాలు, రామగిరి మండలంలో సుందిళ్ల గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు కొనుగోలు కేంద్రంలో ఉన్న ధాన్యం తేమ శాతాన్ని పరిశీలించారు. ధాన్యం తేమ శాతం రెగ్యులర్ గా చెక్ చేయాలని, 17 శాతం తేమ రాగానే వెంటనే కొనుగోలు చేయాలని సంబంధిత అధికారులకు అదనపు కలెక్టర్ సూచించారు. కొనుగోలు చేసిన వడ్ల వివరాలను వెంటనే ఓపిఎంఎస్ లో నమోదు చేస్తూ రైతులకు త్వరగా ధాన్యం డబ్బుల చెల్లింపులు జరిగేలా చూడాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. మద్దతు ధర పై నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేసిన వెంటనే సంబంధిత మిల్లులకు తరలించాలని, ఎటువంటి ఆలస్యం జరగడానికి వీలులేదని అదనపు కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. కొనుగోలు కేంద్రాల వద్ద అకాల వర్షాల దృష్ట్యా పంట నష్టపోకుండా అవసరమైన టార్పాలిన్ కవర్లు సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ వెంట జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ శ్రీకాంత్, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి రాజేందర్ , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ్ కుమార్ రెడ్డి వి ఉత్త మాటలేనా

- **ఏడాది పాలనలో కాంగ్రెస్ అన్ని రంగాల్లో విఫలం**
- **మాజీ సివిల్ సప్లై చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్**

**కరీంనగర్ ప్రతినిధి, డిసెంబర్ 10 (జనంసాక్షి)**



మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు సమానపనికి సమాన వేతనంతో పాటు ఉద్యోగ భద్రత కల్పిస్తామని చెప్పి ఏడాది అవుతున్న అమలు చేయలేదని మాజీ సివిల్ సప్లై చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్ విమర్శించారు. మంగళవారం నగరంలోని తారక్ హోటల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 40 ప్రభుత్వ శాఖల్లో ఔట్సోర్సింగ్ , కాంట్రాక్ట్ ఉద్యోగులు పనిచేసుర్తన్నారని వారికి సమానపనికి సమానం వేతనం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి సర్వశిక్ష ఉద్యోగులను సగౌరవంగా సచివాలయానికి పిలిచి టీ తాగే లోపు జీవో విడుదల చేసి పరిష్కరిస్తానని తెలిపారని, ఏడాది గడుస్తున్న వారి సమస్యలు పరిష్కరించలేదని ఎద్దేవా చేశారు. నిరుద్యోగులకు ఏడాదికి లక్ష ఉద్యోగాలు కల్పిస్తామని మోసం చేశారన్నారు. ఏడాది పాలనలో టీఎస్ ను టీజీగా మార్చడంతో కోట్ల నష్టం కల్గిందని, అలాగే తెలంగాణ తల్లి పత్రి రూపాన్ని మార్చడంతో ఎంతో నష్టం వచ్చిందన్నారు. మంత్రి సీతక్క సర్పంచులకు అండగా ఉంటానని, సమస్యలు పరిష్కారిస్తామని చెప్పి పంచాయితీరాజ్ మంత్రిగా ఉన్న వారి సమస్యలు పరిష్కరించడంలో విఫలంమైనారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని ప్రకటించన ప్రభుత్వం ఏడాది గడిచిన ఆరుగ్యారెంటీల అమలులో విఫలమైందన్నారు. ఉద్యోగులకు 5 డీఏలకు బదులుగా ఒక డీఏ విడుదల చేసి చేతులు దులుపుకున్నారని తెలిపారు. ఇప్పటికైన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలుకు ఇచ్చిన వాగ్దానాలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాయకులు గుంజపడుగు హరిప్రసాద్, కెంసారం తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# ఆలూబాక గోదావరి నది తీరంలో పెద్ద పులి సంచారం

**నూగూర్ వెంకటాపురం (జనంసాక్షి)**



ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని ఆలుబాక, బోదాపురం,గ్రామాల రైతులు
గోదావరి పాయలోని పుచ్చ తోటసాగుచేస్తూ, ప్రతి రోజు పుచ్చ తోటకు కాపలా వెళుతున్న క్రమంలో పెద్దపులి అడుగుజాడలు ఉండడంతో రైతులు భయాందోళనకు గురి అవుతున్నామని తెలిపారు. పుచ్చ తోట దగ్గర కాపలాగా పడుకున్నా కురసం నరసింహమూర్తి అనే రైతు రాత్రి సమయంలో పెద్దపులిని చూసినట్లు,ఆ రైతు పులికి కనిపించకుండా దాక్కున్నాని చెప్పడం జరిగింది. కురసం నరసింహ మూర్తి అనే రైతు భయభ్రాంతులకు గురి అయి ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని రాత్రంతా మెలకువతో ఉన్నానని తెలిపారు . ఉదయం రైతు ఫోను ద్వారా గ్రామంలోని పెద్దలకు, యువత కు ఫోన్ చేసి చెప్పానని రైతు అన్నాడు. సమాచారం తెలుసు కున్న అటవీ శాఖ, సిబ్బంది,అధికారులు, గోదావరి,పాయ వద్దకు చేరుకొని కనిపిస్తున్న అడుగులను చూసి పులి అడుగులు అని నిర్ధారించారు. ఆ అడుగులను పూర్తిస్థాయిలో పరిశీలిస్తున్నామని అటవీ శాఖ అధికారులు తెలిపారు. అటవీ శాఖ అధికారులు పులి అడుగులను బట్టి మంగపేట,గోదావరి నది వైపు వెళ్లిందని తెలిపారు. ప్రజలందరూ, రైతులందరూ, జాగ్రత్తగా ఉండాలని ఇంచార్జ్ ఫారెస్ట్ అధికారి చంద్రమౌళి పేర్కొన్నారు.

# హైదరాబాద్ ట్యాంక్ బండ్ పై పండుగ సాయన్న విగ్రహం

**మక్తల్ డిసెంబర్ 10 (జనంసాక్షి)**



- పాఠ్యపుస్తకాల్లో సైతం సాయన్న జీవితచరిత్ర
- సీఎం రేవంత్ ను కోరామన్న ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి

బహుజన వీరుడు, తెలంగాణ రాబిన్ హుడ్.. ఉమ్మడి పాలమూరు ముద్దుబిడ్డ.. "పండుగ సాయన్న" జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయమని మఖ్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి అన్నారు. పండుగ సాయన్న 134వ వర్ధంతి పురస్కరించుకొని మక్తల్ పట్టణంలోని ముదిరాజ్ భవనంలో ఆయన చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించారు. ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రజాకార్ల పాలనలో అణగారిన వర్గాల సంక్షేమం కోసం పోరాటం చేసిన యోధుడు పండుగ సాయన్న అని.. పెద్దోన్ని కొట్టి పేదోడికి సంక్షేమ ఫలాలు అందించిన గొప్ప నాయకుడు పండుగ సాయన్నని అన్నారు. హైదరాబాదులోని ట్యాంక్ బండ్ పై పండుగ సాయన్న విగ్రహాన్ని ప్రతిష్టించాలని, దీంతోపాటు పాఠ్యాంశాలలో పండుగ సాయన్న జీవిత చరిత్రను విద్యార్థులకు తెలియజేశాల్సిన అవసరం ఉందని సీఎం రేవంత్ కు తెలిపానని , సీఎం సైతం ఇందుకు సానుకూలంగా స్పందించారని తెలిపారు. పండుగ సాయన్న కేవలం ఒక వర్గానికి మాత్రమే పరిమితం కాదని, బలహీన వర్గాల అందరికీ కులం మతం భేదం లేకుండా అందరికీ సాయం అందించాడని.. పండుగ సాయన్నకు ఒక కులం మతం లేదని అన్నారు. ఒక చాకలి ఐలమ్మ, ఒక అంబేద్కర్ తరహాలో పండుగ సాయన్న సైతం అందరివాడు అని అన్నారు. లక్షలాది ప్రజలు ఒత్తిడి చేసిన కుట్రలు చేసి పండుగ సాయన్నను చంపారని, ఇప్పటికీ పల్లెల్లో పాటల రూపంలో పండుగ సాయన్న బతికే ఉన్నారని అన్నారు. సాయన్న జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయమని తెలిపారు. కార్యక్రమంలో మక్తల్ మత్స్య సంఘం అధ్యక్షులు కొళ్ల వెంకటేష్, సెక్రటరీ సుకన్య శేఖర్, నాయకులు వాకిటి శ్యామ్, తిరుపతి నర్సింలు, మామిళ్ళ కిష్టప్ప, కావలి శ్రీహరి, వల్లంపల్లి లక్ష్మణ్, కావలి ఆంజనేయులు, కట్టా వెంకటేష్, సీఎన్ మూర్తి, నాగరాజ్, కావలి రాజేందర్, చందాపూర్ వెంకట రాములు, కాకులారం అశోక్, మామిళ్ళ బుగ్గప్ప, మామిళ్ళ పృథ్వీరాజ్, అంజి, వాకిటి రమేష్, శ్యాం కుమార్, కల్లూరి గోవర్ధన్, వాకిటి నాగరాజు, తిరుపతి మూర్తి, ఇతర ముదిరాజ్ సంఘం నాయకులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అధిక దిగుబడులు సాధించే పంటలు సాగు చేయాలి

## జిల్లా వ్యవసాయ అధికారి అనూరాధ



**వరంగల్ ప్రతినిధి డిసెంబర్ 10 (జనం సాక్షి)**



ఈ సీజన్లో అన్నదాతలు పంటల దిగుబడులు సాధించేందుకు వ్యవసాయ అధికారులు సూచనలను సలహాలు పాటించి పంటల్లో లాభాలు ఆర్జించవచ్చని వరంగల్ జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ అన్నారు.మంగళవారం వరంగల్ జిల్లా దుగ్గొండి మండల కేంద్రంలోని రైతువేదిక లో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కూరగాయల సాగు – సస్యరక్షణ కార్యక్రమాన్ని వీక్షించడం జరిగింది. మండలం లోని రేఖంపల్లి , శివాజీ నగర్ గ్రామ లలో మిర్చి , మొక్కజొన్న మరియు బంతి తోట లను పరిశీలించారు .మొక్కజొన్న లో కత్తెర పురుగు నివారణకు ఎమామెక్టిన్ బెంజోయేట్ నాలుగు గ్రాములు సిపార్సు చేయడం జరిగింది . బంతి తోట సాగు వలన గట్టికొప్పుల ఐలయ్య రైతు తన కున్న ఎకరం లో బంతి సాగు చేసి 2 నెలల కాల వ్యవధి లో సుమరుగుగా 1 లక్ష రూపాయిలు ఆదాయం వచ్చింది అని రైతు సంతోషం వ్యక్తం చేశాడు. కావున జిల్లా వ్యవసాయ అధికారి రైతు సోదరులు లాభం ఆర్చించే పంటలు వైపు మొగ్గు చూపాలని సూచించారు. మండలం లోని ముద్దునూరు గ్రామం లోని ఐకేపీ మరియు పీఏసీఎస్ వద్ద కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి బి . మాధవి , వ్యవసాయ విస్తరణ అధికారులు వైజయంతి , హన్మంతు , విజయ్ రాజేష్, రైతులు మోహన్ , ఐలయ్య , విజేందర్ తదితర రైతు సోదరులు పాల్గొన్నారు.

# మానవ హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత

**జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి.బి. నిర్మలా గీతాంబ**

**వరంగల్ బ్యూరో, డిసెంబర్ 10 (జనం సాక్షి)**




"అంతర్జాతీయ మానవ హక్కుల రోజు" సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, వరంగల్, హనుమకొండ సంయుక్తంగా న్యాయ సేవా సదన్ బిల్డింగ్ లో మానవ హక్కులపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయ సేవాధికార సంస్థ వరంగల్ చైర్మెన్ మాట్లాడుతూ "ముందుగా మానవ హక్కుల రోజు ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. నేడు మానవ హక్కులు అనే పదం కేవలం సమావేశాలకు పరిమితమవుతుంది, కానీ సామాన్యుడికి కూడా ఈ పదం నిర్వచనం మానవ హక్కులు, విధులు, సదుపాయాల గురించి తెలియజెప్పే ప్రయత్నం విద్యార్థులు తీసుకోవాలని తెలియజేశారు. మౌలిక హక్కులకు భంగం కలిగించే వారిని చైతన్యం కలిగిన పౌరులు నిలదీసిన భారతదేశం యొక్క రూపురేఖలు మారుతాయని తెలిపారు. భారత దేశంలో ఇప్పటికీ పల్లెటూళ్లలో విద్యుత్, తాగడానికి నీరు అందుబాటులో లేక పోవడానికి కారణం వారికి మానవ హక్కులపై అవగాహన లేకపోవడమేనని పేర్కొన్నారు. పేదరికం కారణంగా విద్య, వైద్యం అందక నిరక్షరాస్యత తమ బాల్యాన్ని బాలకార్మికులుగా మార్చుకోరాదని న్యాయ సేవాధికార సంస్థలను ఆశ్రయించి వారు అక్షరాస్యులుగా, వివిధ చట్టాలపై అవగాహన పెంచుకోవచ్చునని తెలియజేశారు. మానవ హక్కుల ఉల్లంఘనలకు సంబంధించిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించేందుకు కోర్టులే కాకుండా మానవ హక్కుల కమిషన్ లు కూడా కృషి చేస్తున్నాయని తెలియజేశారు. ఎటువంటి న్యాయ సలహాల కైనను న్యాయ సేవాధికార సంస్థలను ఆశ్రయించి, న్యాయపరంగా లబ్ధి పొందాలని తెలియజేశారు. ఈ సందర్భంగా న్యాయ విషయాలపై న్యాయమూర్తులు, న్యాయవాదులు, జాతీయ మనోహక్కుల కమిషన్ చర్చించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా ఇన్చార్జి ప్రధాన న్యాయమూర్తి బి.అపర్ణ దేవి, న్యాయ సేవాధికార సంస్థ వరంగల్, హనుమకొండ జిల్లాల కార్యదర్శులు యం.సాయికుమార్, క్షమా దేశ్ పాండే, బార్ కౌన్సిల్ మెంబర్లు సిరికొండ సంజీవరావు, దుస్స జనార్ధన్, వరంగల్ హనుమకొండ జిల్లాల బార్ అసోసియేషన్ అధ్యక్షులు తీగల జీవన్ గౌడ్, మాతంగి రమేష్ బాబు మనవ హక్కుల కమిషన్ నుండి కొంగర అనిల్, సత్య, ఇతర న్యాయవాదులు పాల్గొన్నారు.

ఇట్లు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ వరంగల్ హనుమకొండ

# పత్తి కొనాలని రైతుల ధర్నా..

## మిల్లుకు చేరుకున్న ఎమ్మెల్యే కొంటామని చెప్పడంతో శాంతించిన రైతులు

**మాగనూర్ డిసెంబర్ 10(జనం సాక్షి):**



నారాయణ పేట జిల్లా మక్తల్ నియోజకవర్గం వడ్వాట్ స్టేజి వద్ద బసవేశ్వర జిన్నింగ్ మిల్లు యాజమాని పత్తి కొనుగోలు నిలిపి వేయడంతో రైతులు ఆగ్రహించి జాతీయ రహదారిపై రైతులు ధర్నాకు దిగారు.రైతుల ధర్నా విషయాన్ని తెలుసుకొని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని ధర్నా చేస్తున్న రైతులతో వారి సమస్యను తెలుసుకొని సంబంధిత అధికారులతో మాట్లాడి రైతుల పత్తిని కొనుగోలు చేయాల్సిందేనని అన్నారు. సంబంధిత అధికారులతో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మాట్లాడిన తర్వాత మిల్లు యాజమాన్యంతో మాట్లాడటానికి రైతులు లోడ్ చేసిన పత్తి ట్రాక్టర్ ను స్వయానా ఎమ్మెల్యే నడుపుకుంటూ వెళ్లి మిల్లు యాజమాన్యం తో మాట్లాడగా అందుకు మిల్లు యాజమాన్యం ఖచ్చితంగా అన్ని ట్రాక్టర్ల పత్తి లోడ్లను కొంటామని అన్నారు.
విషయం తెలిసిన వెంటనే స్పందించిన ఎమ్మెల్యే కు అక్కడ ఉన్న రైతులు అభినందనలు తెలిపారు

# తెలంగాణ సమాజానికి రేవంత్ క్షమాపణ చెప్పాలి

- తెలంగాణ కోసం పోరాడిన ప్రజలు, కాంగ్రెస్ పై తిరగబడతారు
- తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకంతో నిరసన తెలిపిన 'ఎర్రబెల్లి'

**పాలకుర్తి డిసెంబర్ 10 (జనంసాక్షి)**



తెలంగాణ ప్రజల దేవత, తెలంగాణ తల్లి విగ్రహాన్ని తొలగించి, కాంగ్రెస్ పార్టీ కోసం ప్రచారం చేసే విగ్రహాన్ని ఏర్పాటు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బతీశాడని, వెంటనే తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు, మంగళవారం నియోజకవర్గంలోని పాలకుర్తి, దేవరుప్పుల, కొడకండ్ల మండలాల్లో తెలంగాణ తల్లి విగ్రహానికి మాజీ మంత్రి దయాకర్ రావు పార్టీ శ్రేణులతో కలిసి పాలాభిషేకం నిర్వహించారు, ఈ సందర్భంగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి తెలంగాణ ద్రోహి అని, తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నట్టు ఒక్క సాక్ష్యం చూపెట్టుమని ప్రశ్నించారు, నీళ్ల కోసం బాబ్లీలో పోరాటం చేస్తుంటే, తప్పించుకుని వచ్చిన దొంగ రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ సాధన కోసం ఎక్కడైనా అరెస్ట్ అయ్యావా, శ్రీకాంతచారి ఆత్మార్పణం చేసుకుంటే ఆ కుటుంబాన్ని పలకరించావా అని ప్రశ్నించారు. కెసిఆర్ ఉద్యమకారులతో రూపకల్పన చేసి తెలంగాణ తల్లి విగ్రహం పెట్టించాడని, సీఎం రేవంత్ రెడ్డి పెట్టిన తెలంగాణ తల్లి విగ్రహము కాంగ్రెస్ పార్టీ చేయి గుర్తుతో ఉందన్నారు. ఇప్పటికైనా సీఎం రేవంత్ రెడ్డి తప్పును ప్రజల ముందు ఒప్పుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, మండల కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య, నాయకులు బొబ్బల అశోక్ రెడ్డి, కారు పోతుల వేణు, ఎండి మదర్, పాము శ్రీను, కమ్మగాని నాగన్న, కత్తి సైదులు, పోశాలు వెంకన్న మహేందర్ నాయక్, సురేష్ నాయక్, వెంకట్ నాయక్, నాగరాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఆత్మగౌరవ జోలికొస్తే ఎవ్వరిని వదిలిపెట్టం

## మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి.

**మఖ్తల్ డిసెంబర్ 10 (జనంసాక్షి)**



బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు తెలంగాణ అస్తిత్వాన్ని దెబ్బతినే విదంగా వ్యవహరిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన మొండి వైఖరికి నిరసనగా మంగళవారం మక్తల్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేసి నిరసన తెలిపారు. తల్లి అంటే ఎవరికైనా తల్లి అని తల్లిని మార్చడం చాలా విడ్డూరమని అన్నారు. ఈ కార్యక్రమంలో మక్తల్ మాజీ మార్కెట్ చైర్మన్ లు నరసింహ గౌడ్, రాజేష్ గౌడ్, మక్తల్ మండల బిఆర్ఎస్ పార్టీ ప్రెసిడెంట్ మహిపాల్ రెడ్డి, మక్తల్ టౌన్ ప్రెసిడెంట్ చిన్న హనుమంతు, బిఆర్ఎస్ పార్టీ పార్టీ సీనియర్ నాయకులు రాజుల ఆశిరెడ్డి, మాగనూరు మండల పార్టీ అధ్యక్షులు ఎల్లారెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు మొగులప్ప, అన్వర్ హుస్సేన్, జగ్గలి రాములు తదితరులు పాల్గొన్నారు.

# దౌల్తాబాద్ పంచాయతీలో నిధుల గోల్ మాల్



- బిల్లుల పేరుతో ఇతరుల బ్యాంకు ఖాతాల్లోకి మళ్లింపు
- కార్యదర్శి అక్రమాలకు పాల్పడుతున్నారని ఆరోపణ

**హత్నూర, డిసెంబర్ 10 (జనం సాక్షి)**

సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం దౌల్తాబాద్ గ్రామ పంచాయతీ కార్యదర్శి అవినీతి,అక్రమాలకు కేరాఫ్ గా నిలుస్తున్నాడని బిజెపి నాయకులు బిట్ల మహేష్ ఆరోపించాడు.కార్యదర్శి తీరును ఎండగడుతూ మంగళవారం విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఇంటి నిర్మాణం,ఓనర్ షిప్ సర్టిఫికెట్ ల అనుమతి కోసం దరఖాస్తు చేసుకున్న ప్రజల నుండి అడ్డగోలుగా డబ్బులు వసూలు చేస్తూ అవినీతికి పాల్పడుతున్నారన్నారు.అమాయక ప్రజల వద్ద లక్షల్లో డబ్బు గుంజడమే గాకుండా పంచాయతీ నిధుల వినియోగంలో తప్పుడు రికార్డులను సృష్టించి నిధుల దుర్వినియోగానికి పూనుకుంటున్నాడని వారన్నారు. ఎలాంటి అభివృద్ధి పనులు చేయకుండానే ఎంబి రికార్డులో నమోదు చేసి బిల్లుల రూపంలో లక్షల రూపాయలు ఖాజేస్తున్నారని వారు ఆరోపించారు. ఏడాది కాలంలోనే రూ. లక్షల్లో ఇతరుల బ్యాంకు ఖాతాల్లోకి వెళ్ళాయని వారన్నారు.వివిధ అభివృద్ధి పనుల కోసం ఖర్చు చేశామని చెబుతున్న సంబంధిత బిల్లుల నిధులను పంచాయతికీ ఎలాంటి సంబంధం లేని వ్యక్తుల బ్యాంకు ఖాతాల్లోకి ఎలా వెళ్తున్నాయని వారు ప్రశ్నించారు.2023-24 కు సంబంధించి వివిధ అభివృద్ధి పనుల బిల్లులని చూపిస్తూ కొన్యాల రోహిత్ బ్యాంకు ఖాతాలోకి రూ.11,18,759, కుమ్మరి బాలమణి బ్యాంకు ఖాతాలోకి రూ.4,91,300,శ్రీ లక్ష్మీ బ్యాంకు ఖాతాలో రూ.2,58,493 మొత్తం ఏడాది కాలంలో సుమారు రూ.19 లక్షలు పంచాయతీ నిధులు పైనున్న ప్రైవేటు వ్యక్తుల ఖాతాల్లో జమైనట్లు ఉన్న ఆధారాలను వారు బయట పెట్టారు.సంబంధిత జిల్లా అధికారులు స్పందించి పంచాయతీ రికార్డులను తనిఖీ చేసి నిధుల గోల్ మాల్ ను అరికట్టాలని వారు కోరారు.

# కొనుగోలు కేంద్రాలను సందర్శించిన అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి

**నల్లబెల్లి, డిసెంబర్ 10 (జనంసాక్షి):**



మండలంలోని నారక్క పేట, నల్లబెల్లి ఐకెపి కొనుగోలు కేంద్రాలను వరంగల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి మంగళవారం సందర్శించారు. ధాన్యం కొనుగోల్లు సక్రమంగా జరుగుతున్నాయా లేదా అని రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సంధ్యారాణి మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలలో ఎలాంటి అక్రమాలు జరిగిన కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల వద్దకే విక్రయించాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ముప్పు కృష్ణ, ఏపిఎం సునీత, ఏఈఓ లు శ్రీకాంత్, భారతి, మహిళలు, రైతులు పాల్గొన్నారు.

# ఆపద సమయంలో రక్తదానం చేయడం అభినందనీయం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 10 (జనం సాక్షి)**



ఆపద సమయంలో రక్తదానం చేయడం అభినందనీయమనీ జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ లో జిల్లా ట్రెజరీ శాఖ అధికారులు, సిబ్బంది రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆపద సమయంలో మరొకరికి రక్తం అవసరమని, అలాంటి రక్తదానం చేయడం మరొకరికి ప్రాణదానం చేసినవారవుతారని అన్నారు. ఇలాంటి శిబిరాలను నిర్వహించాలని కలెక్టర్ కోరారు. జిల్లా కోశాధికారి కార్యాలయం సిబ్బంది రక్తదానం చేయడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ ఏం.రాజన్న, జిల్లా కోశాధికారి వెంకటేశ్వర్లు, టీ.ఎన్.జి.ఒ. అధ్యక్షులు వెంకట్ రెడ్డి,ఎస్.టీ.ఒ. సాయిరెడ్డి, రెడ్ క్రాస్ ప్రతినిధులు డాక్టర్ దేవేందర్, డాక్టర్ పి.వి.నరసింహం,, ట్రెజరీ శాఖ సిబ్బంది

జనంసాక్షి www.janamsakshi.org
బుధవారం 11 డిసెంబర్ 2024

# కష్టపడి ఉన్నత శిఖరాలకు చేరండి

- సమాజానికి తిరిగి ఇవ్వండి
- మాదకద్రవ్యాలకు, మత్తు పదార్థాలకు బానిసలు కావద్దు
- యువతరానికి భారత పూర్వ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు సూచన



**శంషాబాద్, డిసెంబర్ 10 (జనంసాక్షి) :** యువతరం పెద్ద కలలను కనాలని, ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని, కష్టపడి విజయం సాధించాలని భారత పూర్వ ఉపరాష్ట్రపతి, స్వర్ణ భారత్ ట్రస్ట్ కు మార్గదర్శి శ్రీ ముప్పవరపు వెంకయ్య నాయుడు సూచించారు. మంగళవారం శంషాబాద్ మండలం ముచ్చింతల్ లోని స్వర్ణ భారత్ ట్రస్ట్ లో వివిధ స్వయం ఉపాధి కోర్సుల్లో శిక్షణ పొందుతున్న విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ తమ స్నేహితులు పదిమంది సమాజానికి తిరిగి ఏదన్నా చేయాలన్న లక్ష్యం నుంచి స్వర్ణభారత్ ట్రస్ట్ పురుడు పోసుకుందన్నారు. అప్పటినుంచి ప్రతి ఏటా వేలమంది నిరుద్యోగ యువత తమ కాళ్ళ మీద తాము నిలబడేలా వివిధ స్వయం ఉపాధి కోర్సుల్లో ఉచితంగా శిక్షణ ఇస్తోంది. ఇక్కడ బస, ఆహారం అంతా ఉచితమేనని పేర్కొన్నారు. స్వర్ణభారత్ ట్రస్ట్ ప్రభుత్వం నుంచి నిధులు తీసుకోదని చెప్పారు. స్నేహితులే దీనికి కావాల్సిన నిధులు సమకూరుస్తారని వెల్లడించారు. ఇక్కడ శిక్షణ పూర్తి చేసుకున్న యువత ముందు తమ కాళ్ళ మీద తమ నిలబడి, తరవాత పెద్ద లక్ష్యాలనేర్పరచుకొని జీవితంలో ఏదైనా సాధించిన తర్వాత సమాజానికి తిరిగి ఏదైనా ఇవ్వాలన్నారు. సనాతన భారతీయ సంప్రదాయ ధర్మం బోధిస్తోంది ఇదేనని, మనకున్న దానిని పదిమందితో పంచుకోవడం, పదిమంది బాగు కోరటం సనాతన భారతీయ ధర్మమని చెప్పారు. ప్రకృతికనుగుణంగా మన జీవనశైలి ఉండాలని, ప్రతిరోజు తెల్లవారుజామునే నిద్రలేచి, రాత్రి త్వరగా నిద్ర పోవాలని సూచించారు. తాజాగా వండిన ఆహారమే తీసుకోవాలన్నారు. తృణ ధాన్యాలను ఆహారంలో భాగం చేసుకోవాలి. ఇంటి పెరట్లో, ఇంటి డాబాపై కూరగాయలు పండించుకుంటూ రసాయనాలు, ఎరువులు లేని ఆహారాన్ని తీసుకోవాలన్నారు. రోజు ప్రకృతితో సమయం గడపాలని, వ్యాయామం చేయాలని,సూర్య ప్రకాశంతో మన జీవితం ప్రకాశిస్తుందని చెప్పారు. ఉన్నత లక్ష్యాలు, కష్టపడే తత్వం, సత్ప్రవర్తన, క్రమశిక్షణ, సమయపాలన ఉంటే ఎవరైనా ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చని చెప్పారు. పెద్ద వారి పిల్లలే ఉన్నత స్థానాలకు చేరుకుంటారు అన్నది అపోహ మాత్రమేనన్నారు. సామాన్య రైతు కుటుంబంలో పుట్టిన తాను, కష్టపడటం ద్వారానే ఉన్నత స్థానానికి చేరుకోగలిగానన్నారు. ఇతరులు మనల్ని చూసి గౌరవించేలా మన ఆహార్యం ఉండాలన్నారు. సినిమాలు చూడటంలో తప్పు లేదని, కానీ వాటికి బానిస కాకూడదని సూచించారు.



### మాదకద్రవ్యాలతో జాగ్రత్త

మాదకద్రవ్యాలు, మత్తు పదార్థాలు ఇప్పుడు పెద్ద సమస్యగా పరిణమించిందని వెంకయ్య నాయుడు తెలిపారు. సరిహద్దుల వెంబడి పొరుగు దేశం పాకిస్తాన్, మనదేశంలోకి మాదకద్రవ్యాలను చొప్పిస్తోందని అన్నారు. మన దేశాన్ని అచేతనం చేయాలన్న లక్ష్యంతోనే పాకిస్తాన్ ఈ పని చేస్తుందన్నారు. పాకిస్తాన్ దుశ్చర్యతో పంజాబ్ రాష్ట్రం మాదకద్రవ్యాలతో తీవ్ర ప్రభావాన్ని గురైందని, క్రమంగా ఇతర రాష్ట్రాలకు ఈ భూతం వ్యాపిస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. తెలుగు రాష్ట్రాల్లోని పట్టణాలు గ్రామాల్లో కూడా మాదకద్రవ్యాల వాడకం పెరుగుతోందని వార్తా కథనాలు, పోలీస్ వర్గాలు చెబుతున్నాయని గుర్తు చేశారు. చిన్నపిల్లలకు మాదకద్రవ్యాలను అలవాటు చేయడానికి మొక్కజొన్న కంకులపై వాటిని అద్ది ఇస్తున్నారని వార్తలు వస్తున్నాయన్నారు. వాటి కట్టడికి ప్రభుత్వాలు చర్యలు తీసుకుంటున్నాయని, మనం కూడా మన వంతు బాధ్యతగా పూర్తి జాగరూకతతో ఉండాలని సూచించారు. మాదకద్రవ్యాలకు బానిసలు అయితే అవి మన కార్యకలాపాల సామర్థ్యాన్ని చంపేస్తాయని, చివరకు ప్రాణాలను కూడా హరిస్తాయని హెచ్చరించారు. యువతరానికి ఎప్పటికప్పుడు తగిన స్వయం ఉపాధి కోర్సులను అందించటంతో పాటు, వారికి ఇక్కడ ఉచితంగా అన్ని సౌకర్యాలను అందిస్తూ, ట్రస్ట్ కార్యక్రమాలను చక్కగా నిర్వహిస్తున్నారని మేనేజింగ్ ట్రస్టీ దీప వెంకట్ ను అభినందించారు. కార్యక్రమంలో స్వర్ణ భారత్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ దీపా వెంకట్ , స్వర్ణ భారత్ ట్రస్ట్ హైదరాబాద్ చాప్టర్ ఇన్చార్జి శ్రీ డివిఎన్ రావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాభిప్రాయం మేరకే
# కొత్త ఆర్‌వోఆర్ చట్టం తేవాలి

- సాదా బైనామా, చట్టానికి లోబడి ఉన్న సమస్యలన్నీ పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలి
- సిపిఐ (ఎంఎల్ ) న్యూ డెమోక్రసీ, అఖిల భారత రైతు కూలీ సంఘం డిమాండ్

(ప్రత్యేక ప్రతినిధి / జనం సాక్షి)




ధరణి లోపాలను సవరిస్తూ తీసుకొస్తామంటున్న భూమాత, భూధార్ కార్డులు, గ్రామస్థాయి, మండల స్థాయి రెవెన్యూ సదస్సులు నిర్వహించి ప్రజాభిప్రాయం మేరకు సంస్కరణలు చేపట్టాలని సిపిఐ (ఎంఎల్ ) న్యూ డెమోక్రసీ, అఖిల భారత రైతు కూలీ సంఘం డిమాండ్ చేసింది. గత కేసీఆర్ ప్రభుత్వం 1936, 1971,ఆర్ఓఆర్ చట్టాన్ని సంస్కరిస్తూ 2020 ఆర్ఓఆర్ చట్టాన్ని తెచ్చింది. ఇఫ్టు రాష్ట్ర సహాయ కార్యదర్శి,ఏఐకేఎంఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఏ లాల్ కుమార్ మాట్లాడుతూ ఇది రైతులు పట్టాదారులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించకపోగా, గత ప్రభుత్వం ఆర్భాటంగా తెచ్చిన ధరణి లాంటి ఆన్లైన్ విధానం లోపభూయిష్ట విధానాల వల్ల రైతాంగం పట్టాదారు, వారసత్వ భూములు, సాదా బైనా మా భూములు, పట్టాలు లేనటువంటి,ఎస్సి, ఎస్టీ, బిసి ,లు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొన్నారని, గతంలో ప్రభుత్వాలు సీలింగ్ చేసిన భూములు పేదలకు ఇచ్చినటువంటి భూములు వారికి పట్టాలు ఇవ్వకపోగా ఏ భూస్వాముల వద్దనైతే సీలింగ్ చేశారని, ధరణి అనేది పెద్ద కుంభకోణం అని దీన్ని గంగలో పారవేయాలని, దీనిపై విచారణ చేపట్టి దోషులను శిక్షిస్తామని వేలు లక్షల కోట్ల రూపాయల విలువ చేసే భూములు అన్యాక్రాంతమయ్యాయని ధరణి స్థానంలో భూమాత తీసుకువస్తామని, ఆర్ ఓ ఆర్ 2020, స్థానంలో 2024 ఆర్ఓఆర్ చట్టం తెస్తామని ప్రకటించింది దానికి అనుగుణంగా ధరణి లోపాలపై అవినీతిపై కమిటీలు వేసిందని, ఆ కమిటీ నివేదికలను ఇప్పటివరకు బహిర్గతం చేయలేదని అన్నారు. 2024, ఆర్ ఓ ఆర్ చట్టం సంబంధించి భూ నిపుణులైనటువంటి సునీల్‌లాంటి మేధావులు వారి రైతు నాయకుడు కోదండ రెడ్డి, ఐఏఎస్ లతో కమిటీ వేసి అధ్యయనం చేయించిందని, కొన్ని పార్టీలను పిలిచి హైదరాబాదులో సమావేశం నిర్వహించిందని, ఈ నాలుగు గోడల మధ్య జరిగిన సమావేశాన్ని ప్రాతిపదికగా తీసుకొని చట్టం రూపొందించారని తెలిపారు. క్షేత్రస్థాయిలో గ్రామ మండల జిల్లా స్థాయిలో నియోజకవర్గాల స్థాయిలో, భూములకు సంబంధించిన అనేక చిక్కు సమస్యలు పరిష్కరించబడకుండా రెవెన్యూ కార్యాలయ చుట్టూ బాధితులు తిరిగి తిరిగి వేసారి ధరణిలో ఒకటికి రెండు మూడు సార్లు వేలాది రూపాయలు ఖర్చు చేసి విసిగిపోయిన బాధితులకు రేవంత్ రెడ్డి తెచ్చే ఆరు వారు చట్టం గానీ భూమాత గానీ పరిష్కారం చూపిస్తుందా అనేది సాధారణ బాధిత రైతులు సందిగ్ధంలో ఉన్నారని తెలిపారు. రైతుల దరఖాస్తులను తిరస్కరిస్తూ ముప్పతిప్పలు పెడుతున్నారని, గ్రామస్థాయి నుండి మొదలుకొని, మండల స్థాయి డివిజన్ స్థాయి సదస్సులు నిర్వహించి రైతులు ప్రజానీకం పట్టాదారుల అభిప్రాయాలను వారు ఎదుర్కొంటున్న సమస్యలను సూచనలను తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వం ఈ శాసనసభ సమావేశాల్లోనైనా రెవెన్యూ యంత్రాంగంలో పేరుకుపోయిన అవినీతి నిర్మూలనకు పకడ్బందీ చర్యలు తీసుకోకుంటే తప్ప సాధారణ రైతులు భూ యజమానులకు పేద రైతులకు వరసత్వ భూములు కలిగిన వారికి సాదా బైనామ పట్టాలు కాక కార్యాలయాల చుట్టూ తిరుగుతున్న వారికి కానీ న్యాయం జరిగే అవకాశం లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఇఫ్టు జిల్లా కార్యదర్శి డి . బ్రహ్మానందం,అరుణోదయ రాష్ట్ర కోశాధికారి వి .మల్లన్న,పిఓడబ్ల్యూ జిల్లా కార్యదర్శి డి.అరుణ,పిడిఎస్ యు జిల్లా కార్యదర్శి డి. శ్రీకాంత్ ఏఐకేఎంఎస్ నాయకులు అమ్మద్,అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లల దత్తాత్రేయకు కవిత జన్మదిన శుభాకాంక్షలు





**హైదరాబాద్, డిసెంబర్ 10 (జనంసాక్షి) :** తెలంగాణ మలిదశ ఉద్యమ నేత ఓయూ జేఏసి అధ్యక్షులు, బిఆర్ఎస్ స్పోక్స్‌పర్సన్ డా.ఎల్చల దత్తాత్రేయ జన్మదినాన్ని పురస్కరించుకొని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కేక్ కట్ చేపించి శాలువా కప్పి పుష్పగుచ్ఛంతో జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సందర్భంగా కవిత మాట్లాడుతూ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని ఆశీర్వదిస్తూ భవిష్యత్తు తెలంగాణ మనదే పోరాడే ప్రతిఒక్కరిని కచ్చితంగా గౌరవించి సముచిత స్థానం కల్పిస్తామని దత్తాత్రేయకు భరోసా ఇచ్చారు.

# నటుడు మోహన్‌బాబు ఇంటి వద్ద ఉద్రిక్తత

- మంచు మనోజ్, విష్ణు బౌన్సర్ల వద్ద గొడవ



**హైదరాబాద్, డిసెంబర్ 10 (జనంసాక్షి) :** మంచు కుటుంబంలో గొడవలల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. జల్లిపల్లిలోని ప్రముఖ సినీనటుడు మోహన్‌బాబు ఫామ్ హౌస్ వద్ద ఉద్రిక్తత చోటుచేసుకుంది. మంచు మనోజ్ బౌన్సర్లు మరో వైపు విష్ణు బౌన్సర్లు మధ్య గొడవ జరిగింది. మనోజ్‌ను విష్ణు బౌన్సర్లు బయటకు పంపించారు. మౌనికతో బౌన్సర్లు వీడియో కాల్ మాట్లాడారు. విష్ణు బయటకు వచ్చి బౌన్సర్లను బయటకు తోసేశారు. మోహన్‌బాబు ఫామ్‌హౌస్‌కు పహడి షరీఫ్ పోలీసులు చేరుకున్నారు. మంచు మనోజ్ దాడి ఫుటేజ్ మాయంపై పోలీసులు విచారణ చేస్తున్నారు. మోహన్‌బాబు తనపై చేసిన ఫిర్యాదుపై మంచు మనోజ్ స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విష్ణు అనుచరులే సీసీ ఫుటేజ్ మొత్తాన్ని మాయం చేశారని, ఇంటిలో ఉన్న సీసీ కెమెరాలు అన్నింటిని విజయ రెడ్డి , కిరణ్ రెడ్డి తీసుకొని వెళ్లిపోయారని ఆరోపించారు. తాను ఆస్తుల కోసం ఎప్పుడూ ప్రాకులాడ లేదని..ఆస్తుల కోసం ఎప్పుడూ ఇబ్బంది పెట్టలేదని అన్నారు. తనతో పాటు భార్య మౌనికపై అసత్య ఆరోపణ చేస్తున్నారని ఫిర్యాదు చేశానన్నారు. కుటుంబ వ్యవహారాల్లో తనకు రక్షణగా నిలబడాలని ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులను కోరానన్నారు. కుటుంబ ఆస్తుల కోసం తాను ఎప్పుడూ ఆశ పడలేదని, కుటుంబ గౌరవాన్ని కాపాడేందుకు ప్రతిసారి ప్రయత్నం చేశానని చెప్పారు. ఈ వివాదాల్లో తన కూతుర్ని తీసుకు రావడం చాలా బాధాకరమని అన్నారు. గత కొన్నాళ్లగా ఆ ఇంటి నుంచి తన కుటుంబంతో దూరంగానే ఉంటున్నామని, తన ముందే తన కుటుంబ సభ్యుల్ని ఉద్యోగులను తీవ్రంగా తిట్టారని, ఇంటిలో ఉండాల్సిన సిసి ఫుటేజీ కెమెరాలు మాయమయ్యాయని, అన్న విష్ణు దుబాయ్‌కు ఎందుకు వెళ్ళాడో అందరికీ తెలుసునని అన్నారు. విష్ణు అనుచరులే సిసి ఫుటేజ్ మొత్తాన్ని మాయం చేశారని, ఇంటిలో ఉన్న సీసీ కెమెరాలు అన్నిటిని విజయరెడ్డి , కిరణ్ రెడ్డి తీసుకొని వెళ్ళిపోయారని మంచు మనోజ్ ఆరోపించారు. తాను ఆస్తుల కోసం ఎప్పుడూ ప్రాకులాడ లేదని..ఆస్తుల కోసం ఎప్పుడూ ఇబ్బంది పెట్టలేదని అన్నారు. తాను, తన భార్య సొంత కాళ్ళ మీద నిలబడి సంపాదించుకుంటున్నామని చెప్పారు. విద్యాసంస్థల్లో కొన్ని అక్రమాలు జరుగుతున్నాయని, విద్యాసంస్థలోని బాధితులకు తాను అండగా ఉన్నానని.. బాధితుల పక్షాన నిలబడినందుకు తనపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మనోజ్ వ్యాఖ్యానించారు.

## ఇండియా కూటమికి
## మమతాబెనర్జీ నాయకత్వాన్ని సమర్థిస్తున్నా

- లాలూప్రసాద్‌యాదవ్



**న్యూఢిల్లీ,డిసెంబర్ 10 (జనంసాక్షి) :** ఇండియా కూటమికి నాయకత్వాన్ని వహించే విషయంలో బెంగాల్ సీఎం మమతా బెనర్జీకి సపోర్టు ఇస్తున్నట్లు ఆర్జేడీ నేత లాలూ ప్రసాద్ యాదవ్ తెలిపారు. ఇండియా కూటమిని నడిపించే బాధ్యత ఆమెకు అప్పగించాలన్నారు. కూటమికి నాయకత్వం వహించేందుకు రెడీ ఉన్నట్లు తృణమూల్ కాంగ్రెస్ నేత మమతా బెనర్జీ ఇటీవల పేర్కొన్నారు. కూటమి వ్యవహరిస్తున్న తీరుపై ఆందోళన వ్యక్తం చేసిన ఆమె.. అవకాశం వస్తే ఛార్జ్ తీసుకోనున్నట్లు చెప్పారు. కాంగ్రెస్ అభ్యంతరాలను పట్టించుకోవాల్సిన అవసరం లేదని, ఇండియా కూటమిని లీడ్ చేసేందుకు మమతాకు అనుమతి ఇవ్వాలని లాలూప్రసాద్ తెలిపారు.

# కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి ఎస్ఎం కృష్ణ కన్నుమూత

- సంతాపం తెలిపిన ప్రధాని మోదీ, ప్రముఖులు



**బెంగళూరు, డిసెంబర్10 (జనంసాక్షి) :** కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి ఎస్ఎం కృష్ణ (92) కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన మంగళవారం తెల్లవారుజామున బెంగళూరులోని సదాశివనగర్‌లో తుదిశ్వాస విడిచినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆయన స్వగ్రామం మద్దూరులోని సోమనహళ్లిలో బుధవారం అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

ఎస్?ఎం కృష్ణ మృతి నేపథ్యంలో కర్ణాటక ప్రభుత్వం 3 రోజులు సంతాప దినాలుగా ప్రకటించింది. పూర్తి అధికారిక లాంఛనాలతో ఆయన అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు తెలిపింది. ఎస్?ఎం కృష్ణ మృతి పట్ల ప్రధాని నరేంద్ర మోదీ సంతాపం తెలిపారు. 'కృష్ణ ఒక అద్భుతమైన నేత. అన్ని వర్గాల ప్రజల నుంచి అభిమానాన్ని అందుకున్నారు. తన జీవితాంతం ఇతరుల కోసం పాటు పడ్డారు. కర్ణాటక సీఎంగా అందించిన సేవలు ఎప్పటికీ గుర్తుంటాయి. ప్రత్యేకంగా మౌలిక సదుపాయల కల్పనపై ఆయన ఎక్కువ దృష్టి సారించారు. ఎస్ఎం కృష్ణలో గొప్ప పాఠకుడు, ఆలోచనాపరుడు ఉన్నారు' అని ఎక్స్? వేదికగా తెలిపారు. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడుతో పాటు పలువురు నేతలు ఎస్ఎం కృష్ణ మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మైసూర్‌లోని మహారాజా కళాశాలలో ఎస్ఎం కృష్ణ పట్టభద్రుడయ్యారు. బెంగళూరులోని ప్రభుత్వ న్యాయ కళాశాలలో చదివారు. ఆ తర్వాత కాంగ్రెస్‌లో గుర్తింపు పొందారాయన. 1971–2014 వరకు, అతను వివిధ సమయాల్లో లోక్‌సభ, రాజ్యసభ సభ్యునిగా సేవలందించారు. డిసెంబర్ 1989 నుండి జనవరి 1993 వరకు కర్ణాటక అసెంబ్లీ స్పీకర్‌గా కూడా పని చేశారు. ఆ తర్వాత ఎస్ఎం కృష్ణ 1999–2004 వరకు కర్ణాటక 16వ ముఖ్యమంత్రిగా వ్యవహరించారు. ఆయన హయాంలో ఐటీ ఇండస్ట్రీలో అభివృద్ధిలోకి వచ్చింది. ఆ తర్వాత 2004–2008 వరకు మహారాష్ట్ర గవర్నర్‌గా, కేంద్ర విదేశాంగ మంత్రిగా పని చేసిన అనుభవం ఆయన సొంతం. కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం రావడం, కర్ణాటకలో మారిన పరిస్థితుల నేపథ్యంలో 2017 మార్చిలో బీజేపీలో చేరారు. చివరిసారిగా 2018 అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీలో చేరినప్పుడు బహిరంగంగా ప్రచారం చేశారు. ఆ తర్వాత ఆయన క్రియాశీల రాజకీయాల నుంచి తప్పుకున్నారు. కర్ణాటక అభివృద్ధికి ఆయన చేసిన సేవలు అన్నీఇన్నీ కావు.

# ఈనెల 17న తెలంగాణలో రాష్ట్రపతి పర్యటన



**హైదరాబాద్, డిసెంబర్ 10 (జనంసాక్షి) :** ఈ నెల 17 నుంచి తెలంగాణలో రాష్ట్రపతి పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉన్నతాధికారులతో సమావేశమయ్యారు. హైదరాబాద్ పర్యటనలో భాగంగా ఈ నెల 17 నుంచి 21 వరకు రాష్ట్రపతి హైదరాబాద్‌లో ఉంటారని సీఎస్ తెలిపారు. రాష్ట్రపతి పర్యటనను సంతృప్తికరంగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. తగిన రీతిలో విస్తృత ఏర్పాట్లు చేయాలని అధికారులను శాంతికుమారి ఆదేశించారు. పాములు పట్టేవారిని నియమించి పాము పట్టే పనిని ముందుగానే పూర్తి చేయాలని అటవీశాఖ అధికారులకు సూచించారు. రాష్ట్రపతి నిలయంలో 24 గంటలూ పాములు పట్టే బృందాన్ని ఏర్పాటు చేయాలని సీఎస్ ఆదేశించారు. అలాగే జీహెచ్ఎంసీ సమన్వయంతో ఆర్మీ నిలయం పరిసరాల్లో కోతుల బెడదను ఎదుర్కొనేందుకు ప్రత్యేక బృందాలను నియమించాలన్నారు. తేనెటీగలను పట్టుకోవడం ముందుగానే జరిగేలా చూడాలని జీహెచ్ఎంసీ అధికారులను ఆదేశించారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు రాష్ట్రపతి నిలయం సమన్వయంతో ఏర్పాట్లు చేయాలని, జారీ చేసినవన్నీ ముందుగానే పరిష్కరించేలా చూడాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆదేశించారు. పోలీసు శాఖ తగిన భద్రతా ఏర్పాట్లు, సరైన ట్రాఫిక్, బందోబస్త్ ప్రణాళికను రూపొందించాలని సూచించారు. అగ్నిమాపక శాఖ అవసరమైన సిబ్బందితో ఫైర్ టెండర్లను ఏర్పాటు చేయాలని కోరారు. వైద్యారోగ్యశాఖ సహాయక సిబ్బందితోపాటు అర్హులైన వైద్యుల సేవలను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. అవసరమైన బారికేడ్లు, ఇతర ఏర్పాట్లు చేయాలని ఆర్ అండ్ బీ శాఖను ఆదేశించారు. రాష్ట్రపతి బస చేసే ప్రదేశం పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని ఎంఏయూడీ శాఖను ఆదేశించారు. అన్ని వేదికల వద్ద అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయాలని ఇంధన శాఖకు చెప్పారు.




Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370